www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 41 గురువారం, జూన్ 25, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# తుంగభద్ర జలాల్లో అన్యాయం

కర్నాటక అక్రమ ప్రాజెక్టులతో పాలమూరు ఎడారి

ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలు కాపాడాలి

నీటి వాటాల కోసమే తెలంగాణ పోరాడి గెలిచింది

కర్నాటక దురాగతాలను అడ్డుకోకుంటే మళ్లీ పోరాటం తప్పదు

సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ



**హైదరాబాద్,జూన్24 :** తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పష్టం చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు. 'సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటన్నారు. మిగతాది 2లో...

# సర్ ప్రక్రియపై అప్రమత్తం కండి

## నిర్లక్ష్యం చేస్తే మార్పు తప్పదని నేతలకుసిఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్!



నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించం

పార్టీకోసం పనిచేయని వారిని వదులుకుంటాం

బాధ్యత లేని నాయకులను తప్పించడానికి వెనకాడం

సర్‌తో బిజెపి రాజకీయ కుట్రలకు తెరతీస్తోంది

జామ్ మీటింగ్‌లో సిఎం రేవంత్ ఘాటు హెచ్చరిక



**హైదరాబాద్,జూన్24(ఆర్ఎన్ఎ):** ఎస్ఐఆర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకులను క్షమించే ప్రసక్తి లేదని, పనిచేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. పని చేయని వారికి 10 రోజుల సమయం ఇచ్చి చూస్తాం.. లేకుంటే వారి స్థానంలో మరొకరిని నియమిస్తామని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌పై సర్పంచ్‌లతో గ్రామాల్లో ప్రచారం చేయించాలని సూచించారు. తెలంగాణలో గురువారం నుంచి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ ప్రారంభం కానుండడంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. మిగతాది 2లో...

# సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట...

ఒకేసారి ఐదు కేసుల కొట్టివేత

2019 నాటి కేసుల నుంచి రేవంత్ రెడ్డికి విముక్తి

ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసుల్లో క్లీన్ చిట్



**హైదరాబాద్,జూన్24 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. 2019 హుజూర్‌నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచార సమయంలో ఆయనపై నమోదైన ఐదు కేసులను తెలంగాణ ఉన్నత న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది. ఈ కేసుల నుంచి తనను విముక్తుడిని చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి దాఖలు చేసిన ఐదు వేర్వేరు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు తుది తీర్పును వెలువరించింది. 2లో...

# కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు

కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆగమైన రాష్ట్రం

జిల్లా ప్రాజెక్టులపై మంత్రుల నిర్లక్ష్యం

సత్తుపల్లి పర్యటనలో కెటిఆర్



**ఖమ్మం,జూన్24:** రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. బుధవారం సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మిగతాది 2లో...

# తెలంగాణ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు..!

కేంద్ర సర్వీసుల నుంచి సొంత కేడర్‌కు వచ్చిన సీనియర్ ఐఏఎస్

ఈ నెల 30న ప్రస్తుత సీఎస్ కె. రామకృష్ణారావు పదవీ విరమణ

కేంద్రంతో సమన్వయం కోసమే రేవంత్ రెడ్డి వ్యూహాత్మక ఎంపిక



**హైదరాబాద్,జూన్24 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ)గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియామకం దాదాపు ఖరారైంది. ప్రస్తుతం కేంద్ర సర్వీసుల్లో ఉన్న ఆయనను తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థన మేరకు కేంద్రం రిలీవ్ చేసింది. ప్రస్తుత సీఎస్ కె. రామకృష్ణారావు పదవీ కాలం జూన్ 30తో మిగతాది 2లో...

# నేడు తుంగభద్ర ప్రాజెక్టు కొత్త స్పిల్‌వే గేట్ల ప్రారంభోత్సవం

నేడు ఒకే వేదికపైకి ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంలు

రూ. 51 కోట్ల వ్యయంతో ఆరు నెలల్లో గేట్ల నిర్మాణం పూర్తి

2024 వరదల్లో గేటు కొట్టుకుపోవడంతో పటిష్ఠ చర్యలు

హోస్పేటలో జరగనున్న బహిరంగ సభలో పాల్గొననున్న నేతలు



2లో.



# బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే

ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు

ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతున్నాం

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం

మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, తుమ్మల

**ఖమ్మం,జూన్24:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు. మిగతాది 2లో...

# సాయికృష్ణది లాకప్ డెత్

సిట్ నిర్ధారణ..

విజయవాడ కోర్టుకు రిమాండ్ రిపోర్ట్ సమర్పణ

సీసీటీవీ ఫుటేజ్ డిలీట్, మృతదేహం మాయం చేశారని వెల్లడి

కృష్ణా లంక సీఐ నాగార్జునకు 14 రోజుల రిమాండ్

దర్యాప్తునకు సీఐ సహకరించడం లేదని సిట్ ఆరోపణ



**విజయవాడ జూన్24 :** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన విజయవాడ యువకుడు గాదె సాయికృష్ణ అదృశ్యం కేసు కీలక మలుపు తీసుకుంది. ఇది అదృశ్యం కేసు కాదని, పోలీసు కస్టడీలో జరిగిన మరణం (లాకప్ డెత్) అని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించి సస్పెండైన కృష్ణలంక సీఐ నాగరాజుకు మిగతాది 2లో...

# ఏపీలో సువర్ణ అధ్యాయం

## జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభంలో సిఎం చంద్రబాబు



రాయలసీమ రతనాలసీమగా మారబోతోంది

జొన్నగిరి గోల్డ్ మైన్‌తో ఇక్కడి ప్రజల జీవితాలు మారుతాయి

భవిష్యత్‌లో దేశమంతా జొన్నగిరి గురించే మాట్లాడుతుంది

శరవేగంగా సీమ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

గొడ్డలి పార్టీ రాజకీయాలతో అప్రమత్తంగా ఉండాలి

**కర్నూలు,జూన్24 :** ఏపీలో సువర్ణ అధ్యాయం మొదలైందని.. రాయలసీమ రతనాలసీమగా మారబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం జొన్నగిరిలో గోల్డ్ మైన్స్ ప్లాంట్‌ను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జొన్నగిరి గోల్డ్ మైన్‌తో ఇక్కడి ప్రజల జీవితాలు మారుతాయన్నారు. 2లో...

# సాయికృష్ణది లాకప్ డెత్

(మొదటి పేజి తరువాయి)

విజయవాడ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. సిట్ కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలను వెల్లడించింది. మే 6న మార్కాపురం నుంచి సాయికృష్ణను అదుపులోకి తీసుకుని కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తరలించారని, అక్కడ కస్టడీలో చిత్రహింసల వల్లే అతను మరణించాడని తెలిపింది. తన కొడుకు పోలీస్ స్టేషన్‌లో తీవ్రగాయాలతో, అపస్మారక స్థితిలో కనిపించాడని సాయికృష్ణ తల్లి చెప్పిన విషయాన్ని కూడా సిట్ ప్రస్తావించింది.లాకప్ డెత్‌ను కప్పిపుచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు జరిగాయని సిట్ పేర్కొంది. మే 1 నుంచి జూన్ 1 వరకు పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌ను ఉద్దేశపూర్వకంగానే డిలీట్ చేశారని నివేదికలో స్పష్టం చేసింది. అంతేకాకుండా, సాయికృష్ణ మృతదేహాన్ని మాయం చేశారని, దాన్ని ఖననం లేదా దహనం చేసేందుకు ప్రయత్నించారని సిట్ తెలిపింది. ఇప్పటికీ మృతదేహం లభ్యం కాలేదని పేర్కొంది. సీఐ నాగరాజు ఉద్దేశపూర్వకంగానే ఆధారాలను నాశనం చేసినట్టు తెలుస్తోందని సిట్ పేర్కొంది.సీఐ నాగరాజు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని, తప్పుదోవ పట్టించే సమాధానాలు ఇస్తున్నారని సిట్ ఆరోపించింది. సాయికృష్ణను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచకుండా అక్రమంగా నిర్బంధించి, హైకోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని కూడా రిపోర్టులో పేర్కొన్నారు. కాగా, నిన్న 5 గంటల సుదీర్ఘ విచారణ అనంతరం సీఐ నాగరాజును సిట్ అధికారులు అరెస్ట్ చేయడం తెలిసిందే. ఈ క్రమంలో నాగరాజును జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరచగా, జులై 8 వరకు రిమాండ్‌కు తరలించారు. కేసు చాలా సంక్లిష్టంగా ఉందని, దర్యాప్తునకు మరింత సమయం అవసరమని సిట్ కోర్టుకు విన్నవించింది. కేసు దర్యాప్తు నేపథ్యంలో, పోలీస్ శాఖ ఇప్పటికే సీఐ నాగరాజును విధుల నుంచి సస్పెండ్ చేసింది.

# సర్ ప్రక్రియపై అప్రమత్తం కండి

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి

తావులేకుండా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, బూత్ స్థాయి నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. ఓటర్ల హక్కులను కాపాడటంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, దేశవ్యాప్తంగా భాజపా రాజకీయ వ్యూహాలను గమనించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే సర్ విషయంలో సీరియస్‌గా లేకపోవడం పట్ల పలువురు ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని ఆగ్రహం చెందారు సర్ పేరిట బీజేపీ కుట్ర చేస్తోందని.. అప్రమత్తంగా లేకపోతే ఇబ్బందులు తప్పవన్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గంలోనే ఉంటూ మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. తనకి ఒక నియోజకవర్గం కేటాయిస్తే వెళ్లి పనిచేస్తానని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎమ్మెల్యేలు తీరు మారితే ఒకే అని.. వారం రోజుల్లో తీరు మారకపోతే ఎమ్మెల్యేల స్థానంలో యాక్టివ్‌గా ఉన్న మరోవ్యక్తిని ఇన్‌ఛార్జిగా నియమిస్తామని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేయని వాళ్లు పార్టీకి అవసరం లేదని తేల్చిచెప్పారు. సర్ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. పార్టీలో ఏ పదవిలో ఉన్నా సర్ విషయంలో గ్రౌండ్ లెవల్‌కు వెళ్లి పనిచేయాల్సిందే అని అన్నారు. 'ఎవరెవరు పని చేయడం లేదో నా దగ్గర రిపోర్ట్ ఉంది. పద్ధతి మార్చుకోకపోతే వచ్చే మీటింగ్‌లో పేర్లు చెప్పాల్సి వస్తుంది. పేర్లు చెప్పించుకునే పరిస్థితి తెచ్చుకోవద్దని అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలని.. పనిచేయకపోతే ఇన్‌ఛార్జి మంత్రులను కూడా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల నిర్వహణ విషయంలో జరిగిన పరిణామాలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తమకు అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాద ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్రలు జరిగే ప్రమాదం ఉందని, ప్రతి అర్హత కలిగిన ఓటు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత కీలకంగా పని చేయాలని సూచించారు. సర్ ప్రక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న ఎమ్మెల్యేలపై ఫైర్ అయ్యారు. ఈ విషయంలో చాలా మంది ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికైనా తీరు మారాలని సూచించారు. ప్రతి ఓటునూ కాపాడుకోవాలని ఆదేశించారు. లౌకికవాదుల ఓట్ల తొలగింపు కుట్ర జరుగుతోందన్నారు. గద్వాల, మల్కాజిగిరి, భువనగిరి, నిజామాబాద్‌లో వీక్‌గా ఉన్నామని చెప్పారు. మెజారిటీ ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాలకు దూరంగా ఉండడం సబబు కాదని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఓటు హక్కు రాజకీయాల కోసం మాత్రమే కాదని మీనాక్షి నటరాజన్ అన్నారు. జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. మనిషికి ఆక్సిజన్ ఎంత అవసరమో ఓటు హక్కు అంతే అవసరమన్నారు. ఓటు అనేది ప్రతి మనిషికి సోషల్ స్టేటస్ అని చెప్పుకొచ్చారు. ఎంతో కష్టపడితే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఓటు హక్కు వచ్చిందని తెలిపారు. ఓటు హక్కును కాపాడవలసిన బాధ్యత అందరిది అని మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. జూమ్ మీటింగ్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్లమెంట్, అసెంబ్లీ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

# తెలంగాణ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు..!

(మొదటి పేజి తరువాయి)

ముగియనుండటంతో అదే రోజున సంజయ్ జాజు నూతన సీఎస్‌గా బాధ్యతలు చేపట్టనున్నారని అధికారిక వర్గాల సమాచారం.

**జాజు కెరీర్ ట్రాక్ రికార్డ్ ఇదే!**

1992 బ్యాచ్, తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన సంజయ్ జాజు, దాదాపు 13 ఏళ్ల సుదీర్ఘ కాలం పాటు కేంద్ర సర్వీసుల్లో పనిచేశారు. తెలంగాణ కేడర్ అధికారులలో ఇంత ఎక్కువ కాలం కేంద్ర సర్వీసుల్లో పనిచేసిన వారిలో ఆయన ఒకరు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శిగా, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

ప్రస్తుత సీఎస్ పదవీ విరమణకు సరిగ్గా వారం రోజుల ముందు ఆయనను సొంత కేడర్‌కు పంపుతూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ నిన్న ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన నియామకం దాదాపు ఖాయమైంది. "తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థన మేరకు సంజయ్ జాజును ఆయన సొంత కేడర్‌కు తిరిగి పంపేందుకు కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపిందని" ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్‌గా, నాటి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా సమర్థవంతంగా పనిచేశారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన వైపు మొగ్గు చూపడానికి ప్రధాన కారణం కేంద్రంలో ఆయనకున్న విస్తృత అనుభవం, పరిచయాలేనని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు, నిధులు సాధించేందుకు కేంద్ర మంత్రిత్వ శాఖలతో బలమైన సమన్వయం అవసరమని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, కొత్త విమానాశ్రయాల అభివృద్ధి, రీజినల్ రింగ్ రోడ్, ప్రతిపాదిత బుల్లెట్ రైలు కారిడార్లు, రీజినల్ రింగ్ రైల్ ప్రాజెక్టు, భారత్ ఫ్యూచర్ సిటీ వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు, ఆర్థిక సహకారం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంలో సంజయ్ జాజుకున్న అనుభవం, అక్కడి పనివిధానంపై ఉన్న అవగాహన తెలంగాణకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి విశ్వసిస్తున్నట్లు సమాచారం.

సీఎస్ పదవి కోసం సీనియర్ అధికారులు జయేష్ రంజన్, వికాస్ రాజ్ వంటి వారి పేర్లు కూడా పరిశీలనలో ఉన్నప్పటికీ, సుదీర్ఘ సర్వీస్ (2028 మార్చి వరకు), కేంద్రంలో ఉన్న నెట్‌వర్క్‌ను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చివరికి సంజయ్ జాజును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఇక, ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీ కాలం ఈ నెల 30తో ముగియనుంది. వాస్తవానికి 2025 ఆగస్టులోనే పదవీ విరమణ చేయాల్సి ఉన్నా, ఆయనకు రెండు విడతల్లో మొత్తం 10 నెలల పాటు ప్రభుత్వం పదవీ కాలాన్ని పొడిగించిన విషయం తెలిసిందే.

# తుంగభద్ర జలాల్లో అన్యాయం

(మొదటి పేజి తరువాయి)

కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను దశాబ్దాల పాటు దోచుకోవడంతో లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయి. ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించి కరవును పారద్రోలి, పాలమూరు వంటి వలసల జిల్లాలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేసిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ జల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించి, రాష్ట్ర ప్రయోజనాలను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం అందిస్తున్న మీరు, ఇప్పుడు తుంగభద్రపై కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అదే ద్రోహ బుద్ధితో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే మీరు, అదే ప్రాంతంలోని రైతాంగం భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తుంగభద్రపై కర్ణాటక నిర్మిస్తున్న కురిడి , చిక్కాలపర్వి, చిక్కాలమంచి బ్రిడ్జ్–కమ్–బరాజ్‌లకు మీ ప్రభుత్వం సమ్మతి తెలిపిందా? 2025 జులై 18న కొడంగల్ లిఫ్ట్‌కు కర్ణాటక ఎన్‌వోసీ ఇవ్వడం వెనుక జరిగిన మతలబు ఏమిటి? ఏడాది కాలంగా కర్ణాటక అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం చెప్పలేదంటే పరోక్షంగా వాటికి మీరు అనుమతించినట్లేనా? తెలంగాణ నీటిని కర్ణాటకకు తాకట్టు పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారని నిలదీసారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న విషయం మీకు తెలియదా? రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? ఇప్పటికే ఈ ప్రాజెక్టు ఇన్టేక్ నిర్మాణాలు 60 శాతం వరకు పూర్తి అయితే మీరు, మీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదా? ఈ అక్రమ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కనీసం ఒక్క లేఖ కూడా ఎందుకు రాయలేదని నిలదీసారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుంటే మీరు, మీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదన్నారు. కర్ణాటక తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. ఇప్పుడు కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోకపోతే ఆర్డీఎస్‌తో పాటు తుమ్మిళ్ల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. చివరి దశలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే గ్రావిటీ ద్వారా నారాయణ పేట, కొడంగల్ కు నీళు ౣ వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా దాన్ని పక్కనబెట్టారు. కమీషన్ల కొడంగల్ లిఫ్ట్ పేరిట భీమా ప్రాజెక్టు ఆయకట్టు రైతుల శాశ్వత ప్రయోజనాలను దెబ్బతీసారు. 16.94 టీఎంసీల కేటాయింపులో సుమారు 7 టీఎంసీలను కొడంగల్ లిఫ్టుకు మళ్లించి రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించే భీమా ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట...

(మొదటి పేజి తరువాయి)

2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. అప్పటి మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి తరఫున చురుకుగా ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో, రిటర్నింగ్ అధికారి నుంచి ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించడం వంటి ఎన్నికల ప్రవర్తనా నియమావళి నిబంధనలను ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులను కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం, జూన్ 18న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా బుధవారం తీర్పును ప్రకటిస్తూ, ఐదు కేసులను కొట్టివేస్తున్నట్లు స్పష్టం చేసింది. హైకోర్టు తాజా తీర్పుతో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ కేసులకు చట్టపరంగా ముగింపు పలికినట్లయింది.

## బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే

(మొదటి పేజి తరువాయి)

బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాథపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## నేడు తుంగభద్ర ప్రాజెక్టు కొత్త స్పిల్‌వే గేట్ల ప్రారంభోత్సవం

**హైదరాబాద్, జూన్ 24:**

ఏపీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు సాగు, తాగునీరు అందించే కీలకమైన తుంగభద్ర ప్రాజెక్టుకు కొత్త జవసత్వాలు రానున్నాయి. ప్రాజెక్టుకు కొత్తగా అమర్చిన స్పిల్‌వే గేట్లను నేడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కూడా పాల్గొంటారు. మూడు రాష్ట్రాలకు చెందిన కీలక నేతల సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.తుంగభద్ర ప్రాజెక్టుకు మొత్తం రూ. 51 కోట్ల వ్యయంతో 33 కొత్త స్పిల్‌వే గేట్లను ఏర్పాటు చేశారు. 2024 ఆగస్టులో సంభవించిన వరదల సమయంలో ప్రాజెక్టు 19వ నంబర్ గేటు కొట్టుకుపోయింది. ఇది తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఆ సమయంలో సీనియర్ ఇంజనీర్ కన్నయ్య నాయుడు నేతృత్వంలోని సాంకేతిక బృందం తాత్కాలికంగా స్టాప్–లాక్ గేటును ఏర్పాటు చేసి నీటిని నియంత్రించింది. ఈ ఘటన అనంతరం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రంగంలోకి దిగి ప్రాజెక్టును పరిశీలించింది. భద్రతా కారణాల దృష్ట్యా పాత గేట్లన్నింటినీ తొలగించి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది.ఈ సిఫార్సుల మేరకు ఏపీ, కర్ణాటక రాష్ట్రాలు సంయుక్తంగా పనులు చేపట్టాయి. యుద్ధప్రాతిపదికన కేవలం ఆరు నెలల వ్యవధిలోనే 33 కొత్త గేట్ల నిర్మాణాన్ని పూర్తి చేశాయి. ఈ కొత్త గేట్ల ఏర్పాటుతో వరదల సమయంలో నీటి ప్రవాహాన్ని మరింత సమర్థవంతంగా నియంత్రించవచ్చని, నీటి వృథాను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు తెలిపారు.రాయలసీమకు జీవనాడిగా భావించే ఈ ప్రాజెక్టు ద్వారా కుడి ప్రధాన కాలువ కింద కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో సుమారు 1.46 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతోంది. అనేక గ్రామాలకు తాగునీటి అవసరాలు కూడా ఈ ప్రాజెక్టు తీరుస్తోంది. గేట్ల ప్రారంభోత్సవం అనంతరం నేతలందరూ హోస్పేటలో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు.

# ఏపీలో సువర్ణ అధ్యాయం

(మొదటి పేజి తరువాయి)

గతంలో జొన్నగిరిని స్వర్ణగిరిగా పిలిచేవారని.. మన దగ్గర కూడా బంగారం ఉత్పత్తి కాబోతోందని తెలిపారు. భవిష్యత్‌లో దేశమంతా జొన్నగిరి గురించే మాట్లాడుతుందని వెల్లడించారు. ఒకప్పుడు కెజిఎఫ్... ఇప్పుడు జెజిఎఫ్ అని ముఖ్యమంత్రి అన్నారు. చమురు తర్వాత దేశంలో ఎక్కువ దిగుమతి అయ్యేది బంగారమే అని తెలిపారు. రాయలసీమలో సిరులు పండించేందుకు శరవేగంగా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని చెప్పారు. ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి అవుతుందని తెలిపారు. ప్రస్తుతం 400 కిలోల సామర్థ్యంతో బంగారం ఉత్పత్తి అవుతుందని, భవిష్యత్‌లో 1000 కిలోల బంగారం ఉత్పత్తి చేయనున్నట్లు వెల్లడించారు. రెండో యూనిట్‌తో కలిపి 50 టన్నుల బంగారం ఉత్పత్తి అవుతుందన్నారు. ఇప్పటికే 800 మందికి ఉద్యోగాలు లభించాయని.. త్వరలో మరో 1500 మందికి ఉపాధి లభించనుందన్నారు. భవిష్యత్‌లో 5 వేల మందికి స్వర్ణగిరి గోల్డ్ మైన్స్‌లో ఉపాధి లభిస్తుందని సీఎం పేర్కొన్నారు. గోల్డ్ మైనింగ్‌తో జొన్నగిరిలో పూర్వ వైభవానికి శ్రీకారం చుట్టామని అన్నారు.రాయలసీమను రతనాల సీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమవుతుంది. ఈ ప్రాంతాన్ని గతంలో సువర్ణగిరి అని పిలిచేవారు. అశోకుడి నాలుగో రాజధాని ఇది. జొన్నగిరిని సువర్ణగిరిగా మార్చుకుందామా? వందల ఏళ్ల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. అశోకుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చాటి చెబుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి సీమను కాపాడాలనే ఆలోచన చేసిన వ్యక్తి ఎన్టీఆర్. ఆయన నిర్ణయంతో రాయలసీమ ప్రాంతానికి ప్రాణం పోశాం అని అన్నారు. ఇప్పటికి 400 కిలోల సామర్థ్యంతో ప్రారంభమైంది. భవిష్యత్తులో వెయ్యి కిలోలకు చేరుతుంది. ఇప్పటికే 800 ఉద్యోగాలు వచ్చాయి. త్వరలో 1500 మందికి ఉపాధి కల్పిస్తాం. భవిష్యత్తులో 5వేల మందికి ఈ గోల్డ్ మైన్స్‌లో ఉపాధి దొరుకుతుంది. కులమతాల పేరుతో గొడ్డలి పార్టీ విషం చిమ్ముతోందన్నారు. నేరాలు, ఘోరాలు చేసి రాజకీయ రంగు పులుముతున్నారన్ని÷ర్ అయ్యారు. రప్పా రప్పా రాజకీయం తప్ప గొడ్డలి పార్టీ చేసిందేమీలేదన్నారు. మళ్లీ వస్తాం.. గొడ్డలితో రప్పా రప్పా ఆడిస్తామంటున్నారని సీఎం చంద్రబాబు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు


(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు. సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఓటములు, గెలుపులు చూశారని.. అనాడు తెలుగుదేశం పార్టీలో అన్నగారితో కలిసి నడిచారని ప్రస్తావించారు. అన్నదాతలకు రైతుబంధు పూర్తిగా చేయకుండా వేధిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇదే ఖమ్మం జిల్లాకు, కొత్త గూడెం జిల్లాకు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరిలోని నీటిని ఒడిసిపట్టి మొత్తం సస్యశ్యామలం కావాలి.. ఖమ్మం జిల్లా రూపు రేఖలను మార్చాలనే ప్రయత్నం కేసీఆర్ బలంగా చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ వాళ్లు జల యజ్ఞంలో భాగంగా రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ అనే రెండు ప్రాజెక్టులకు రాళ్లు వేసి పోయారు. కానీ చేసింది పెద్దగా ఏం లేదు. కానీ కేసీఆర్ ఎవరో సంబంధం లేని నాయకుల పేర్లు ఎందుకని ఆలోచన చేసి మీ జిల్లా మొత్తం తెలంగాణకు ఆరాధ్య దైవమైన భద్రాద్రి సీతారామ స్వామి వారి పేరు మీద సీతారామ ప్రాజెక్టు అని పెట్టి మన జిల్లాకు 7 లక్షల ఎకరాలకు.. కొత్తగా నాలుగురన్నర లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు.. ఎన్ఎస్‌పీల కింద కాలువల కింద ఉండే వ్యవసాయాన్ని స్థిరీకరించడానికి 2.50 లక్షల ఎకరాలకు మొత్తంగా 7 లక్షల ఎకరాలకు సాగునీరందించే బృహత్తర యజ్ఞానికి శ్రీకారం చుట్టారు.అంటే 80 శాతం నిధులు మనం ఇప్పటికే ఖర్చు పెట్టాం. మరి ఈ రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లా మొత్తం కాంగ్రెస్‌కే గెలుపు అందించిన తర్వాత వాళ్లు మనకేం ఇచ్చారు.. ఇవాళ ఖమ్మం జిల్లా రైతులు ఆలోచన చేయాలి. జిల్లా నుంచి ఉపముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి, రెవెన్యూ మంత్రి.. ముగ్గురు మంత్రులున్నారు. పవర్‌ఫుల్ పోర్ట్‌పోలియోల్లో ఉన్నారు.. పవర్ అంతా ఖమ్మం జిల్లాలోనే ఉందట. కానీ ఖమ్మం జిల్లా ప్రజలకు ఏం ఒరిగింది.

# పాలంపేటలో ఘటమయ్య గుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన

- రూ.10 లక్షల వ్యయంతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టనున్న ప్రభుత్వం
- ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క











**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 24 (పీపుల్స్ న్యూస్)**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో కాటమయ్య గుడి నిర్మాణ పనులకు తెలంగాణ ప్రభుత్వం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎస్‌డీఎఫ్ 2025-26 నిధుల ద్వారా రూ.10 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పనులకు బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు.అనంతరం ఆలయ నిర్మాణం పూర్తయిన అనంతరం భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ బ్యాంక్ జంగాలపల్లి మేనేజర్ కి వినతి పత్రం. అందజేత

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం.
- జిల్లా కార్యదర్శి ఎండి అంజాద్ పాషా



అలీ భాష ఉప్పు ల రవి వెంకన్న రవీందర్ రవి రాజేందర్ రమాదేవి సమ్మక్క పాల్గొన్నారు

**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 24 (పీపుల్స్ న్యూస్)**

ములుగు మండలం జంగాలపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ గారికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కార్యదర్శి ఎండి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ... యూనియన్ బ్యాంకు జంగాలపల్లి పరిధిలోని వ్యవసాయ రుణాలు అధికంగా ఉన్నాయన్నారు. రైతుల సమస్యలు అయినా పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలని కొత్త పంట రుణాలు పహాని నకల్ ఆధారంగా ఇవ్వాలని. షూరిటీ దారుల ఖాతాలను హోల్డింగ్ లో పెట్టవద్దని. పంట రుణాల కోసం షిరిడి దారులను కేవలం ఆధార్ కార్డు మాత్రమే అడగాలని ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా పంట రుణాలు అన్నిటినీ మాఫీ చేయాలని. పహాని నకల్ ఆధారంగా తీసుకున్న రుణాలు అన్నింటిని మాఫీ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ వినతి పత్రం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు మంకిడి కృష్ణయ్య దెబ్బకట్ల సారయ్య ఎండి

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్

- పోలీస్ స్టేషన్ లో బాధితుడి ఫిర్యాదు సీఈఐఆర్ ఫోర్టల్ లో కేసు నమోదు
- ట్రేస్ చేసి మొబైల్ ను కనుగొన్న సీఈఐఆర్ ఫోర్టల్ ఆపరేటర్ జ్యోతి
- బాధితుడు కట్కూరి సునీల్ రెడ్డికి మొబైల్ ఫోన్ ను అప్పగించిన ఎస్ఐ ముప్పు సురేష్
- సీఈఐఆర్ ఫోర్టల్ ఆపరేటర్ జ్యోతిని అభినందించిన ఎస్ఐ

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూన్ 24 (పీపుల్స్ న్యూస్)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన కట్కూరి సునీల్ రెడ్డి (41) అనే వ్యక్తి ఇటీవల రూ. 42 వేల విలువ చేసే తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకొని, మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను కనుగొనాల్సిందిగా సీఈఐర్ ఫోర్టల్ ఆపరేటర్ జ్యోతిని ఎస్ఐ ముప్పు సురేష్ ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు సీఈఐఆర్ ఫోర్టల్ లో కేసును నమోదు చేసి, ట్రేస్ చేయడం ద్వారా సీఈఐఆర్ ఫోర్టల్ ఆపరేటర్ జ్యోతి మొబైల్ ను గుర్తించి, స్వాధీనం చేసుకోవడం జరిగింది. బుధవారం మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్న బాధితుడు కట్కూరి సునీల్ రెడ్డిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఎస్ఐ ముప్పు సురేష్ తన చాంబర్ లో బాధితుడికి మొబైల్ ఫోన్ ను అప్పగించారు. ఎస్ఐ ముప్పు సురేష్ పర్యవేక్షణలో ఆపరేటర్ జ్యోతి పోగొట్టుకున్న ఫోన్ ను విజయవంతంగా రికవరీ చేయడం పట్ల ప్రజలు ఆమెను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ ముప్పు సురేష్ మాట్లాడారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్ లను పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి సీఈఐఆర్ ఫోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

- మొగులపల్లి ఎస్సై ముప్పు రమేష్

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూన్ 24( పీపుల్స్ న్యూస్)**



పిడిసిల్ల గ్రామానికి చెందిన కట్కూరి సునీల్ రెడ్డి, తండ్రి సమ్మిరెడ్డి, వయస్సు 41 సంవత్సరాలు, తన రూ.42,000/- విలువ గల మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు ఫిర్యాదు చేయగా, మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో (సీఈఐఆర్ )పోర్టల్ ద్వారా నమోదు చేసి ట్రేస్ చేయడం జరిగింది. అనంతరం మొబైల్ ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకుని బాధితుడికి అప్పగించారు. ఈ మొబైల్ ఫోన్ రికవరీని మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ పర్యవేక్షణలో ఆపరేటర్ ఎ. జ్యోతి విజయవంతంగా నిర్వహించారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని పోలీసులు సూచించారు.

## బక్కచిక్కడం, బరువెక్కడం - భారతీయ చిన్నారుల్లో భిన్న పౌష్టికాహార సవాళ్లు



**హైదరాబాద్:** ఒకే దేశం ఒకే వయసు రెండు వేర్వేరు పౌష్టికాహార సవాళ్లు! ఒకవైపు ఆకలి చూపులు కరవుకాటకాల్లో బక్కచిక్కిన బాల్యం, మరోవైపు అదే వయసులో ఊబకాయం! వేగంగా విస్తరిస్తోన్న ఈ ధోరణిని మెడికల్ భాషలో 'డబుల్ బర్డెన్ ఆఫ్ మాల్‌న్యూట్రిషన్' (డీబీఎం) అని పిలుస్తారు. ఐదేళ్లు దాటిన పిల్లల్లో నెలకొన్న ఈ న్యూట్రిషన్? అసమానతలు సమాజానికి సరికొత్త సవాళ్లు విసురుతున్నాయి. తొమ్మిదేళ్ల వయసు పిల్లల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోంది. ఈ వయసు నాటికి బరువు తక్కువగా ఉన్న పిల్లల సంఖ్య 21.6 శాతం ఉండగా, ఊబకాయులు ఒక్కసారిగా 14.6 శాతానికి పెరగడం తీవ్ర పరిణామంగా కలవరపెడుతోంది.భారతదేశంలో మారుతున్న సామాజిక, ఆర్థిక పరిస్థితుల కారణంగా కొత్తగా ముంచెత్తుతున్న ఈ ఆరోగ్య సంక్షోభం చిన్నారుల భవిష్యత్తు, శారీరక ఎదుగుదలపై తీవ్ర దుష్ప్రభావం చూపుతోందని హైదరాబాద్ సంస్థలు, వేలూర్ మెడికల్ కాలేజీలకు చెందిన శాస్త్రవేత్తలు సంయుక్తంగా పరిశోధన చేశాయి. తమిళనాడులోని వేలూర్‌లో ఉన్న క్రిస్టియన్ మెడికల్ కాలేజీ (సీఎంసీ)తో కలిసి హైదరాబాద్‌లోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్?కు చెందిన అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ యూనిట్ ఆన్ మెటబాలిజం, డెవలప్‌మెంట్ అండ్ ఏజింగ్ విభాగం ఇదే సంస్థకు చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోలాజికల్ సైన్సెస్ డిపార్ట్?మెంట్, సెంటర్ ఫర్ డీఎన్‌ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు సంయుక్తంగా రీసెర్చ్ నిర్వహించారు.

2010-2021 వరకు పుట్టిన పిల్లలను తొమ్మిదేళ్ల వయసు వచ్చే వరకు నిశితంగా పరిశీలించారు. వీరిలో 45 శాతం బాలురు 55 శాతం బాలికలు ఉన్నారు. పిల్లలు పుట్టినప్పుడు, వారికి 2, 3, 4, 5, 7, 9 ఏళ్ల వయసు వచ్చినప్పుడు శారీరక ఎదుగుదలను, బీఎంఐ (బాడీ మాస్ ఇండెక్స్) వంటి వాటిని పర్యవేక్షించి ఈ రీసెర్చ్ సర్టిఫికెట్?ను రూపొందించారు. ఈ సుదీర్ఘ అధ్యయనంలో 251 మంది పిల్లలను పరిశీలించగా విస్తుబోయే నిజాలు తెలిశాయి. పిల్లల ఎదుగుదలతో పాటు వారి తల్లుల బాడీ మాస్ ఇండెక్స్?ను కూడా ఆసియా పసిఫిక్ ప్రమాణాల ప్రకారం లెక్కించారు. ఈ పరిశోధన పత్రం తాజాగా ప్రఖ్యాత అంతర్జాతీయ వైద్యపత్రిక 'ది లాన్సెట్' రీజినల్ హెల్త్ సౌత్ ఈస్ట్ ఏషియాలో ప్రచురితం అయింది.పిల్లల బరువును శాసిస్తున్న తల్లుల ఆరోగ్యం : లాన్సెట్ అధ్యయనం ప్రకారం తల్లుల బీఎంఐ పిల్లల భవిష్యత్తు బరువును శాసిస్తోంది. ఒక తల్లి పౌష్టికాహారం తీసుకోకుండా, తక్కువ బరువుతో (18.5 కంటే తక్కువ బీఎంఐ) ఉన్నప్పుడు ఆమె గర్భంలోని పిండానికి (శిశువు) పోషకాల సరఫరా ఎక్కువగా దెబ్బతింటుంది. గర్భాశయంలో ఈ ప్రతికూల వాతావరణం బిడ్డ జీవక్రియలను చిన్నప్పుడే ఒక నిర్దిష్టమైన దారుణ లోపానికి గురి చేస్తుంది. ఫలితంగా పుట్టిన తర్వాత ఆ బిడ్డకు ఎంత మంచి ఆహారం అందుబాటులో ఉంచినా బాల్యదశ (5-9 ఏళ్లు)లో బరువు తక్కువ సమస్య ఎదురవుతోందని ఈ రీసెర్చ్ స్పష్టం చేస్తోంది. తల్లి బీఎంఐలో పెరిగే ప్రతి ఒక్క యూనిట్ ఆమె బిడ్డ 9 సంవత్సరాల వయసు వచ్చేసరికి సన్నగా మారిపోయే ప్రమాదాన్ని 0.789కి తగ్గిస్తుంది. అంటే అమ్మ ఆరోగ్యం ఎంత పెరిగితే బిడ్డ పౌష్టికాహార లోపం నుంచి అంత సురక్షితంగా బయటపడతాడు.సమగ్ర వ్యూహం అవసరం : మన దేశంలో ప్రభుత్వ పౌష్టికాహార పథకాలు ఎక్కువగా ఐదేళ్ల వయసు వచ్చే వరకే ముగిసిపోతున్నాయి. కానీ ఈ లాన్సెట్ నివేదిక ప్రకారం ఐదేళ్ల తర్వాతే రెండు రకాల పౌష్టికాహార సవాళ్లు తీవ్రమైన పరిస్థితిని ఏర్పరుస్తుంది. కాబట్టి పౌష్టికాహార మద్దతు ఐదేళ్లకే పరిమితం కాకూడదు. ఈ అధ్యయనంలో 9 ఏళ్ల వయసు పిల్లల ఎత్తు, బీఎంఐలను పోల్చి విశ్లేషించినప్పుడు ఇది కేవలం ఎదుగుదల లోపం, హార్మోన్ల వల్ల వచ్చిన తాత్కాలిక బరువు మార్పు కాదని, శారీరక శ్రమ లేకపోవడం, జంక్ ఫుడ్స్ వల్ల వస్తున్న స్థూలకాయం అని సైంటిస్టులు స్పష్టం చేశారు.నగరాల్లో పాఠశాలల చుట్టుపక్కల దొరికే చవకైన, అనారోగ్యకరమైన ప్యాకేజ్డ్ ఫుడ్స్ తినడం ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌కి అలవాటుపడి శారీరక శ్రమను దూరం చేసుకోవడం వంటి వాటిని దీనికి ప్రధాన కారణాలుగా విశ్లేషించారు. ఒక బిడ్డ భవిష్యత్తును మార్చాలంటే ముందుగా ఆ బిడ్డకు జన్మనిచ్చే తల్లుల ఆరోగ్యంపై ఎక్కువగా దృష్టిపెట్టాలి. గర్భం దాల్చడానికి ముందు నుంచే మహిళలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలి. పాఠశాల వాతావరణంలో ఆరోగ్యకరమైన ఆహార నియమాలను తప్పనిసరిగా తేవాలి. తద్వారా భారతదేశాన్ని వేధిస్తోన్న ఈ రెండు రకాల పౌష్టికాహార సవాళ్లకు మనం శాశ్వతంగా ముగింపు పలకవచ్చని ఈ అధ్యయన పత్రం సుస్పష్టం చేసింది.వయసు పెరుగుతున్న కొద్దీఐదేళ్లు వచ్చే వరకు పిల్లల్లో పౌష్టికాహార సమస్యలు అంత ఎక్కువగా బయటపడటం లేదు. తర్వాత రెండు రకాల న్యూట్రిషన్ సమస్యలు కనిపించాయి.రెండేళ్ల వయసులో 45 శాతం మంది పిల్లలు వయసుకు తగ్గ ఎదుగుదల లేక బాధపడినా ఐదేళ్లు వచ్చేసరికి 86.6 శాతం మంది పిల్లలు సాధారణ బరువుకు చేరుకోగలగడం శుభపరిణామం. ఈ వయసులో ఊబకాయులు 0.6 శాతమే ఉన్నారు.ఏడేళ్ల వయసు నాటికి మార్పు మొదలవుతూ పిల్లల్లో బరువు తక్కువ సమస్య 26.3 శాతం కాగా ఊబకాయుల సంఖ్య 5.2 శాతానికి చేరింది.2,500 గ్రాముల కంటే తక్కువ బరువుతో పుట్టిన పిల్లల్లో తొమ్మిదేళ్ల వయసు వచ్చినా సన్నగా ఉండే సమస్య 40.6 శాతంగా ఉంది.ఊబకాయం బారిన పడుతున్న పిల్లలు :ఇదే సమయంలో సాధారణ బరువుతో పుట్టిన పిల్లలు పెరుగుతున్న వయసులో జంక్ ఫుడ్ మారుతున్న లైఫ్ స్టైల్ వల్ల అత్యధికంగా (16.7 శాతం) ఊబకాయం బారిన పడుతున్నారు.నగరాల్లో పెరిగే శ్రమ, ఒత్తిడి లేదా పేదరికం, ఆర్థిక సమస్యల కారణంగా మహిళలు తమ ఆరోగ్యంపై ఎక్కువగా శ్రద్ధ చూపలేకపోతున్నారు. దీనివల్ల పిల్లలు తక్కువ బరువుతో పుట్టడమే కాకుండా 7 నుంచి 9 ఏళ్ల వయసు వచ్చేసరికి తీవ్రమైన బరువు తగ్గడం లేదా ఆహారపు అలవాట్లు సరిగా లేకపోవడం వల్ల ఊబకాయం వంటి డబుల్ బర్డెన్ ఆఫ్ మాల్‌న్యూట్రిషన్ (డీబీఎం) వలయంలో చిక్కుకుంటున్నారు.యునిసెఫ్-2025 చైల్డ్ న్యూట్రిషన్ నివేదికను ఉటంకిస్తూ ఈ రీసెర్చ్ పత్రం ఒక ముఖ్యమైన అంతర్జాతీయ మార్పును స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా చరిత్రలో రిగా పిల్లల్లో ఊబకాయం రేటు (9.4శాతం), తక్కువ బరువు రేటు (9.2శాతం)ని దాటేసింది.

గురువారం,
జూన్ 25, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడిగా మిట్టపల్లి సురేందర్



**జూన్ 24। హుజురాబాద్**
నిజామాబాద్‌లో నిర్వహించిన న్యాయ సేవ ప్రజా చైతన్య సమితి రాష్ట్ర మహాసభలో, సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) విభాగానికి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా మిట్టపల్లి సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు చాపల కిరణ్ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి పుచ్చల నాగేష్ సూచనల మేరకు ఈ నియామకం జరిగింది. సభలో సురేందర్‌కు నియామక పత్రం, గుర్తింపు కార్డును అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలుపుతూ, జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం--2005పై ప్రజలకు అవగాహన కల్పించి కమిటీని బలోపేతం చేస్తానని తెలిపారు.

# సర్పంచ్ ను, సన్మానించిన క్రికెట్ అకాడమీ ప్రతినిధులు.

**బెల్లంపల్లి : జూన్ 25.**



బెల్లంపల్లి నియోజకవర్గం పెద్దనపల్లి గ్రామ సర్పంచ్, కల్వల శరత్ కుమార్ ను, బెల్లంపల్లి పట్టణంలోనీ, శ్రీ మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ప్రతినిధుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన శరత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించామని, క్రీడా అభిమాని అయిన శరత్ కుమార్ గ్రామ అభివృద్ధితోపాటు, క్రీడలను ప్రోత్సహిస్తూ పనిచేయాలని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ శరత్ కుమార్ మాట్లాడుతూ, మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో క్రీడాకారులకు మంచి శిక్షణ ఇస్తున్నారని, వీరి శిక్షణను ఉపయోగించుకొని క్రికెట్ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలలో పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అకాడమీకి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమీ వ్యవస్థాపకులు అల్లం వెంకటేశ్వర్లు, సభ్యులు గౌతం కుమార్, జాడి శేఖర్, జనగామ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి గురుకులాల్లో 15 తాత్కాలిక బోధన పోస్టులు

## - జూన్ 29న ఎంపిక ప్రక్రియ




**జూన్ 24। పెద్దపళి**
పెద్దపల్లి జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన బోధన సిబ్బంది నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి ఊటూరి శ్రీనాథ్ తెలిపారు. జిల్లాలోని గురుకుల విద్యాసంస్థల్లో మొత్తం 15 ఖాళీల భర్తీకి జూనియర్ లెక్చరర్, పీజీటీ, టీజీటీ, స్పెషల్ టీచర్ పోస్టుల ఎంపిక చేపట్టనున్నారు. జూన్ 29న గర్రెపల్లిలోని గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో ఉదయం 9 నుంచి ధ్రువపత్రాల పరిశీలన, అనంతరం డెమో తరగతుల ఆధారంగా ఎంపిక నిర్వహిస్తారుజూనియర్ లెక్చరర్లకు నెలకు రూ.23,400, పీజీటీలు, టీజీటీలకు రూ.18,200, స్పెషల్ టీచర్లకు రూ.14,170 వేతనం చెల్లించనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, ఒరిజినల్ ధ్రువపత్రాలు, జిరాక్స్ ప్రతులతో హాజరు కావాలని అధికారులు సూచించారు. మహిళా గురుకుల విద్యాసంస్థల పోస్టులకు మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.

# బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తిని సన్మానించిన, బెల్లంపల్లి న్యాయవాదులు.



**మంచిర్యాల జూన్ 25.**
మంచిర్యాల జిల్లా అదనపు జిల్లా న్యాయమూర్తి, లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్, బదిలీపై వికారాబాద్ జిల్లా న్యాయమూర్తిగా ప్రమోషన్ పై వెళుతున్న సందర్భంగా, బెల్లంపల్లి కోర్టు న్యాయవాదులు, బుధవారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ గోపి కిషన్ సింగ్, ఎల్, రాము, చేను రవికుమార్, బాలు, జుబేర్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

- డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.
- పోలీసుల అవగాహన సదస్సు
- వ్యాసరచన. చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం
















జరిగింది

**గోవిందరావుపేట, (పస్రా) ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 24 (పీపుల్స్ న్యూస్)** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న "డ్రగ్ అవేర్‌నెస్ వీక్--2026"లో భాగంగా గోవిందరావుపేట మండలంలోని పసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో, సీఐ దయాకర్ పర్యవేక్షణలో, పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే డ్రగ్స్ వ్యతిరేకంగా వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అధికారులు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు 1908 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని తెలిపారు. అలాగే స్థానిక పోలీసులకు కాల్ లేదా సందేశం ద్వారా సమాచారం అందించవచ్చుని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యత గా ఉంటాయి నీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చల్వాయి జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ మల్లారెడ్డి. ఉపాధ్యాయులు వాసుదేవ్ రెడ్డి అన్నపూర్ణ. చల్వాయి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ .కుమార్. యాంటీ డ్రగ్స్ కోఆర్డినేటర్ ఎస్ భవాని. ప్రాజెక్ట్ నగర్. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల వార్డెన్ ప్రశాంత్. ఏఎన్ఎం ప్రవళిక. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు బానిసలు కాకండి

- బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి
- మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం
- అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల కార్యక్రమంలో ఎస్ఐ ముప్పు సురేష్ యువతకు, విద్యార్థులకు పిలుపు

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూన్ 24(పీపుల్స్ న్యూస్)**
మాదకద్రవ్యాలకు బానిసలై, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ విద్యార్థులకు, యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆయన విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి బారిన పడకు ండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు. మాదకద్రవ్యాల వినియోగం వలన వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. మాదక ద్రవ్యాలను వాడటం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పూర్తిగా నాశనం చేసుకోవడమే కాకుండా వ్యక్తిగత,




కుటుంబ మరియు సామాజిక జీవితాన్ని చిన్నాభిన్నం చేస్తుందన్నారు. శారీరక నష్టాలు, అవయవాల వైఫల్యం, గుండె, కాలేయం మరియు మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతింటాయన్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా ఉందన్నారు. నాడీ వ్యవస్థ దెబ్బ తినడం, మెదడు పనితీరు మందగించి స్పృహ కోల్పోవడం మూర్ఛలు రావడం జరుగుతుందన్నారు. రోగ నిరోధక శక్తి క్షీణించడంతో శరీరం త్వరగా వ్యాధుల బారిన పడుతుందన్నారు. ఇన్ఫెక్షన్లు సోకి ఒకే సూదిని ఇతరులతో పంచుకోవడం ద్వారా హెచ్ఐవి హైపటైటిస్ వంటి ప్రాణాంతక వ్యాధులు సులభంగా వ్యాపిస్తాయన్నారు. మానసిక కష్టాలు, మానసిక రుగ్మతలు, తీవ్రమైన డిప్రెషన్, ఆందోళన మరియు స్కిజోఫ్రెనియా వంటి మానసిక సమస్యలు వస్తాయన్నారు. జ్ఞాపకశక్తి మందగించడం, ఆలోచన శక్తి తగ్గి సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కోల్పోతారన్నారు. భ్రాంతులు, ఉన్నవి లేనట్లుగా కనిపించడం లేదా వినపడడం జరుగుతుందన్నారు. జీవితంపై ప్రభావం, వ్యసనం, డ్రగ్స్ బానిసలుగా మారిన తర్వాత వాటికి శరీరం అలవాటు పడుతుందన్నారు. డ్రగ్స్ దొరకకపోతే తీవ్రమైన మానసిక, శారీరక క్షోభను ఎదుర్కొనేందుకు ఆర్థిక నష్టాలు, డ్రగ్స్ కోసం అప్పుల పాలు కావడం, ఆస్తులు అమ్ముకోవడం జరుగుతుందన్నా రు. చట్టపరమైన సమస్యలు, డ్రగ్స్ రవాణా వాటి ప్రభావంలో చేసే నేరాల వల్ల జీవితాంతం జైలు పాలయ్యే ప్రమాదం ఉందన్నారు. కుటుంబ సామాజిక నష్టాలు కుటుంబంలో అశాంతి, నమ్మకం కోల్పోవడం హింస వంటివి పెరుగుతాయన్నారు. చదువు ఉద్యోగంపై దృష్టి లోపించి కెరీర్ నాశనం అవుతుందన్నారు. డ్రగ్స్ అధిక మోతాదు వల్ల అకాల మరణాలు సంభవిస్తాయన్నారు. కాబట్టి విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, విద్యపై దృష్టి సారించి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐటీసీ కార్మికులకు డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన

**బూర్గంపహాడ్, జూన్ 24 :** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ఐటీసీ కర్మాగారంలో డ్రగ్స్ దుష్ప్రభావాలపై ఎస్ఐ మేడా ప్రసాద్ బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత, కార్మికులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ వంటి వాటికి దూరంగా ఉంటే కుటుంబాలు బాగుంటాయన్నారు. మత్తు పదార్థాలతో కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని, అంతేకాకుండా యువకులపై కేసులు నమోదైతే జీవితాంతం జైలు పాలు కావాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి నడవడికతో ముందుకు సాగాలని సూచించారు. గంజాయి సేవించినా, విక్రయించినా అలాంటి వారి సమాచారం పోలీసుస్టేషన్‌కు లేదా 100కు డయల్ చేసి తెలియచేయాలని, వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ అవగాహన



# బాలానగర్ లో ఐడీపీఎస్ స్థలంలో 200 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి

- పీహెచ్‌సీని 200 పడకల ఆధునిక ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి...
- భూ కబ్జాలను అడ్డుకుని పేదలు, కార్మికులకు వైద్య సేవలకు ఉపయోగించాలి
- సీపీఐ(ఎం) బృందం డిమాండ్





**బాలానగర్ జూన్ 25 ( పీపుల్స్ న్యూస్)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)ను విస్తరించి, నిరుపయోగంగా ఉన్న ఇండియన్ డ్రగ్స్ ఫార్మాసిటికల్ లిమిటెడ్ (ఐడీపీఎల్) భూమిలో ప్రజా అవసరాల కోసం కనీసం 200 పడకలతో కూడిన ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలని సీపీఎం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం బాలానగర్ పీహెచ్‌సీని సందర్శించిన సీపీఎం బృందం అక్కడి పరిస్థితులను పరిశీలించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది. ఈ సందర్భంగా సీపీఎం మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం బాలానగర్ పీహెచ్‌సీకి ప్రతిరోజూ 150 నుంచి 200 మంది వరకు ఔట్ పేషెంట్లు వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు పెద్ద సంఖ్యలో వైద్య సేవల కోసం ఈ కేంద్రాన్ని ఆశ్రయిస్తున్నారని, ప్రతి నెలలో 20 నుంచి 30వరకు గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు కూడా ఇక్కడ జరుగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి భవనం ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చిన్నదిగా ఉండటం వల్ల రోగులు, గర్భిణీలు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నానాటికీ పెరుగుతున్న జనాభా, పారిశ్రామిక ప్రాంతాల విస్తరణ, వైద్య సేవల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత పీహెచ్‌సీని మరింత విస్తరించడం అత్యవసరమని పేర్కొన్నారు. ఐడీపీఎల్ భూమిని ప్రజా అవసరాలకు వినియోగించాలిబాలానగర్‌లో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సుమారు 940 ఎకరాల ఐడీపీఎల్ భూమిని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ భూములపై కొందరు భూకబ్జాదారుల కన్ను పడిందని, మరికొంత మంది ఆక్రమణలకు కూడా పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై ప్రభుత్వం తక్షణమే కబ్జాలపై కఠిన చర్యలు తీసుకుని ఆ భూమిలో 200 పడకల నుంచి అవసరమైతే 1000 పడకల వరకు సామర్థ్యం కలిగిన సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలని సూచించారు. దీనివల్ల బాలానగర్, గాంధీనగర్, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే వేలాది మంది కార్మికులు, సమీప బస్తీల్లో నివసించే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూడా శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని, అదే ఐడీపీఎల్ భూమిలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాలకు కూడా శాశ్వత భవనాలు నిర్మించాలని సీపీఎం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు ఒకేచోట అందుబాటులో ఉండేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్, నాయకులు ఎ. విజయ, జగన్, సునీత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.47 లక్షలతో హెలిప్యాడ్ పార్క్‌కు నూతన రూపు

- పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన



**జూన్ 24 । కరీంనగర్**

కరీంనగర్ నగరంలోని చారిత్రక హెలిప్యాడ్ పార్క్ పునరుద్ధరణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ.47 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనుల ద్వారా పార్క్‌కు ఆధునిక హంగులు సమకూరనున్నాయి. 1999లో నిర్మితమైన ఈ పార్క్ కాలక్రమేణా నిర్లక్ష్యానికి గురై శిథిలావస్థకు చేరుకోగా, ఇప్పుడు వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆట స్థలాలు, వ్యాయామ పరికరాలు, పచ్చదనం, విశ్రాంతి వేదికలు వంటి సౌకర్యాలతో అభివృద్ధి చేయనున్నారు.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ కోలాని శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, మున్సిపల్ కమిషనర్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు. పార్క్ అభివృద్ధితో నగర ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు కరీంనగర్‌కు మరో ఆకర్షణగా నిలుస్తుందని అధికారులు తెలిపారు.

# వ్యాపారం ప్రారంభించాలనుకునే వారికి శుభవార్త




**హైదరాబాద్:** వ్యాపార విస్తరణకు టీజీఎస్‌ఆర్?టీసీ గోల్డెన్ ఛాన్స్ కల్పిస్తోంది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఆర్?టీసీ కమర్షియల్ కాంప్లెక్స్‌లను అద్దెకు ఇచ్చేందుకు సంస్థ నిర్ణయించింది. దీనికోసం ఆన్?లైన్?లోనే ఎంపిక చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది. పారదర్శకమైన నిబంధనలు, లీజు పద్ధతుల ద్వారా ఈ స్థలాలను కేటాయించనున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థ కోరుతోంది.ఆదాయం పెంచుకునే దిశగా అడుగులు : ఎప్పటికప్పుడు సరికొత్త ప్రయాణ అనుభూతులతో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తాజాగా వ్యాపార రంగంలోనూ వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టింది. కేవలం ప్రయాణికులను చేరవేయడమే కాకుండా, సంస్థ పరిధిలోని వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఆదాయాన్ని పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్?టీసీ వ్యాపార సముదాయాలను (కమర్షియల్ కాంప్లెక్స్)లను అద్దె ప్రాతిపదికన కేటాయించేందుకు సంస్థ సిద్ధమైంది. కొత్తగా వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి, తమ సంస్థలను విస్తరించుకోవాలనుకునే వారికి ఇది ఒక అద్భుత అవకాశంగా నిలవనుంది.

అన్ని రకాల వ్యాపారాలకు అనువైన వేదికలు : సాధారణంగా ఏ వ్యాపారానికైనా కస్టమర్ల రాక అనేది అత్యంత కీలకం. ఆర్?టీసీ బస్టాండ్లు, కాంప్లెక్స్‌లు నిరంతరం ప్రయాణికులతో రద్దీగా ఉంటాయి. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రజలు రాకపోకలు సాగించే ఈ ప్రాంతాల్లో వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల, ప్రచార ఖర్చులు లేకుండానే వ్యాపారస్తులకు కస్టమర్లు లభిస్తారు. హోటళ్లు, ఫుడ్ కోర్టులు, సూపర్ మార్కెట్లు, బ్రాండెడ్ షోరూమ్‌ల నుంచి చిన్న తరహా దుకాణాల వరకు అన్ని రకాల వ్యాపారాలకు ఆర్?టీసీ కమర్షియల్ కాంప్లెక్స్?లు అనువైన వేదికలుగా మారనున్నాయి. సంస్థను లాభాల బాట పట్టించడంతో పాటు స్థానిక నిరుద్యోగులకు, వ్యాపారస్తులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉన్నతాశయంతో టీజీఎస్‌ఆర్?టీసీ యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. పారదర్శకమైన నిబంధనలు, లీజు పద్ధతుల ద్వారా ఈ స్థలాలను కేటాయించనున్నారు.ఖాళీగా ఉన్న 694 షాపులకు త్వరలో టెండర్లు : తెలంగాణలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాలు, డిపోల పరిధిలో ఉన్న ఈ ఖాళీ వ్యాపార సముదాయాల వివరాలను సంస్థ అధికారిక వెబ్‌సైట్‌స్త్రంతీష్.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ లో పొందుపరిచింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న 694 షాపులకు త్వరలో టెండర్లు పిలిచేందుకు టీజీఎస్‌ఆర్?టీసీ సిద్ధమైంది. ఆర్?టీసీ తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం అటు రవాణా సంస్థకు అదనపు ఆదాయాన్ని సమకూరుస్తూ, ఇటు వ్యాపార రంగానికి సరికొత్త ఊతాన్ని ఇస్తుందని నిపుణులు అంచనావేస్తున్నారు. ఈ సువర్ణావకాశాన్ని అందుపుచ్చుకుని వ్యాపారంలో రాణించాలని సంస్థ వర్గాలు కోరుతున్నాయి. ఆర్?టీసీ చరిత్రలోనే సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ, పారదర్శకతకు పెద్దపీట వేసేలా సంస్థ పరిధిలోని అన్ని వ్యాపార సముదాయాల వివరాలను యాజమాన్యం అధికారిక వెబ్‌సైట్‌లో బహిరంగపరిచింది.జవాబుదారీతనాన్ని పెంచేందుకే ఈ నిర్ణయం : ఏయే ప్రాంతాల్లో ఎన్ని వ్యాపార సముదాయాలు ఉన్నాయి? అవి ఖాళీగా ఉన్నాయా లేక నిండిపోయాయా? ప్రస్తుతం ఆ షాప్?లను ఎవరు నిర్వహిస్తున్నారు? రంగానికి సరికొత్త ఊతాన్ని ఇస్తుందని నిపుణులు అంచనావేస్తున్నారు. ఈ సువర్ణావకాశాన్ని అందుపుచ్చుకుని వ్యాపారంలో రాణించాలని సంస్థ వర్గాలు కోరుతున్నాయి. ఆర్?టీసీసంస్థ వర్గాలు కోరుతున్నాయి. ఆర్?టీసీ చరిత్రలోనే సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ, చరిత్రలోనే సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతూ, పారదర్శకతకు పెద్దపీట వేసేలా సంస్థ పరిధిలోని అన్ని రు. దళారీ వ్యవస్థకు పూర్తిగా చెక్ పెడుతూ, వ్యాపార ప్రకటనలు, అద్దెదారుల ఎంపికలో డిజిటల్ జవాబుదారీతనాన్ని పెంచేందుకు టీజీఎస్‌ఆర్?టీసీ యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయం సర్వత్రా ప్రశంసలు అందుకుంటోంది.నిర్వహణ ప్రక్రియను మరింత సరళతరం : 'టీజీఎస్ ఆర్?టీసీతో చేతులు కలపండి మీ వ్యాపారాన్ని పెంచుకోండి' అని ఆర్?టీసీ ఎండీ వై.నాగిరెడ్డి పిలుపునిచ్చారు. ఆర్?టీసీ స్థలాల్లో షాప్స్ నిర్వహణ ప్రక్రియను మరింత సరళతరం చేశామని ఆయన అన్నారు. వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని సూచించారు. టీజీఎస్ ఆర్?టీసీ కల్పిస్తున్న ఈ సదావకాశం వ్యాపారులకు ఎంతో లాభదాయకమనన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుని వ్యాపార వృద్ధిని సాధించడమే కాకుండా సంస్థ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఎండీ నాగిరెడ్డి కోరారు.

# అనుమతులు లేని G+3 అక్రమ నిర్మాణం.

- జీరో పర్మిషన్ తో నిర్మాణం చేపడుతున్న పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు.
- టౌన్ ప్లానింగ్ అధికారులు వాటా ఎంత..?
- జిహెచ్ఎంసి ఆదాయం భారీ గండి కొడుతున్న నిర్మాణదారుడు.






**కుత్బుల్లాపూర్ : జూన్ 24 (పీపుల్స్ న్యూస్)** కొంపల్లి సర్కిల్ 56 పరిధిలోని శివాలయ నగర్ కాలనీ సూరారం ఎలాంటి పర్మిషన్లు లేకుండా +ం3 నిర్మాణాలు చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కూడా తొంగి చూడకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. కొద్దిపాటి పర్మిషన్లు ఉన్న నిర్మాణా అపైకే ముడుపులు వసూలు చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అసలు ఏమాత్రం పర్మిషన్ లేకుండా +ం3 నిర్మాణం చేశాడంటే అధిక మొత్తంలో చేరాల్సిన వారికి చేసు ఉంటుందని అనుమా నాలు వ్యక్తమవుతున్నాయి.. ఈ టౌన్ ప్లానింగ్ అధికారులు హయాంలో చాలామంది నిర్మాణం దారులు సెక్షన్ ఆఫీసర్ ఎప్పుడు డు వెళ్ళిపోతారని ఎదు రుచూపులు చూస్తున్నారని తెలిపారు. అయితే ఉన్నతాధికారులు. అండదండల పుష్కలంగా ఉన్నాయని, ఆయన అక్రమంగా సంపాదించే సంపాదనలో అంతో ఇంతో పై స్థాయి అధికారులకు చేరుతూ ఉండటంతో ఇంతకాలం మనుగడ సాగిస్తున్నాడని విమర్శలు ఉన్నాయి. అడ్డగోలుగా అక్రమార్జన చేస్తున్న సెక్షన్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోకపోవడంతోనే దీనికి బలం చేకూరుతుంది. అధికారికి వేతనం అంత ముఖ్యం కాదు... ఎందుకంటే వేతనం కంటే పది రెట్లు బ్యాక్ డోర్ నుండి ముడుపులు వస్తుంటాయి. ఇప్పటికి ప్పుడు ఉద్యోగం వదిలేసిన రెండు తరాలు కూర్చొని తినేంత ఇప్పటికీ సంపాదించినట్లు పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని దర్జాగా ఉందా చేసుకుంటూ రెండు చేతులతో ఆర్థిస్తున్న అధికారిపై చర్యలు ఎవరు తీసుకుంటారు. ఆయనను అడిగేదెవరు... కడిగేదెవరు.

# సామాన్య ప్రజలపై సన్నబియ్యం పిడుగు - 20 శాతం పెరిగిన ధరలు!



**హైదరాబాద్:** గ్యాస్, ఇంధన, నిత్యావసర సరకుల ధరల పెరుగుదలతో లబోదిబోమంటున్న సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఇప్పుడు మరో పిడుగు పడింది. అదే సన్నబియ్యం. గడిచిన ఇరవై రోజుల్లో వీటి ధర ఏకంగా 15 శాతం నుంచి 20 శాతం వరకు పెరిగినట్లు మిల్లర్లు, బియ్యం వ్యాపారులు చెబుతున్నారు. ముఖ్యంగా జేఎస్ఆర్, ఆర్ఎన్ఆర్, హెచ్ఎంటీ, బీపీటీ వంటి సన్నాల రకాలపై ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది.పలు రాష్ట్రాల్లో వరి ఉత్పత్తి తగ్గడం, తెలంగాణలో ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇచ్చి కొనుగోలు చేయడం వంటి కారణాలతో మార్కెట్లోకి వచ్చే ధాన్యం తగ్గిపోయింది. ఇవే ధరలు పెరగడానికి ప్రధాన కారణాలని నిపుణులు చెబుతున్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో కొందరు మిల్లర్లు సన్నబియ్యాన్ని అక్రమంగా నిల్వ చేస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో బియ్యం ధరలకు రెక్కలొచ్చి క్వింటాకు ఏకంగా రూ.800 నుంచి రూ.1000 వరకు ఎగబాకాయి. గతంలో కిలో రూ.46 నుంచి రూ.55 ఉంటే ఇప్పుడు బాయిల్డ్?, రారైస్, తక్కువ రకం, ప్రీమియం క్వాలిటీని బట్టి రూ.55 నుంచి రూ.63కు పెరిగాయి.వివిధ రాష్ట్రాల్లో తగ్గిన సాగు : మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక లాంటి పలు రాష్ట్రాల్లో వ్యాపారులు చెబుతున్నారు. భారీ డిమాండ్ ఉండే జేఎస్ఆర్ రకం మహారాష్ట్రలో అత్యధికంగా పండిస్తున్నారు. ఈసారి అక్కడ దిగుబడి తగ్గడం కూడా ధరల పెరుగుదలకు కారణమని రా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డి వెల్లడించారు. తుంగభద్ర జలాశయానికి మరమ్మతుల కారణంగా కర్ణాటక ప్రభుత్వం యాసంగిలో క్రాప్? హాలిడే ప్రకటించింది. ఫలితంగా రాయచూరు, బళ్లారి, కొప్పళ తదితర జిల్లాల్లో వరిసాగు నీటి వసతి లేని కారణంగా నిలిచిపోయింది. అక్కడి వ్యాపారులు నారాయణపేట, గద్వాల, నిజామాబాద్, బాన్సువాడ, బోధన్ ప్రాంతాల నుంచి పెద్ద మొత్తంలో సన్నధాన్యం కొనుగోలు చేశారు. బెంగళూరు సహా కర్ణాటకలోని వివిధ మార్కెట్లకు తరలించడంతో రాష్ట్రంలో సన్నబియ్యం కొరత ఏర్పడుతోందని వ్యాపారులు చెబుతున్నారు.ప్రభుత్వం వద్ద 10 లక్షల టన్నుల నిల్వలు : గతంలో దొడ్డు బియ్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు, సన్నాలు ప్రైవేటు మార్కెట్లోకి వెళ్లేవి. ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుండటంతో ఖరీఫ్‌లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే భారీ స్థాయిలో వెళ్లింది. దీంతో ప్రభుత్వం వద్ద అవసరానికి మించి సుమారు 10 లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు తెలుస్తోంది. ఐదారు నెలలుగా ఈ ధాన్యం మార్కెట్లోకి రాకపోవడం కూడా ప్రస్తుత కొరతకు ఓ కారణంగా తెలుస్తోంది.

# ఆన్‌లైన్ ఆటల ఉచ్చులో బాల్యం!!

- తల్లిదండ్రుల నిఘా లోపమే ప్రధాన కారణం
- చిన్నారుల గేమింగ్ ప్రమాదాలపై

హైదరాబాద్ సీపీ సజ్జనర్ కీలక అడ్వైజరీ



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 24 (పీపుల్స్ న్యూస్) :** 'ఫ్రీ ఫైర్', 'ఫ్రీ ఫైర్ మ్యాక్స్' వంటి ఆన్‌లైన్ మల్టీప్లేయర్ ఆటల ఉచ్చులో పడి చిన్నారులు ఆర్థికంగా, మానసికంగా నష్టపోకుండా ఉండేందుకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ఒక కీలకమైన అడ్వైజరీ జారీ చేశారు. ఇటీవల సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు వస్తున్న అనేక ఫిర్యాదులు బయటకు కేవలం ఆర్థిక మోసాలుగా కనిపిస్తున్నప్పటికీ.. వాటి వెనుక ముఖ్యంగా ఈ ఆన్‌లైన్ గేములకు పిల్లలు బానిస కావడం, తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపించడమే ప్రధాన కారణాలని ఆయన స్పష్టం చేశారు. చిన్నారుల భవిష్యత్తును నాశనం చేస్తున్న ఇలాంటి గేమింగ్ యాప్‌ల అంశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తామని, వీటి నియంత్రణకు కఠినమైన చర్యలు తీసుకునేలా గూగుల్ వంటి అంతర్జాతీయ సాంకేతిక సంస్థలకు సైతం లేఖలు రాస్తామని పేర్కొన్నారు.

**హ్యాకింగ్ కాదు.. సొంత బిడ్డల పనే!**

మొబైల్‌కు వరుసగా డెబిట్ మెసేజ్‌లు రావడంతో తమ బ్యాంక్ ఖాతా హ్యాక్ అయిందని ఆందోళన చెందుతూ చాలామంది బాధితులు ఇటీవల హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. అయితే పోలీసులు దర్యాప్తు చేశాక బయటపడే నిజం తల్లిదండ్రులకు పెద్ద షాక్ ఇస్తోంది. అక్కడ ఎలాంటి హ్యాకింగ్ లేదా మోసపూరిత లింకులు లేవని, పిల్లలే 'ఫ్రీ ఫైర్', 'ఫ్రీ ఫైర్ మ్యాక్స్' వంటి ఆన్‌లైన్ మల్టీప్లేయర్ ఆటల్లో వర్చువల్ కాయిన్స్, డైమండ్స్ కొనుగోలు చేయడానికి ఫోన్‌లో సేవ్ చేసిన కార్డ్స్ లేదా యూపీఐ వివరాలను వాడేశారని తేలుతోంది. ముఖ్యంగా, తాతయ్యలు, నానమ్మల ఫోన్లలో యూపీఐ, నెట్ బ్యాంకింగ్ లాగిన్ అయి ఉండటంతో పిల్లలు సులభంగా వేల రూపాయల లావాదేవీలు చేసేస్తున్నారు. ఇది సాంకేతికంగా నేరం కానప్పటికీ, కేవలం ఇంట్లో పర్యవేక్షణ లోపం వల్ల జరుగుతోంది. ఇటువంటి అజాగ్రత్తల వల్ల అసలైన సైబర్ నేరస్థులను పట్టుకోవాల్సిన పోలీసుల విలువైన సమయం వృథా అవుతోంది.

**గేమ్ పరిచయం.. పక్క రాష్ట్రానికి పరుగు!**

ఇటీవల జరిగిన మైనర్ బాలికల అదృశ్యం ఉదంతం.. ఆన్‌లైన్ ఆటలు, సోషల్ మీడియాతో పొంచి ఉన్న ప్రమాదాలను మరోసారి కళ్లకు కట్టింది. 'ఫ్రీ ఫైర్' గేమ్ ద్వారా కొందరు అపరిచిత వ్యక్తులతో పరిచయం పెంచుకున్న బాలికలు, ఆ తర్వాత సోషల్ మీడియా యాప్స్ ద్వారా వారితో చాటింగ్ కొనసాగించారు. ఆన్‌లైన్ మాయలో పడిపోయి.. కేవలం ఇంటర్నెట్‌లో మాత్రమే పరిచయమైన ఆ వ్యక్తులను నేరుగా కలవడానికి తమ ఇళ్లను వదిలి, పక్క రాష్ట్రానికి వెళ్లేందుకు సిద్ధపడ్డారు. అయితే, పోలీసులు సకాలంలో స్పందించి ఆ బాలికలను సురక్షితంగా కాపాడి తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. పిల్లలు ఫోన్లలో ఏం చేస్తున్నారో గమనించడం, వారికి డిజిటల్ భద్రతపై అవగాహన కల్పించడం ఎంత అత్యవసరమో ఈ సంఘటన తెలియజేస్తోంది.

**'స్టేటస్' కోసం దొంగచాటు ఖర్చులు!**

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే 10 నుంచి 17 ఏళ్ల లోపు విద్యార్థులు నేడు క్లాస్‌రూమ్‌ల కంటే 'ఫ్రీ ఫైర్, మ్యాక్స్' వంటి గేమింగ్ వర్చువల్ యుద్ధభూమిలోనే ఎక్కువగా గడుపుతున్నారు. స్నేహితుల మధ్య తమ స్టేటస్ కోల్పోకూడదనే తాపత్రయమే దీనికి కారణం. ఆటలో రేర్ ఐటమ్స్, రకరకాల ఆయుధాలు, 'ఎలైట్ పాస్' ఉన్నవారినే స్నేహితులు హీరోలుగా చూడటం, అవి లేని వారిని తక్కువ చేసి మాట్లాడటంతో.. ఆ ఒత్తిడి తట్టుకోలేక పిల్లలు దొంగచాటుగా డబ్బు ఖర్చు పెడుతున్నారు. ఒకప్పుడు ఆన్‌లైన్ క్లాసుల పేరుతో చేతికి వచ్చిన ఫోన్లు, నేడు అర్ధరాత్రి వరకు సాగే గేమింగ్ సెషన్లుగా మారిపోతున్నాయి. తల్లిదండ్రులు బిజీగా ఉండటం, టెక్నాలజీపై వారికి తగినంత అవగాహన లేకపోవడమే పరిస్థితికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి.

**పసిమనస్సులను కబళిస్తున్న 'గేమింగ్ డిజార్డర్స్**

అతిగా ఆన్‌లైన్ ఆటలు ఆడటం కేవలం అలవాటు మాత్రమే కాదు, ఒక భయంకరమైన మానసిక రుగ్మత అని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2019లోనే గుర్తించి దీనికి 'గేమింగ్ డిజార్డర్' అని నామకరణం చేసింది. ఆటలపై నియంత్రణ కోల్పోవడం, చదువు, నిద్ర, కుటుంబ సభ్యుల కంటే ఆటలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం, నష్టాలు జరుగుతున్నా ఆట మానలేకపోవడం ఈ రుగ్మత ప్రధాన లక్షణాలు. దీనివల్ల పిల్లల్లో తీవ్ర కోపం, దూకుడు ప్రవర్తన, చదువులో వెనుకబాటుతనం, నిద్రలేమి, కంటి సమస్యలు, సామాజిక దూరం పెరుగుతున్నాయని పరిశోధనలు చెబుతున్నాయి. అయితే, ఆటలను కఠినంగా నిషేధించడం దీనికి సరైన పరిష్కారం కాకపోవచ్చు. అది వారిలో మరింత ఉత్సుకతను పెంచి దొంగచాటుగా ఆడేందుకు దారితీస్తుంది. కాబట్టి పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడటం, వారిని అర్థం చేసుకోవడం, ఆటల సమయాన్ని క్రమబద్ధీకరించడమే దీనికి అసలైన పరిష్కారం.దేశ భద్రతా కారణాల దృష్ట్యా 2022లోనే కేంద్ర ప్రభుత్వం అసలైన 'ఫ్రీ ఫైర్' గేమ్‌ను భారతదేశంలో నిషేధించింది. అయినప్పటికీ, సాంకేతిక లోపాలను ఆసరాగా చేసుకుని కొందరు చిన్నారులు వీపీఎన్ ల ద్వారా దొంగచాటుగా ఈ నిషేధిత గేమ్‌ను ఇంకా ఆడుతూనే ఉన్నారు. మరోవైపు, ఈ గేమ్‌కు అప్‌గ్రేడెడ్ వెర్షన్‌గా వచ్చిన 'ఫ్రీ ఫైర్ మ్యాక్స్' ప్రస్తుతం గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లలో యథేచ్ఛగా లభిస్తుండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. నిషేధిత గేమ్‌కు ప్రత్యామ్నాయంగా మారిన ఈ వెర్షన్‌కు చిన్నారులు అత్యంత వేగంగా ఆకర్షితులవుతూ, తీవ్ర వ్యసనానికి లోనవుతున్నారు.

**ఇప్పుడైనా కళ్లు తెరవండి.. పిల్లలను కాపాడుకోండి**

చిన్నారులను ఆన్‌లైన్ ఆటల ముప్పు నుంచి కాపాడుకునేందుకు తల్లిదండ్రులు తక్షణమే కొన్ని కీలక రక్షణ చర్యలు చేపట్టాలి. మొదటగా, పిల్లలు వాడే ఫోన్ల నుంచి సేవ్ చేసిన బ్యాంక్ కార్డులు, యూపీఐ ఆటోఫిల్ వివరాలను తొలగించి, ప్రతి లావాదేవీకి పిన్ లేదా బయోమెట్రిక్ లాక్ తప్పనిసరి చేయాలి. గూగుల్ ప్లే స్టోర్, యాప్ స్టోర్లలో 'పేరెంటల్ కంట్రోల్స్', 'పర్చేజ్ అప్రూవల్స్' ఆన్ చేసుకోవాలి. బ్యాంక్ అలర్ట్ మెసేజ్‌లను నిరంతరం గమనిస్తూ, వాటి ప్రాముఖ్యతను ఇంట్లోని వృద్ధులు, పెద్దవారికి కూడా వివరించాలి. అవసరమైతే పిల్లలకు పరిమిత బ్యాలెన్స్ ఉండే ప్రీపెయిడ్ కార్డులు మాత్రమే ఇవ్వాలి. ఇంట్లో ఎవరి మొబైల్ వాడినా సరే, రోజువారీ ఫోన్ వాడకంపై కచ్చితమైన సమయ పరిమితి విధించాలి. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారు ఆడే ఆటల గురించి అడిగి తెలుసుకోవాలి. ఒకవేళ వారిలో తీవ్ర కోపం, నిద్రలేమి, మార్కులు తగ్గడం, ఫోన్‌ను దొంగచాటుగా దాచడం వంటి మార్పులు కనిపిస్తే వెంటనే అప్రమత్తమై చైల్డ్ సైకాలజిస్ట్ లేదా కౌన్సిలర్ సహాయం తీసుకోవాలి.

"ఈ అడ్వైజరీ ఆన్‌లైన్ ఆటలను లేదా గేమింగ్‌ను పూర్తిగా వ్యతిరేకించడానికి ఉద్దేశించింది కాదు. ఆన్‌లైన్ ఆటలను కేవలం వినోదం కోసమే, అదీ పరిమిత పరిధుల్లోనే ఆడాలి. మితిమీరిన గేమింగ్, నియంత్రణ లేని సోషల్ మీడియా వాడకం వల్ల పిల్లల చదువు, ఆరోగ్యం, ప్రవర్తనతో పాటు వారి సమగ్ర వికాసం దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ తరుణంలో తల్లిదండ్రులు తప్పనిసరిగా 'పర్యవేక్షణ ,మార్గదర్శకత్వం , ప్రోత్సాహం ' అనే త్రిసూత్రాన్ని పాటించాలి. అలాగే, విద్యార్థులు లేదా చిన్నారులు ఆటల్లోనైనా సరే.. 'క్లిక్ చేసే ముందు ఆలోచించండి' అనే నినాదాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. ఉపాధ్యాయులు, సంరక్షకులు కూడా చిన్నారుల ఆన్‌లైన్ కార్యకలాపాలను చురుగ్గా పర్యవేక్షించాలి. వారిలో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందిస్తూ, డిజిటల్ ప్రపంచానికి, నిజ జీవిత కార్యకలాపాలకు మధ్య సరైన సమతుల్యత ఉండేలా ప్రోత్సహించాలి. సాంకేతికతను బాధ్యతాయుతంగా ఉపయోగించడ మే పిల్లల భద్రతకు, వారి శ్రేయస్సుకు అత్యంత కీలకం. పర్యవేక్షణ లేని ఇంటర్నెట్ వల చిన్నారుల భవిష్యత్తును ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీయకుండా, అలాగే ఆన్‌లైన్ వేధింపుల బారిన పడకుండా కాపాడుకోవడానికే ఈ మార్గదర్శకాలను విడుదల చేశాం. డిజిటల్ భద్రతపై తల్లిదండ్రులకు, పాఠశాలలకు అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ సిటీ పోలీస్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా దీనిపై చర్యలు తీసుకుంటోంది."అని సీపీ వీసీ సజ్జనర్ స్పష్టం చేశారు.

# రైతుల హక్కుల కోసం కేంద్రాన్ని నిలదీస్తాం



**జూన్ 24 । హైదరాబాద్**

తెలంగాణలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఎరువుల కొరత అంశం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. రైతులకు అవసరమైన యూరియా, ఇతర ఎరువులు పూర్తిస్థాయిలో అందడం లేదని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటోంది.పలు జిల్లాల్లో ఎరువుల కొరత కనిపిస్తోందని సమాచారం. ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.రైతుల హక్కులు, ప్రయోజనాల కోసం కేంద్రాన్ని నిలదీస్తామని నేతలు పేర్కొంటుండగా, రైతులకు ఇబ్బందులు కలగకుండా కేంద్రం-రాష్ట్రం సమన్వయంతో సమస్యను పరిష్కరించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆడిట్ శాఖ సంచాలకులు నరసింహన్



**వరంగల్, జూన్ 24** వరంగల్‌లోని చారిత్రాత్మక శ్రీ భద్రకాళీ దేవస్థానంను తెలంగాణ రాష్ట్ర ఆడిట్ శాఖ సంచాలకులు ఇ. నరసింహన్ సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఈవో రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. నరసింహన్‌తో పాటు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పోరిక రాము, డిప్యూటీ డైరెక్టర్లు సునయన చౌహాన్, పరుశరాములు పాల్గొన్నారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకుని అనంతరం భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకుల ఆధ్వర్యంలో మహదాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు, చిత్రపటాన్ని నరసింహన్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆడిట్ శాఖ అధికారులు, సీనియర్ ఆడిటర్లు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దూలం కుమారస్వామి సేవలు ఎనలేనివి



**భూపాల్ పల్లి**

భూపాల్ పల్లి జిల్లా ఘనపురం ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం దూలం కుమారస్వామి పదవి విరమణ సన్మాన కార్యక్రమం లో మహా ముత్తారం మండలం నుండి పి ఆర్ టీ యు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కామిడి సతీష్ రెడ్డి అధ్యక్షులు భూక్యా రవి నాయక్ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రవీందర్ మల్హార్ మండలం మల్లారం పి ఎస్ హెచ్ ఎం గోగుల తిరుపతి రెడ్డి పాల్గొని కుమారస్వామి ని శాలువాతో సన్మానించి ఉపాధ్యాయ వృత్తిలో వారి చేసిన సేవలు కొనియాడారు అందరి మన్ననలు పొంది పి ఆర్ టి యు సంగ బలోపేతం కి వారు కృషి చేశారని అన్నారు ఉపాధ్యాయ వృత్తి పవిత్రత ను కాపాడిన ఘనత వారికే దక్కుతుంది అని అన్నారు

# ట్రేడింగ్ మోసానికి పాల్పడిన ముఠాగుట్టురట్టు



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 24 (పీపుల్స్ న్యూస్) :** రూ.1.22 కోట్ల పెట్టుబడి , ట్రేడింగ్ మోసానికి పాల్పడిన ముఠాను హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు గుట్టురట్టు చేశారు. ఈ కేసులో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం...... సైబర్ నేరాల ద్వారా వచ్చిన అక్రమ సొమ్మును దారి మళ్లించడానికి ఉపయోగించే 'మ్యూల్ బ్యాంక్ ఖాతాల' నెట్‌వర్క్‌ను నిందితులు నిర్వహిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ఖాతాలను ఆన్‌లైన్ ట్రేడింగ్ , మనీ లాండరింగ్ కార్యకలాపాల కోసం ఉపయోగించినట్లు సమాచారం. సైబర్ మోసాలకు సహకరిస్తున్న ఆర్థిక నెట్‌వర్క్‌లను అణచివేయడంలో ఈ అరెస్టులు కీలక మైలురాయిగా నిలిచాయి. జనవరి-2026 నెలలో, హైదరాబాద్‌కు చెందిన ఒక బాధితుడిని '282 బిఎఆర్సీఎల్ఎవైఎస్ ఇండియా హై క్వాలిటీ స్టాక్ ట్రేడింగ్ రిసెర్చ్ గ్రూప్ అనే వాట్సాప్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ ద్వారా మోసగాళ్లు సంప్రదించారు. అధిక లాభాలు ఐపీఓ కేటాయింపులు జరుగుతాయని నమ్మించి, www.BarclaysDailyTrading.com మరియు app.bulishmark.com అనే నకిలీ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పెట్టుబడి పెట్టేలా చేశారు. బాధితుడికి నమ్మకం కలిగించడం కోసం మొదట్లో రూ.1,05,000 ఉపసంహరించుకోవడానికి అనుమతించారు. ఆ తర్వాత, బాధితుడు 19 లావాదేవీల ద్వారా మొత్తం రూ.1,22,18,029.50 పెట్టుబడి పెట్టారు. మోసగాళ్లు తమ నకిలీ ప్లాట్‌ఫారమ్‌లో రూ.15.69 కోట్ల లాభం వచ్చినట్లు అబద్ధంగా చూపించి, ఆ ఐపీఓలను విడుదల చేయడానికి అదనంగా మరో రూ.35 లక్షలు డిమాండ్ చేశారు.కీలక నిందితుల్లో ఒకరు అధిక విలువ కలిగిన కరెంట్ బ్యాంక్ ఖాతాలను తెరవడమే ధ్యేయంగా ఒక కంపెనీని స్థాపించాడు. ఆపై సదరు ఖాతాల ఇంటర్నెట్ బ్యాంకింగ్ అధికారిక వివరాలను ఇతర మూడో పక్షం వ్యక్తులకు పంచుకున్నాడు. ఈ ఖాతాలను సైబర్ నేరాల ద్వారా వచ్చే సొమ్మును దారి మళ్లించడానికి, ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వచ్చే వసూళ్లను దాచడానికి ఉపయోగించారు.అంతేకాకుండా, నిజమైన వ్యాపార ఖాతాలను కమీషన్ ఆధారిత ఒప్పందాల ద్వారా సేకరించినట్లు, అలాగే మరికొన్ని ఖాతాలను రిమోట్ యాక్సెస్ పద్ధతులు ఓటీపీ ల మానిప్యులేషన్ ద్వారా యాక్టివేట్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితులు ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు బ్యాంక్ ఖాతాలను సరఫరా చేయడం, సమకూర్చడం ద్వారా కమీషన్లు సంపాదించేవారని తేలింది. నిందితుడు సరఫరా చేసిన ఒక యెస్ బ్యాంక్ ఖాతాకు దేశవ్యాప్తంగా మొత్తం 26 కేసులతో లింక్ ఉన్నట్లు తేలింది. ఇందులో 4 కేసులు తెలంగాణ రాష్ట్రంలోనే నమోదయ్యాయి. ఈ ఖాతా లావాదేవీలను పరిశీలించగా.. మొత్తం రూ.1,10,86,009 లు క్రెడిట్ డెబిట్ అయినట్లు గుర్తించారు.నిందితులు సరఫరా చేసిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతా దేశవ్యాప్తంగా 18 కేసులతో అనుసంధానమై ఉంది. ఇందులో 2 కేసులు తెలంగాణలో నమోదయ్యాయి. ఈ ఖాతా ద్వారా మొత్తం రూ.3,37,00,000/- దారి మళ్లించినట్లు లావాదేవీల విశ్లేషణలో వెల్లడైంది.సైబర్ నేరాలు , ఇతర చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ కార్యకలాపాల ద్వారా వచ్చే నిధులను బదిలీ చేయడానికి, లాండరింగ్ చేయడానికి బ్యాంక్ ఖాతాలను అందించడంలో నిందితుల క్రియాశీల భాగస్వామ్యం ఉన్నట్లు ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి.వీరినుంచి మూడు మొబైల్ ఫోన్లు, నాలుగు ఏటీఎం /డెబిట్ కార్డులు,రెండు చెక్కు పుస్తకాలు, రెండు బ్యాంక్ పాస్‌బుక్కులు,మూడు ఎయిర్‌టెల్ సిమ్ కార్డులనుస్వాధీనంచేసుకున్నారు. సైబర్ క్రైమ్స్ డిసిపి వి. అరవింద్ బాబు మార్గదర్శకత్వంలో, ఏసిపి శివ మారుతి పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్ వై. గౌరి నాయుడు నేతృత్వంలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ బృందం ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. నిందితులను పట్టుకోవడంలో సాక్ష్యాలను రికవరీ చేయడంలో సబ్-ఇన్‌స్పెక్టర్ కె. హిమారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ చ. సునీల్, కానిస్టేబుళ్లు పి. అశోక్, పి. సాయినాథ్, ఎమ్. రాజేందర్ మరియు మహిళా కానిస్టేబుల్డి. మీనా కీలక పాత్ర పోషించారు.

# మహిళా సాధికారతకు కస్తూరి సేవలు అందిస్తారు



**జూన్ 24 । హుజురాబాద్ ।**

మహిళల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మహిళ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ హుజురాబాద్ మండల కోఆర్డినేటర్‌గా చెల్పూర్ గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరిని ఎంపిక చేసింది. బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమెకు బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై, మహిళల అభ్యున్నతి కోసం సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు. మహిళల సాధికారత కోసం కోఆర్డినేటర్లు సేవాభావంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడుతూ హుజురాబాద్ మండలంలో ఆర్థిక ఇబ్బందులతో చదువుకుంటున్న బాలికలకు తన వంతు సహాయం అందిస్తానని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆమె నియామకంపై మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## హుజురాబాద్ లో గంజాయి పట్టివేత.



**జూన్ 24. హుజురాబాద్ .**
హుజురాబాద్ లో గంజాయి పట్టుబడింది ఏసీపి మాధవి ఆదేశాల మేరకు హుజరాబాద్ సిఐ కరుణాకర్ బృందం వాహనాల తనిఖీ చేస్తుండగా బుధవారం పరకాల క్రాస్ రోడ్ లో ముగ్గురు అనుమానాస్పద వ్యక్తుల నుంచి 100 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు. మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా నుంచి హుజురాబాద్ కు చెందిన రాజేష్, వరంగల్ జిల్లాకు చెందిన ఫరూక్, రబ్బానీలు, కలిసి హుజురాబాద్ ప్రాంతంలో గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు ఈ సందర్భంగా గుర్తించారు .వీరు ఇంజనీరింగ్ కళాశాలలో డిగ్రీ కళాశాలలను లక్ష్యంగా చేసుకొని ఈ వ్యాపారం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సంఘటన పై పోలీసులు విచారణ చేస్తున్నారు.

# గోడ కూలి కార్పెంటర్ మృతి కేసులో యజమాని, బిల్డర్ అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 24 (పీపుల్స్ న్యూస్) :**
జియాగూడ పరిధిలోని న్యూ గంగా నగర్‌లో నిర్మాణ స్థలంలో తగిన భద్రతా ప్రమాణాలు పాటించకుండా, నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరపడం వల్ల పక్కనే ఉన్న పాత గోడ కూలి, ఓ కార్పెంటర్ మృతికి కారణమైన ఘటనలో కుల్సుంపురా పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 105 (నేరపూరిత మానవ హననం) కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల ప్రకారం..... జూన్ 23న బాధితుడి సోదరుడు రోహిత్ పాశ్వాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జూన్ 22 రాత్రి దాదాపు 8:00 గంటల సమయంలో తన సోదరుడు అంగద్, అతని సహోద్యోగి దిలీప్ పాశ్వాన్‌తో కలిసి న్యూ గంగా నగర్ లేన్ గుండా నడుచుకుంటూ ఇంటికి తిరిగి వస్తున్నారు. ఆ సమయంలో అక్కడ నిర్మాణంలో ఉన్న ఒక సైట్‌కు ఆనుకుని ఉన్న పాత గోడ ఒక్కసారిగా వారిపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జియాగూడ భరత్ నగర్కు చెందిన అంగద్ (36) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోగా, దిలీప్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. పోలీసుల దర్యాప్తులో ఆస్తి యజమాని యాద వినోద్ కుమార్, బిల్డర్ దుండిగల శ్రీనివాస్ సాగర్ కలిసి జిహెచ్ఎంసి నుండి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండానే అక్కడ భారీగా తవ్వకాలు జరిపారు. నిర్మాణ స్థలం వద్ద ప్రజల రక్షణ కోసం ఏర్పాటు చేయాల్సిన బారికేడ్లు, ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డులు లేదా




ఎలాంటి కనీస రక్షణ ఏర్పాట్లు చేయలేదు.తవ్వకాలు జరుపుతున్న సమయంలో పక్కనే ఉన్న పాత గోడకు స్పష్టంగా పగుళ్లు వచ్చినట్లు గమనించినప్పటికీ, నిందితులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఆ గోడ కూలి అంగద్ ప్రాణాలు కోల్పోవడానికి కారణమైంది.సేకరించిన బలమైన సాక్ష్యాధారాల ఆధారంగా నిందితులిద్దరినీ అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## 99 రోజుల విజయాలు పుస్తక రూపంలో తీర్చిదిద్దాలి

**- డి.ఎస్. లోకేష్ కుమార్**





**పెద్దపల్లి, జూన్ 24 :**
జిల్లాలో 99 రోజుల కార్యక్రమం ద్వారా సాధించిన విజయాలు, వినూత్న కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలను ఆకర్షణీయమైన పుస్తకంగా రూపొందించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. జిల్లాలో సాధించిన విజయాలు, ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, ఇతర జిల్లాలు అనుసరించదగిన ఉత్తమ విధానాలను పొందుపరిచేలా ప్రత్యేక పుస్తకం రూపొందించాలని సూచించారు.ప్రతి శాఖ తమ లక్ష్యాలు, సాధించిన ఫలితాలు, పెండింగ్ అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజల వినతులు, పరిష్కరించిన సమస్యలు, మీడియా కథనాలను కూడా నమోదు చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, విద్య, పోషకాహారం, ధాన్యం కొనుగోలు, డిజిటల్ గవర్నెన్స్, మహిళా సాధికారత, ఉపాధి కల్పన, ఆరోగ్య శిబిరాలు తదితర రంగాల్లో జిల్లా విశేష ఫలితాలు సాధించిందన్నారు. అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ మాట్లాడుతూ, పారిశుధ్యం, నీటి కనెక్షన్ల డిజిటలైజేషన్, పెండింగ్ ఫైళ్ల పరిష్కారంలో మంచి పురోగతి సాధించామని తెలిపారు. వాటర్ హార్వెస్టింగ్ అమలులో జిల్లా రాష్ట్రంలో మూడో స్థానం సాధించిందని పేర్కొన్నారు.

## అందరి ఆదరాభిమానాలు పొందుతున్న గణేష్ స్వీట్ షాప్.

**ఘనపురం**



భూపాల్ పల్లి జిల్లా ఘనపురం మండల కేంద్రానికి చెందిన రాజ్ పురోహిత్ గణేష్ సుమారు 40 ఏళ్లుగా గణేష్ స్వీట్స్ షాప్ నిర్వహిస్తూ అందరి అభిమానం పొందుతూ వున్నారు వీరి తల్లి దండ్రులు బవర్ సింగ్ రాధ దేవి పదవ తరగతి వరకు ఇక్కడే చదివి గణేష్ స్వీట్ షాప్ పెట్టారు.షాప్ కి వచ్చే ప్రతి కస్టమర్ తో ఆప్యాయం గా మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారు.నాణ్యమైన స్వీట్స్ తో పాటు కూల్ డ్రిక్స్ ఖారా టీ ఖాఫీ ను తయారు చేసి విక్రయిస్తారు.మండలం లో టీచర్స్ సమావేశం అయిన ఎక్కడ ఎలాంటి మీటింగ్ అయినా ఒక్క ఫోన్ కొడితే చాలు చిక్కని చక్కని టీ తో ప్రత్యక్షం అయి అందరిని పేరు పేరున విష్ చేస్తూ టీ ఇస్తారు .వారి టీ తాగితే ప్రతి ఒక్కరు ఫిదా కావాల్సిందే.తన స్వీట్ షాప్ కి వచ్చిన కస్టమర్ ను గౌరవిస్తారు.సామాజిక సేవ లో ముందుంటారు.వినాయక చవితి దసరా నవరాత్రులు,హిందూ పండగల వేల ఘనపురం లో జరిగే ప్రతి కార్యక్రమము లో తమ వంతు పాత్ర పోషిస్తారు. ఘన పురం మండలం లో పనిచేసి వెళ్లిన టీచర్స్ అంటే ఎనలేని అభిమానం.గణేశ్ రాబోయే రోజుల్లో మరెంతో పేరు తెచ్చుకుని ఆ గణేశుడి కరుణ కటాక్షాలతో షాప్ బాగా నడవాలని కోరుకుందాం

# డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించడమే లక్ష్యం

**- ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 24 (పీపుల్స్ న్యూస్) :**
డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించడమే లక్ష్యమని ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని, హైదరాబాద్ ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి మార్గదర్శకత్వంలో మాసబ్ ట్యాంక్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో "సే నో టు డ్రగ్స్" పేరిట భారీ డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం, డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించడమే లక్ష్యంగా నాంపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో 200 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. సదస్సులో ప్రసంగించిన పోలీస్ అధికారులు మాదకద్రవ్యాల అలవాటు వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం ఎలా దెబ్బతింటుందో వివరించారు. డ్రగ్స్ మహమ్మారి విద్యార్థుల చదువును, ఉజ్వల భవిష్యత్తును, వారి కుటుంబాలను , సమాజాన్ని ఏ విధంగా ఛిన్నాభిన్నం చేస్తుందో సుదీర్ఘంగా వివరించారు. ఎన్‌డిపిఎస్ యాక్ట్ ప్రకారం మాదకద్రవ్యాలను కలిగి ఉండటం, సేవించడం, రవాణా చేయడం , విక్రయించడం ఎలాంటి తీవ్రమైన చట్టపరమైన నేరాల్లోకి వస్తాయో, వాటి వల్ల ఎదురయ్యే శిక్షల గురించి విద్యార్థులను చైతన్యపరిచారు. విద్యార్థులు డ్రగ్స్, పొగాకు, మద్యం , ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని అధికారులు పిలుపునిచ్చారు. తమ పరిసరాల్లో ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నా లేదా వాడుతున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ "సే నో టు డ్రగ్స్" ప్రచారానికి రాయబారులుగా మారి, తమ స్నేహితులు మరియు కుటుంబ సభ్యులలో అవగాహన కల్పించాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ముఖాముఖి లో విద్యార్థులు చురుగ్గా పాల్గొని, డ్రగ్స్ వ్యసనం, దాని నివారణోపాయాలపై అధికారులను అడిగి పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు "స్టాప్ డ్రగ్స్", "డ్రగ్స్ రహిత జీవితమే విజయానికి బాట", "అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం" వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. సమాజ శ్రేయస్సు కోసం, దేశ భవిష్యత్తు కోసం తామంతా జీవితంలో ఎప్పటికీ డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని, ఆరోగ్యకరమైన సమాజ







నిర్మాణానికి తోడ్పడతామని పాల్గొన్న వారందరూ కలిసి ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఇంతటి ఉపయోగకరమైన అవగాహన సదస్సును నిర్వహించినందుకు గాను హైదరాబాద్ సిటీ పోలీస్ యంత్రాంగానికి, ముఖ్యంగా ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి, కి , నాంపల్లి పోలీసులకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.

## అక్రమ పట్టాల గుట్టురట్టు.. 30 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం

**- అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు: కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి, జూన్ 24 :**
జిల్లాలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, భూ ఆక్రమణలు, అక్రమ పట్టాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.ముత్తారం మండలంలోని పోతారం, మైదంబండ గ్రామాల్లో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించిన పట్టాలపై నిర్వహించిన విచారణలో, పోతారం సర్వే నంబర్ 59లో 19 ఎకరాలు 1 గుంట, మైదంబండ సర్వే నంబర్ 113లో 11 ఎకరాలు 2 గుంటల భూమి ప్రభుత్వ భూమిగా నిర్ధారణ అయింది. దీంతో మొత్తం 30 ఎకరాలకు పైగా భూమిని ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకుని నోషనల్ ఖాతాలో నమోదు చేసినట్లు తెలిపారు.ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వ్యక్తులతో పాటు సహకరించిన అధికార సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, రికార్డుల వక్రీకరణ వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని, భూ అక్రమాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని హెచ్చరించారు.

# అక్రమ ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలపై చర్యలు

**- 7 ఏజెన్సీలపై కేసులు నమోదు**



**హైదరాబాద్ , క్రైమ్ బ్యూరో జూన్ 24 (పీపుల్స్ న్యూస్) :**



నిబంధనలను ఉల్లంఘిస్తూ, చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ కరీంనగర్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఏజెన్సీలపై ఇంటిలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ ఓఎస్డి ఆదేశాల మేరకు బుధవారం ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల నియంత్రణ అధికారి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ జనరల్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు, ఇంటెలిజెన్స్ అండ్ సెక్యూరిటీ వింగ్ ఓఎస్‌డీ వి.బి. కమలాసన్ రెడ్డి కరీంనగర్ పోలీసులను ప్రత్యేకంగా ఆదేశించ దంతో తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ఏడు ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలపై కేసులు నమోదు చేశారు. సదరు ఏజెన్సీలకు ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ, సంతృప్తికరమైన వివరణ అందించకపోవడంతో కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 318(4)తో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల నియంత్రణ చట్టం 2005లోని సెక్షన్ 20, 22 కింద ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఓఎస్‌డీ వి.బి. కమలాసన్ రెడ్డి తెలిపారు. పీఎస్ఎఆర్ఎ లైసెన్స్ లేకుండా ఏజెన్సీలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, నిబంధనలు ఉల్లంఘించిన నిర్వాహకులపై ఏడాది వరకు జైలు శిక్ష లేదా రూ.25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.భద్రతా సిబ్బందిని నియమించుకునే ముందు తప్పనిసరిగా పోలీస్ వెరిఫికేషన్ చేయించడంతో పాటు, వారికి కనీసం 21 రోజుల ప్రాథమిక భద్రతా శిక్షణ అందించిన తర్వాతే విధుల్లోకి తీసుకోవాలని సూచించారు. వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థల యజమానులు ప్రభుత్వం గుర్తింపు పొందిన, చెల్లుబాటు అయ్యే పీఎస్ఎఆర్ఎ లైసెన్స్ కలిగిన ఏజెన్సీల నుంచే భద్రతా సేవలను పొందాలని ఆయన సూచించారు.

గురువారం, జూన్ 25, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# మీ భర్తదే పెత్తనమా – ఇలా చేయాలంటున్న నిపుణులు!



భార్యాభర్తల్లో ఇద్దరూ సమానమే. కానీ, కొంతమంది భర్తలు తమ భార్యలపై అన్ని విషయాల్లోనూ ఆధిపత్యం ప్రదర్శిస్తుంటారు. ఇలాంటి వారిని-చాశ్రీజూష్టు ఎబంఘుఅఎ అని అంటారు. అయితే, ఇలాంటి వాళ్లతో గొడవకు దిగకుండా, అదే సమయంలో ఆత్మ గౌరవాన్ని కోల్పోకుండా సమస్యను పరిష్కరించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!నచ్చజెప్పండి : దంపతుల మధ్య ఏ గొడవ ఉన్నా కలిసి కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారమవుతుందట. ఆధిపత్యం ప్రదర్శించే భర్త విషయంలోనూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. అయితే, ఎదుటి వ్యక్తి కోపంలో ఉన్నప్పుడు ఏం చెప్పినా వారికి అర్థం కాదని చెబుతున్నారు. అందుకే, తను కాస్త ప్రశాంతంగా ఒకచోట కూర్చున్నప్పుడు వెళ్లి.. తన ప్రవర్తన వల్ల మీరు ఎంత ఇబ్బంది పడుతున్నారో విడమరిచి చెప్పాలని సూచిస్తున్నారు. మీ ఇద్దరి మధ్య జరిగే గొడవల వల్ల ఇటు మీరు, అటు పిల్లలు ఎంతలా సతమతమవుతున్నారో వాళ్లకు నచ్చజెప్పే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. అలాగే, వారు అలా ప్రవర్తించడానికి గల కారణాలేంటో కూడా ప్రేమ పూర్వకంగానే అడిగి తెలుసుకోవాలని చెబుతున్నారు. ఇలా ఇద్దరి మధ్య జరిగే సానుకూల చర్చ నెమ్మదిగానైనా మీ భాగస్వామిలో మార్పు తీసుకొచ్చే అవకాశం ఉందంటున్నారు.రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే – ముఖం అందంగా మెరిసిపోతుందట! ఆధారపడద్దు : ఆర్థిక స్వేచ్ఛ ఉన్న మహిళల కంటే.. వ్యక్తిగతంగా, ఆర్థికంగా తమపై ఆధారపడే భార్యల విషయంలోనే చాలా మంది భర్తలు ఆధిపత్యం ప్రదర్శించాలని చూస్తుంటారు. ఈ క్రమంలో తమ భార్యలను తక్కువ చేసి మాట్లాడటం, చూడటం లాంటివి చేస్తుంటారు. వాళ్ల అభిప్రాయాలను, నిర్ణయాలను ఏ మాత్రం లెక్క చేయారు. ఇలాంటి భర్తలతో వేగలేక, తాము పడుతోన్న బాధను ఎవరితో చెప్పుకోలేక లోలోపలే కుమిలిపోతుంటారు చాలా మంది. ఇలాంటప్పుడు.. మీలో ప్రతిభ ఉంటే, మిమ్మల్ని మీరు నిరూపించుకోగలరన్న నమ్మకం ఉంటే ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని నిపుణులు సూచిస్తున్నారు. మీ చదువు, ట్యాలెంట్?కి తగ్గ ఉద్యోగం వెతుక్కునే ప్రయత్నం చేయమంటున్నారు. ఇందుకు మీ భర్త అడ్డుపడినట్లయితే.. ఇద్దరి సంపాదన ఉంటే అది కుటుంబానికే మంచిదని సానుకూలంగా మాట్లాడే ప్రయత్నం చేయాలని సలహా ఇస్తున్నారు. ఇలా మీ కాళ్ల మీద మీరు నిలబడగలిగితే ఆత్మ విశ్వాసం, ఆత్మ గౌరవం రెట్టింపవుతాయని పేర్కొంటున్నారు. ఇది పరోక్షంగా అనుబంధానికి మేలు చేస్తుందని తెలియజేస్తున్నారు.ఆఖరి ప్రయత్నంగా : ఎదుటివారు తమను తక్కువ చేసి చూస్తున్నారంటే.. కోపం కట్టలు తెంచుకోవడం సహజం. అలాగని, ఎంత ప్రయత్నించినా వాళు మారట్లేదని.. మీరూ వాళ్లలాగే గట్టిగా అరవడం, గొడవకు దిగడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. ఇలా చేస్తే సమస్య పరిష్కారమవకపోగా.. మరింత జఠిలమవుతుందని చెబుతున్నారు. కాబట్టి, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోతే.. ఆఖరి ప్రయత్నంగా ఇద్దరూ కలిసి మానసిక నిపుణుల దగ్గరికి కౌన్సెలింగ్?కి వెళ్లాలని సూచిస్తున్నారు. తద్వారా, మీ భర్త ప్రవర్తనకు గల కారణాలేంటో తెలుసుకొని, వాళ్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇవ్వడం, ఇద్దరితో మరోసారి మాట్లాడడం వంటివి చేస్తారట. దీనివల్ల కొంత వరకు ఫలితం ఉండచ్చని చెబుతున్నారు.

# వేంకటేశుని నామస్మరణతో 32 వేల సంకీర్తనల- భక్తి సాగరంలో అమృతధారగా అన్నమయ్య జీవితం



బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే!' అంట ఈ చరాచర సృష్టి మొత్తం వ్యాపించి ఉన్నది శ్రీనివాసుడే అని భావించి తన కీర్తనలతో కొండలలో నెలకొన్న కోనేటిరాయుని స్వరాభిషేకం చేసిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుని జయంతి సందర్భంగా ఆ మహనీయుని జీవిత విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.జననంఎందరో మహనీయులు జన్మించిన వైశాఖమాసంలోనే శ్రీ అన్నమాచార్యులు కూడా జన్మించాడు. అన్నమయ్య మే 9, 1408 వ సంవత్సరంలో కడప జిల్లా మండలంలోని తాళ్లపాకలో జన్మించారు.

**అదృశ్య తేజస్సు ప్రసాదించిన దివ్య ఖడ్గం**

శ్రీనివాసుని భక్తులైన నారాయణసూరి, లక్కమాంబ దంపతులకు సంతానం లేకపోవడంతో తీవ్ర వ్యధకు గురయ్యారు. ఈ పుణ్య దంపతులు సంతానం కోసం చేయని వ్రతం లేదు. తమకు సంతానం ప్రసాదించమని ఆ దంపతులు వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమల చేరుకొని స్వామి మందిరంలోకి ప్రవేశించారు. గరుడ స్థంభం వద్ద సాష్టాంగపడి మ్రొక్కారు. ఆ సమయంలో వాళ్లకు ఏదో మైకం కమ్మినట్లైంది. కళ్లు మిరుమిట్లు గొలిపే ఒక తేజస్సు కనిపించి ధగధగ మెరిసే ఖడ్గాన్ని వాళ్ల చేతుల్లో పెట్టి అదృశ్యమైంది. ఆ విధంగా వేంకటేశ్వరస్వామి తన నిజ ఖడ్గమైన నందకాన్ని ఆ పుణ్య దంపతులకు ప్రసాదించాడు. వాళ్లు పరమానందంతో వేంకటపతిని దర్శించి, సంతోషంతో తాళ్లపాకకు తిరిగి వచ్చారు.

**అన్నమయ్య జననం**

కొంతకాలానికి లక్కమాంబ గర్భవతి అయింది. వైశాఖ మాసం పౌర్ణమి రోజు విశాఖ నక్షత్రంలో ఆ పుణ్య దంపతులకు అన్నమయ్య జన్మించాడు. ఆ దంపతుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. బాల్యంలో అన్నమయ్య మాటిమాటికీ వెంకన్న పేరు చెబితేనే ఉగ్గుపాలు త్రాగేవాడు. వేంకటపతికి మొక్కమని చెబితేనే మొక్కేవాడు. వేంకటపతి మీద జోల పాడితే నిద్ర పోయేవాడు.

**తిరుమల పయనం**

ఊరికే పాటలు పాడుతూ ఉంటే జీవనం ఎలా సాగుతుందని పెద్దలు మందలించిన మీదట పశువుల కోసం గడ్డి కోయడానికి అడవికి వెళ్లిన అన్నమయ్య జీవితం ఆ రోజు నుంచి గొప్ప మలుపు తిరిగింది. వేంకటనాథుని దర్శనం కోసం తిరుమల వెళ్తున్న యాత్రికుల గుంపుతో కలిసి తిరుమల చేరుకున్నాడు.

**శ్రీవారి దివ్య దర్శనం**

బంగారు వాకిలి చెంతకు చేరి, దివ్య పాదాలతో, కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

**వివాహం**కటివరద హస్తాలతో సకలాభరణ భూషితుడైన దివ్యమంగళ శ్రీమూర్తిని దర్శించుకొన్నాడు. తీర్థ ప్రసాదాలను స్వీకరించి, శఠగోపంతో ఆశీర్వచనం పొంది, ఆ రాత్రి ఒక మండపంలో విశ్రమించాడు. తరువాత అన్నమయ్య కొండపై కుమార ధార, ఆకాశ గంగ, పాప వినాశం వంటి తీర్థాలను దర్శించి, కొండపైనే స్వామిని కీర్తిస్తూ ఉండిపోయాడు. అతని కీర్తనలు విని అర్చకులు అతనిని ఆదరించసాగారు.

అన్నమయ్య తిరుమలలో ఉన్నాడని తెలిసి అతని తల్లిదండ్రులు ఇంటికి రమ్మని బ్రతిమాలి తిరిగి తీసుకు వెళ్లారు. తిమ్మక్క, అక్కమ్మ అనే ఇద్దరు కన్యలను వివాహం చేసుకున్నాడు. తిరిగి తన భార్యలతో కలిసి శ్రీనివాసుని దర్శించినప్పుడు శ్రీవారికి రోజుకొక సంకీర్తన వినిపించాలని నిర్ణయించుకుంటాడు. అప్పటి నుంచి అన్నమయ్య శ్రీవారి మీద పుంఖానుపుంఖాలుగా కీర్తనలు రచించగా, అతని శిష్యులు వాటిని గానం చేస్తూ తాళపత్రాలకు ఎక్కించసాగారు.

**రాజాశ్రయం**

కొంతకాలం అన్నమయ్య సాళ్వ నరసింగరాయలు ఆస్థానంలో రాజును ఆశ్రయించి ఉన్నాడు. కానీ రాజాశ్రయం తనకు సరైనది కాదని తలచిన అన్నమయ్య తిరుమల చేరాడు. తన శేషజీవితాన్ని స్వామి సన్నిధిలో నిత్యారాధనలో, సంకీర్తనా దీక్షలో గడిపాడు. ఈ దశలో బహుశా ఆధ్యాత్మిక సంకీర్తనలు అధికంగా రచించాడు.

**వేంకటేశ్వరునితో ఐక్యం**

95 సంవత్సరాలు జీవించి, వేంకటేశుని సేవలో తన జీవితాన్ని చరితార్థం చేసుకున్న అన్నమయ్య ఫాల్గుణ బహుళ ద్వాదశి నాడు 1503 ఫిబ్రవరి 23 రోజున శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో స్వామిలో ఐక్యమయ్యాడు. ఆ కాలంలో రాగిరేకుల మీద రాసిన తిథుల కారణంగా అన్నమయ్య జనన, మరణ విశేషాలు లోకానికి తెలుస్తున్నాయి. నేటికీ ఏడుకొండలవాడు అన్నమయ్య వంశస్థులు పాడే సుప్రభాతంతో మేల్కొంటాడు. లాలిపాట తో నిద్రపోతాడు. భక్తి మార్గంలో పయనిస్తూ దాదాపు 32 వేల సంకీర్తనలతో శ్రీనివాసునికి స్వరాభిషేకం చేసిన అన్నమయ్య జయంతి ఉత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఘనంగా నిర్వహిస్తారు. ఆ మహనీయుని జన్మదినం రోజు అన్నమయ్య చూపిన భక్తి మార్గంలో నడవడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి. ఓం నమో వేంకటేశాయ!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# అనుగుణంగా ఉంటూనే, అభివృద్ధి చెందుతున్న మోటార్‌స్పోర్ట్ ఫార్మాట్‌లను ప్రోత్సహిస్తుంది.



భారత్?లో ఆఫ్-రోడ్ రేసింగ్?పై 'హోండా' ఫోకస్- కొత్త బైక్‌లు విడుదలయ్యే అవకాశం! ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ ఒ స్కూటర్ ఇండియా (ఎమీ×), భారతదేశం కోసం తన మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో కీలక మార్పును ప్రకటించింది. దీని ప్రకారం, కంపెనీ ఇకపై ఆఫ్-రోడ్ రేసింగ్‌పై మరింత దృష్టి పెట్టనుంది. తమ దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ర్యాలీయింగ్, మోటోక్రాస్, ఎండ్యూరెన్స్ రేసింగ్ రంగాలలో హోండాకు ఉన్న ప్రపంచవ్యాప్త ప్రావీణ్యానికి భారతదేశంలో ఆఫ్-రోడ్ రేసింగ్ ప్రజాదరణ పెరుగుతోందని ఎమీ× భావిస్తోంది, ఎందుకంటే ఇది అపారమైన వినోదాన్ని అందించడంతో పాటు విస్తృత ప్రేక్షకులకు సులభంగా అందుబాటులో ఉంటుంది. మోటార్‌స్పోర్ట్‌పై ప్రజల ఆసక్తి ర్యాలీలు, సూపర్‌క్రాస్, డర్ట్-బేస్డ్ ఫార్మాట్‌ల వైపు ఎక్కువగా మళ్లుతోందని కంపెనీ గమనించింది. తత్ఫలితంగా, తమ రేసింగ్ కార్యక్రమం ఈ మారుతున్న ధోరణిని ప్రతిబింబించేలా చూసుకోవాలని కంపెనీ కోరుకుంటోంది.ఈ మార్పులో భాగంగా, హోండా మోటార్‌సైకిల్ ఆఫ్-రోడ్ విభాగంలో తన ఉనికిని విస్తరిస్తూ, సర్క్యూట్ రేసింగ్ కార్యకలాపాలలో తన ప్రమేయాన్ని క్రమంగా తగ్గించుకుంటుంది. భారత్, విదేశాలలో వేగంగా ప్రజాదరణ పొందుతున్న ఫార్మాట్‌లలో పాల్గొనేందుకు రైడర్లకు మరిన్ని గొప్ప అవకాశాలను కల్పించే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ పేర్కొంది.సుదీర్ఘ రేసింగ్ ప్రస్థానం: గత రెండు దశాబ్దాలుగా భారతదేశపు రేసింగ్ రంగంలో హోండా మోటార్‌సైకిల్ ఒక అంతర్భాగంగా కొనసాగుతోంది. ఈ సంస్థ 2008లో 'ఎశీఅఝ వాఅవ మీఘఎవ ఝఎవ'ను ప్రారంభించింది. అప్పటి నుంచి, 'ఇండియన్ నేషనల్ మోటార్?సైకిల్ రేసింగ్ ఛాంపియన్?షిప్' () వంటి పోటీలలో ఇది క్రమం తప్పకుండా పాల్గొంటోంది.

అంతేకాకుండా, కంపెనీ రైడర్ శిక్షణలో కూడా ఇన్వెస్ట్ చేస్తోంది. దీనిలో భాగంగా చీఖీ250= వీశీశీ3-ఒజూపంపిస్తోంది. ఆఫ్-రోడ్ రైడింగ్‌పై తిరిగి దృష్టి సారించడంతో మోటోక్రాస్, ర్యాలీ రేసింగ్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫార్మాట్లలో రైడర్ల కోసం మరిన్ని ప్రవేశ మార్గాలను సృష్టించాలని కంపెనీ ఇప్పుడు లక్ష్యంగా పెట్టుకుంది.

మోటార్‌సైకిళ్లకు ప్రయోజనాలు: మోటార్‌స్పోర్ట్ వ్యూహంలో ఈ మార్పు భవిష్యత్ ఉత్పత్తులపై కూడా ప్రభావం చూపవచ్చు. హోండా మోటార్‌సైకిల్ ఇండియా మెరుగైన అడ్వెంచర్, ఆఫ్-రోడ్ సామర్థ్యాలు కలిగిన మరిన్ని మోటార్‌సైకిళ్లను తన ఉత్పత్తి శ్రేణిలో చేర్చాలని యోచిస్తోంది. విభిన్న భూభాగాలపై రైడింగ్ పట్ల వినియోగదారుల ఆసక్తి క్రమంగా పెరుగుతోంది, ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ సన్నద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది.

# చదువుల్లో అద్భుతంగా రాణించాలా? పరిహారాలు చేసుకోండిలా!





నవగ్రహాలలో గురు గ్రహానికి మంచి స్థానముంది. విద్యార్థులు చదువులో చురుగ్గా ఉండాలన్నా, పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నా గురువు అనుగ్రహం ఎంతో ముఖ్యం. గురువు అనుగ్రహం లేకుంటే మందబుద్ధిగా ఉండడం, పరీక్షల్లో తరచుగా వైఫల్యం చెందడం వంటివి జరుగుతుంటాయి. విద్యార్థులు చదువులో ఉన్నత స్థితికి చేరుకోవడానికి గురువు బోధనలు పాటించడం ఎంత ముఖ్యమో నవగ్రహాలలో గురువు అనుగ్రహం కూడా అంతే అవసరం. ఈ కథనంలో విద్యార్థులు గురువు అనుగ్రహం కోసం పాటించాల్సిన పరిహారాలు గురించి తెలుసుకుందాం.

**గురువారం పరిహారం!**

పిల్లల బంగారు భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం పిల్లలతో తరచుగా గణపతి, సరస్వతి పూజ సూర్యనమస్కారం, హయగ్రీవ స్తోత్రాలు చేయిస్తుండాలి. విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు, వారు క్రమశిక్షణతో మంచి అలవాట్లు, ఆలోచనలతో కూడిన విద్యార్జన సాధన కోసం శివ స్వరూపమైన దక్షిణామూర్తిని ఆరాధించాలి. ఇది మాత్రమే కాకుండా గురు గ్రహ అనుకూలత కోసం శాస్త్రంలో సూచించిన మరికొన్ని పరిహారాలు కూడా తెలుసుకుందాం.

**దక్షిణామూర్తి ఆరాధన**

గురు గ్రహ అనుకూలత కోసం గురువారం రోజు శివాలయంలో ప్రతిష్ఠించి ఉన్న దక్షిణామూర్తి ఎదురుగా పసుపు రంగు వస్త్రం పైన బియ్యం పిండితో తయారు చేసిన రెండు చిన్న ప్రమిదలు పెట్టి, ఒక్కో ప్రమిదలో రెండేసి వత్తులు వేసి, నేతి దీపాలు పెట్టాలి. దీపాలను కుంకుమతో అలంకరించాలి. పిదప భక్తి శ్రద్ధలతో దక్షిణామూర్తి స్తోత్రం పారాయణ చేయాలి. నానబెట్టిన పచ్చి శనగలు దండగా కూర్చి, ఆ మాలను దక్షిణామూర్తికి వేయాలి. ఇలా 9 గురువారాలు చేస్తే కోరుకున్న చోట చదువుకునే అవకాశాలతో పాటు విదేశాలలో విద్యార్జనకు ఉన్న ఆటంకాలు కూడా తొలగుతాయి.

**కొబ్బరి చిప్పలో దీపారాధన**

దత్తాత్రేయ స్వామి ఆలయంలో కొబ్బరికాయ కొట్టి రెండు చిప్పల్లో కొబ్బరి నూనె పోసి వత్తులు వేసి దీపారాధన చేయాలి. ఈ పరిహారం కూడా 9 గురువారాలు పాటించాలి. ఇలా చేయడం వల్ల విద్యార్థుల్లో తెలివితేటలు పెరిగి చదువులో చురుగ్గా ఉంటారు.

**గోపూజ**

గురువారానికి లక్ష్మీవారమని కూడా పేరుంది. గురువారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుయివారం శ్రీ మహాలక్ష్మి స్వరూపమైన గోవును పసుపు కుంకుమలతో పూజించి, నానబెట్టిన శనగలు తినిపించడం వల్ల ఉన్నత విద్యావకాశాలు మెరుగు పడతాయి. చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాన్వేషణలో ఉన్నవారికి మంచి ఉద్యోగం లభిస్తుంది. అలాగే గోమాతకు గురువారం రోజు చపాతీలు తినిపించడం వలన ఆకస్మిక గండాలు తొలగుతాయి. గురువారం గోమాతకు గ్రాసం తినిపిస్తే లక్ష్మీ కటాక్షం కలుగుతుంది.

బలహీనంగా భకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని ద

**దత్త పారాయణ**

దత్తాత్రేయ స్వామి జీవిత చరిత్ర అయిన గురు చరిత్ర ప్రతి గురువారం పారాయణ చేయడం వల్ల గురుగ్రహ అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తొలగి పోతాయి.

**గురు క్షేత్రాల దర్శనం**

జాతకంలో గురు గ్రహం బలహీనంగా ఉన్నప్పుడు ప్రసిద్ధ గురు క్షేత్రాలను సందర్శించడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. మన దేశంలో రాజస్థాన్ రాష్ట్రంలోని జైపుర్‌లోని బృహస్పతి ధామ్ ప్రసిద్ధ గురు క్షేత్రం. అలాగే కుంభకోణంలో గురుస్థానం ప్రత్యేకమైన గురు క్షేత్రం. అలాగే వారణాసిలోని దశాశ్వమేధ ఘాట్ వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బృహస్పతి మహాదేవ్ మందిర్ కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఉత్తరాఖండ్ రాష్ట్రం నైనిటాల్ జిల్లా సమీపంలో సముద్ర మట్టానికి సుమారు 8000 అడుగుల ఎత్తులో ఉన్న దేవ గురు పర్వతంపై వెలసిన బృహస్పతి ఆలయం కూడా ప్రసిద్ధ గురు క్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇవి కాకుండా ప్రముఖ దత్త క్షేత్రమైన గాణగాపూర్, కురుపురం, శిర్డీ సాయినాథుని ఆలయం కూడా ప్రసిద్ధి చెందిన గురు క్షేత్రాలు. ఈ ఆలయాలను దర్శించడం వల్ల గురు గ్రహ దోషాలు తొలగి సకల శుభాలు చేకూరుతాయి.

**పిల్లలు మాట వినడం లేదా!**

ఒకవేళ పిల్లలు ఇలాంటి పూజలు చేయడానికి ఇష్టపడని సందర్భాలలో పిల్లల తరపున వారి తల్లిదండ్రులు ఈ పూజలు చేయడానికి శాస్త్రం అనుమతిస్తుంది. కాబట్టి పిల్లలే పూజలు చేయాలని అనుకోకుండా వారి తరపున పెద్దలు కూడా ఈ పూజలు చేయడం వల్ల ఉత్తమ ఫలితాలు పొందవచ్చు.

విద్యార్థులకు చదువులో ఆటంకాలు తొలగించి వృత్తి పరమైన పురోగతి అందించే ఈ గురువారం పరిహారాలు పాటించడం వల్ల విద్యాపరమైన అభివృద్ధితో పాటు సకల శుభాలు పొందవచ్చు.

**ఓం శ్రీ గురుభ్యోనమః!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి.వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# రెవెన్యూ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలి

**- రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్.**

**- భూ భారతి, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు.**

**- మీ సేవ ధ్రువపత్రాలను 30 రోజుల్లోగా జారీ చేయాలి.**

**- సాదా బైనామా దరఖాస్తులను జూలై 10 నాటికి పరిష్కరించాలి.**



**పెద్దపల్లి, జూన్ 24:**రెవెన్యూ సంబంధిత దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవా రం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కొప్పుల వెంకట్ రెడ్డితో కలిసి రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరి ంచాలని సూచించారు. భూ భారతి, ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. కులం, ఆదాయం, నివాసం తదితర మీ సేవ ధ్రువపత్రాలను తప్పనిసరిగా 30 రోజులలోపు జారీ చేయాలని, ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచరాదని స్పష్టం చేశారు. 60 రోజులకుపైగా పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి జూలై 10వ తేదీలోగా అన్ని అర్హ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేకంగా రెవెన్యూ అధికారులు సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాధాబైనామ దరఖాస్తులన్నింటినీ జూలై 5వ తేదీలోగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి, భూ భారతి, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని, పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణతో క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అం దించే సేవల్లో నాణ్యత, పారదర్శకత పాటించాలని పేర్కొ న్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, జి ల్లాలోని తహసీల్దార్లు, సంబంధితశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం



**మంథని, జూన్ 24:**పెద్దపెల్లి జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల / కళాశాలలో ఖాళీగా ఉన్నటువంటి 15 ఉద్యోగాలకు పార్ట్ టైం ప్రాతిపదికన దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సమన్వయ అధికారి ఉటూరి శ్రీనాథ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా గురుకుల పాఠశాల/ కళాశాలలో పనిచేయడానికి మహిళ అభ్యర్థులు మాత్రమే అర్హులు అని పేర్కొన్నారు. మొత్తం జిల్లాలోని ఆరు గురుకుల పాఠశాల/కళాశాలలో ఖాళీల వివరాలు ఆయన వివరించారు. పురుష అభ్యర్థులకు జూనియర్ లెక్చరర్ మ్యాథమెటిక్స్ ఒక్క పోస్టు, జూనియర్ లెక్చరర్ ఫిజిక్స్ ఒక్క పోస్టు, పీజీటీ ఫిజికల్ సైన్స్ ఒక్క పోస్టు, టీజీటీ ఇంగ్లీష్ ఒక్క పోస్టు, టీజీటీ సోషల్ ఒక్క పోస్టు, ఆర్ట్ టీచర్ ఒక్క పోస్టు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. మహిళ అభ్యర్థులకు జూనియర్ తెలుగు లెక్చరర్ పోస్టులు రెండు, జూనియర్ లెక్చరర్ మ్యాథమెటిక్స్ పోస్ట్ ఒకటి, జూనియర్ లెక్చరర్ బొటని పోస్ట్ ఒకటి, జూనియర్ లెక్చరర్ జువాలజీ పోస్ట్ ఒకటి, జూనియర్ లెక్చరర్ ఎకనామిక్స్ ఒకటి, పిజిటి ఇంగ్లీష్ ఒక పోస్టు, టీజీటీ మ్యాథ్స్ ఒక పోస్టు, మ్యూజిక్ టీచర్ ఒక పోస్టు ఖాళీగా ఉన్నట్లు డిసిఓ శ్రీనాథ్ తెలిపారు. జూనియర్ లెక్చరర్, పిజిటి ఉద్యోగాలకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి 50% మార్కులతో సంబంధిత సంబంధిత సబ్జెక్టులో పీజీ డిగ్రీ తో పాటు బీఈడీ ఉండాలని తెలిపారు. టీజీటీ పోస్టులకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి 50% మార్కులతో సంబంధిత డిగ్రీ తో పాటు బీఈడీ అర్హత ఉండాలని తెలిపారు. ఆర్ట్ ఉద్యోగానికి బిఎఫ్ఏ, లేదా టిసిసి అర్హత అని, మ్యూజిక్ టీచర్ పోస్టుకు ఏదైనా డిగ్రీతో క్లాసికల్ మ్యూజిక్ లో డిప్లమా కలిగి ఉండాలని వివరించారు. బోధన పట్ల ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు ఈ నెల 29 న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల బాలికలు (గర్రెపెల్లి)లో తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లతో పాటు ఒక్క సెట్ జిరాక్స్ తీసుకువచ్చి దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు అనంతరం సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని తెలిపారు. సర్టిఫికెట్ల పరిశీలన తర్వాత అభ్యర్థులకు డెమో నిర్వహించి, మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారని సూచించారు. జూనియర్ లెక్చరర్ కు వేతనం 23,400, పిజిటి/ టీజీటీ ఉద్యోగాలకు వేతనం 18,200, స్పెషల్ టీచర్లు (ఆర్ట్/ మ్యూజిక్) వేతనం 14,170 ఉంటుందని తెలిపారు. పైన పేర్కొన్న ఖాళీలలో మార్పులు చేర్పులు ఉండవచ్చని, మార్పులు సెలక్షన్ కమిటీ నిర్ణయాలకు లోబడి ఉంటుందని ఆయన సూచించారు.

# భద్రతతోనే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలి

**- రామగుండం--2లో త్రైపాక్షిక భద్రతా సమీక్ష సమావేశం.**

**- 'జీరో హార్మ్' లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపు.**

**- గనుల్లో శాస్త్రీయ భద్రతా అధ్యయనాలపై దృష్టి**




**పెద్దపల్లి, జూన్ 24:**రామగుండం ఏరియా--2లో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఆధ్వర్యంలో 21వ త్రైపాక్షిక భద్రతా సమీక్ష సమావేశం నిర్వహించారు. గనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో పాల్గొన్న అధికారులు సూచించారు. సమావేశంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ మాట్లాడుతూ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ఉత్పత్తి పెంపుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. యంత్రాల పని గంటలను సమర్థవంతంగా పెంచి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని సూచించారు. ప్రతి గనిలో శాస్త్రీయ భద్రతా అధ్యయనాలు నిర్వహించి ఉద్యోగుల్లో భద్రతా అవగాహన పెంపొందించాలని అన్నారు. 2026--27 సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను 'జీరో హార్మ్' లక్ష్యంతో సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఉత్పత్తి, భద్రత రెండింటినీ సమన్వయం చేయాలని సూచించారు. డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) సాగేష్ కుమార్ ఎం.ఆర్. నేతృత్వంలోని డీజీఎంఎస్ బృందం గత సమావేశంలో చేసిన సూచనల అమలు తీరును సమీక్షించింది. ప్రమాదాల నివారణ చర్యలు, యంత్రాల భద్రత, విద్యుత్ భద్రత, కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. రామగుండం--2 జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య మాట్లాడుతూ ప్రమాద రహిత ఉత్పత్తి కోసం నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగులు, కార్మికుల్లో భద్రతా సంస్కృతి పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ముందస్తు భద్రతా చర్యల వల్ల ప్రమాదాల అవకాశాలు గణనీయంగా తగ్గుతున్నాయని పేర్కొన్నారు. సమావేశంలో డీజీఎంఎస్ డిప్యూటీ డైరెక్టర్లు అనిల్ టొప్పో, కౌశిక్ సేన్‌గుప్తా, దీపక్ కుమార్ ప్రభాకర్, కోమల్ చౌదరి, కార్పొరేట్ జీఎం (సేఫ్టీ) కె. సాయిబాబు, ఆర్జీ రీజియన్ జీఎం (సేఫ్టీ) ఎం. మల్లయ్య, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి జి. సాంబశివరావు, సీఎంవోఏఐ ప్రధాన కార్యదర్శి పి. నరసింహులు తదితర అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 10 ఏళ్ల లోపు పిల్లల్లో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంచే 4 సోషల్ స్కిల్స్, బిడియం పోయి నలుగురిలో ఇట్టే కలిసిపోతారు



పిల్లల పెంపకం సవాల్‌తో కూడుకుంది. తల్లిదండ్రులు పిల్లలు బాగుండాలని ఎంతో తాపత్రయపడుతుంటారు. పిల్లలు అందరితో త్వరగా కలవలేకపోతున్నారని లేదా గ్రూప్‌లో మాట్లాడటం లేదని చాలామంది తల్లిదండ్రులు కంగారుపడతారు. పిల్లలు నలుగురిలో కలవడానికి ఇబ్బంది పడితే వారికి కొన్ని సోషల్ స్కిల్స్ నేర్పించాలి.

సోషల్ స్కిల్స్ అంటే సామాజిక నైపుణ్యాలు అనేవి పిల్లలకు పుట్టుకతోనే ఏం వచ్చేయవు. పెరిగే వాతావరణం, ఇతరులతో మాట్లాడే విధఆనం, పెద్దల్ని ఫాలో అవ్వడం ద్వారా వీటిని నేర్చుకుంటారు. పిల్లలు చదవడం, రాయడం ఎలా నేర్చుకుంటారో అలాగే ఇతరులతో మాట్లాడటం, రిలేషన్స్ ఏర్పరచుకోవడం, ఇతరుల్ని అర్థం చేసుకోవడం కూడా నేర్చుకోవాలి. ముఖ్యంగా 10 ఏళ్ల వయసు వచ్చేసరికి ఈ సోషల్ స్కిల్స్ చాలా కీలకం. ఎందుకంటే ఈ వయసులో పిల్లలు నలుగురిలో కలవడానికి ఇబ్బంది పడితే అది వారి కాన్ఫిడెన్స్‌ను దెబ్బతీస్తుంది. 10 ఏళ్ల లోపు పిల్లలు తప్పకుండా నేర్చుకోవాల్సిన సోషల్ స్కిల్స్ ఏంటో ఇప్పుడు చుద్దాం.మిగతా పిల్లలు ఏ ఆటలు ఆడుకుంటున్నారు? దేని గురించి ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు? అనేది గమనించమని చెప్పాలి. నేరుగా వెళ్లి నేను కూడా మీతో కలిసి ఆడనా అని అడిగే బదులు.. అక్కడ జరుగుతున్న ఆటన చూస్తూ " మీరు ఆడే ఆట చాలా బాగుంది, నేను కూడా మీతో జాయిన్ అవ్వొచ్చా" అని అడగడం నేర్పించాలి.పిల్లలు చిన్న చిన్న గొడవల్ని కూడా చాలా పెద్దవిగా ఊహించుకుంటారు. ఆటలు ఆడేటప్పుడు వచ్చే చిన్న అభిప్రాయభేధం వల్ల తమ స్నేహం ముగిసిపోయిందని ఫీల్ అవుతారు. అందుకే ఇద్దరి అభిప్రాయాలు వేరుగా ఉన్నంత మాత్రాన స్నేహం విడిపోదని పిల్లలకు నేర్పించాలి. ఇద్దరు వ్యక్తులకు వేర్వేరు ఇష్టాలు ఉండటం సహజం అనే విషయాన్ని చిన్నతనం నుంచే వారికి అర్థమయ్యేలా చెప్పాలి.గమనిక: దీని అర్థం పిల్లల్ని గొడవలకు దూరంగా పారిపోమని చెప్పడం కాదు. ముఖ్యంగా టీనేజర్లకు, గొడవ పడకుండానే మనకు నచ్చని విషయాన్ని గౌరవప్రదంగా ఎలా చెప్పాలో నేర్పించడం.పెద్దవారికే ఒక్కోసారి ఇది కష్టంగా ఉంటుంది, కానీ అవతలి వారి శారీరక హావభావాల్ని (బాడీ లాంగ్వేజ్), చిన్న చిన్న సైగలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అవతలి వ్యక్తికి ఆసక్తి లేకపోయినా ఒకే పనిగా మాట్లాడుతూ పోయే పిల్లవాడికి అక్కడ ఏం జరుగుతుందో తెలియదు. అందుకే అవతలి వారు మాటిమాటికీ పక్కకు చూడటం, మొహం తిప్పేసుకోవడం, చిన్న సమాధానాలు ఇవ్వడం లేదా అసౌకర్యంగా ఫీల్ అవ్వడం వంటి వాటిని గమనించడం పిల్లలకు నేర్పించాలి.ఇది కచ్చితంగా నేర్పించాల్సిన సోషల్ స్కిల్. కొన్నిసార్లు పిల్లలకు తాము ఏం ఫీల్ అవుతున్నారో తెలుస్తుంది, కానీ దాని మాటల్లో చెప్పలేరు. ఇంట్లోనే చిన్న చిన్న వాక్యాల్ని ప్రాక్టీస్ చేయించడం ద్వారా ఇలాంటి కష్టమైన పరిస్థితుల్ని వారు సులువుగా దాటగలరు.

తమ భావాల్ని వ్యక్తపరచడం తెలిస్తే పిల్లలు ఇబ్బందికరమైన పరిస్థితుల నుంచి బయటపడొచ్చు. ఉదాహరణకు: ఎవరైనా ఏదైనా పని చేయమని ఒత్తిడి తెస్తుంటే.. వారు నిర్మొహమాటంగా నాకు ఇది చేయడం ఇష్టం లేదు అని గట్టిగా చెప్పగలగాలి. ఇటువంటి చిన్న, స్పష్టమైన సమాధానాలు పిల్లలు నిస్సహాయులుగా మిగిలిపోకుండా, ధైర్యంగా ఉండేలా చేస్తాయి.పిల్లలకు సోషల్ స్కిల్స్ ఎందుకు ముఖ్యం?పిల్లలకు సోషల్ స్కిల్స్ ఎందుకు ముఖ్యం?సామాజిక నైపుణ్యాలు అంటే కేవలం కొత్త స్నేహితుల్ని చేసుకోవడం మాత్రమే కాదు. ఇవి పిల్లలు మాట్లాడే విధానాన్ని, రోజువారీ సమస్యల్ని పరిష్కరించుకునే పద్ధతిని, భావోద్వేగాల్ని నియంత్రించుకోవడాన్ని, చుట్టూ ఉన్న వారిని అర్థం చేసుకునే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయి.

# గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్ తగ్గేందుకు ఇంటి చిట్కాలు



నేటి ఉరుకుల పరుగుల జీవనంలో చాలా మంది యాసిడ్ రిఫ్లక్స్ సమస్య కారణంగా ఇబ్బంది పడుతుంటారు. కడుపులోని యాసిడ్, ఆహారం అన్నవాహికలోకి తిరిగి వస్తుంది. దీంతో ఛాతీ మంట సమస్య ఇబ్బంది పెడుతుంది. అంతే కాకుండా ఆహారం మింగడానికి, జీర్ణక్రియ సవ్యంగా జరగడానికి ఇబ్బంది పడాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కొన్ని సహజ చిట్కాలు యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట లక్షణాలను తగ్గించడానికి సహాయపడతాయి. అవేంటో ఈ స్టోరీలో వివరంగా చూద్దాం..

చాలామందికి ఆహారం విషయంలో క్రమశిక్షణ పాటించరు. నచ్చింది తింటారు, ఇష్టమొచ్చిన సమయంలో ఆహారం తీసుకుంటారు. బిజీ లైఫ్ స్టైల్, పార్టీ కల్చర్‌తో స్పైసీ ఫుడ్స్, స్వీట్స్, జంక్ ఫుడ్ ఇష్టమొచ్చినట్లు తింటున్నారు. దీని కారణంగా జీర్ణవ్యవస్థ సమస్యలు ఎక్కువయ్యాయి. వీటిలో యాసిడ్ రిఫ్లక్స్ ఒకటి.

ఈ సమస్యతో చాలా మంది ఇబ్బంది పడుతూ ఉంటారు. యాసిడ్ రిఫ్లక్స్ అంటే అన్నవాహిక చివర్లో ఉండే కండరాల గోడలు అంటే లోయర్ ఇసోఫేగల్ స్పింక్టర్ (రాజూూ) సరిగా మూసుకుపోనప్పుడు, బలహీనపడినప్పుడు కడుపులోని యాసిడ్, ఫుడ్ అన్నవాహికలోకి తిరిగి వస్తాయి. దీనిని గ్యాస్ట్రోఎసోఫేజియల్ రిఫ్లక్స్ డిసీజ్ (+జు=ణ) అని కూడా పిలుస్తారు.

యాసిడ్ రిఫ్లక్స్‌తో బాధపడేవారు సాధారణంగా వారానికి రెండు లేదా అంతకంటే ఎక్కువ రోజులు నిరంతర ఛాతీలో మంటతో బాధపడతారు. అయితే ఈ యాసిడ్ రిఫ్లక్స్‌ను కొన్ని ఇంటి చిట్కాలతో నియంత్రించవచ్చని చీవీ అధ్యయనం పేర్కొంది. ఈ నేపథ్యంలో యాసిడ్ రిఫ్లక్స్ లక్షణాలు, దీనిని తగ్గించే హోం రెమిడీస్‌ను ఈ స్టోరీలో తెలుసుకుందాం..

కడపులోని యాసిడ్ అన్నవాహిక పొరపైకి చిమ్మడం వల్ల ఛాతీ, గొంతు మధ్యలో మంటగా ఉంటుంది. యాసిడ్ రిఫ్లక్స్‌ను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర సమస్యగా మారుతుంది. కడుపులోని యాసిడ్ తిరిగి ప్రవహించడం వల్ల సున్నితమైన అన్నవాహిక పొర క్షీణించిపోతుంది.దీంతో ఆహారం మింగడం కష్టం అవుతుంది. +జు=ణ వల్ల అన్నవాహిక క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. అయితే కొన్ని ఇంటి చిట్కాలతో ఈ యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను అదుపులో ఉంచుకోవచ్చని హార్వర్డ్ హెల్త్ పబ్లిషింగ్ అధ్యయనం పేర్కొంది.

కొంతమందికి యాసిడ్ రిఫ్లక్స్ ఉన్నా ఛాతీలో మంట వంటి లక్షణాలు కనిపించవు. ఛాతీ నొప్పి, గురక, గొంతు బొంగురుగా ఉండటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, నోరు చేదుగా అనిపించడం, పొడి దగ్గు, నిద్రకు అంతరాయం, గొంతు టైట్‌గా ఉండటం, నోటి దుర్వాసన వంటి లక్షణాలు ఉంటాయి.

ఇంట్లోనే యాసిడ్ రిఫ్లక్స్ లక్షణాలను తగ్గించడానికి ఆపిల్ సైడర్ వెనిగర్ అద్భుతంగా సహాయపడుతుంది. యాసిడ్ రిఫ్లక్స్ సమస్యను తగ్గించడానికి ఆపిల్ సైడర్ వెనిగర్ వంటి ఎసిడిక్ పదార్థం తీసుకోవడం మీకు వింతగానే అనిపించొచ్చు. కానీ యాసిడ్స్‌లో మంచివి, చెడ్డవి ఉంటాయి. అర గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ ఆపిల్ సైడర్ వెనిగర్ వేసి మిక్స్ చేయండి. రాత్రి భోజనం చేసేటప్పుడు ఈ గ్లాసు నీటిని తీసుకోండి. ఇది మీ సమస్యను తగ్గిస్తుంది.

అల్లంమన భారతీయ వంటల్లో అల్లం ఎక్కువగానే వాడుతుంటాం. అల్లం కడుపులోని యాసిడ్‌ను పీల్చుకుంటుంది. అంతేకాదు, నరాలను రిలాక్స్ చేస్తుంది. యాసిడ్ రిఫ్లక్స్ లక్షణాలను తగ్గించడానికి అల్లం ఎంతగానో సహాయపడుతుంది. మీరు భోజనం చేశాక కొంచెంసేపు ఆగి అల్లం టీ తీసుకోండి. ఇది యాసిడ్ రిఫ్లక్స్ లక్షణాలను తగ్గిస్తుంది.

సోంపు మన జీర్ణ వ్యవస్థను మెరుగ్గా పనిచేయడానికి ఎంతగానో సహాయపడుతుంది. అంతేకాదు సోంపు గింజలలో అనెథోల్ అనే కాంపౌడ్ ఉంటుంది. ఇది కడుపు, జీర్ణాశయ నాళంలో వచ్చే నొప్పులను తగ్గిస్తుంది. సోంపు యాసిడ్ రిఫ్లక్స్ లక్షణాలను తగ్గించడానికి ఎంతగానో సహాయపడుతుంది. ఒక కప్పు మరిగే నీటిలో అర టీ స్పూన్ సోంపు గింజలను వేసి 3 నుంచి 5 నిమిషాల పాటు మరగనివ్వండి. నీటిని వడకట్టి, ఆ తర్వాత కొంచెం తేనె కలిపి తాగండి.

ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని పాటించడం, పాటించకపోవడం పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. వీటిని ఎంత వరకు విశ్వసించాలనేది కూడా పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.

# వృషణాల్లో గడ్డలు లేదా నొప్పి ఉంటే నిర్లక్ష్యం చేయకండి, టెస్టిక్యులర్ క్యాన్సర్ సోకితే కనిపించే లక్షణాలు



ఇటీవల హాలీవుడ్ స్టార్ నటుడు డ్వేన్ జాన్సన్ (ది రాక్) వృషణాల క్యాన్సర్ గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. దీంతో టెస్టిక్యులర్ క్యాన్సర్ వైరల్ అయింది. పురుషుల పునరుత్పత్తి, లైంగిక ఆరోగ్యానికి ఆరోగ్యకరమైన వృషణాలు చాలా అవసరం. వీర్యం, లైంగిక హార్మోన్ల ఉత్పత్తిలో ఈ అవయవం కీలక పాత్ర పోషిస్తుంది. టెస్టిక్యులర్ క్యాన్సర్ పురుషాంగం కింద ఉండే ఒక సంచి వంటి వృషణాల్లో వస్తుంది. ఈ పరిస్థితి అనేక రకాల సమస్యలకు కారణం కావచ్చు. ఈ రకమైన క్యాన్సర్‌కు చికిత్స చేయొచ్చు. అంతేకాకుండా, ఇది వ్యాపించిన తర్వాత కూడా నయం చేయొచ్చు.మగవారి వృషణాల్లో కణాలు అసాధారణంగా పెరిగి, క్యాన్సర్ కణాలుగా మారినప్పుడు టెస్టిక్యులర్ క్యాన్సర్ ఏర్పడుతుంది. ఇది ఒక వృషణానికి లేదా చాలా అరుదుగా రెండు వృషణాలకు రావచ్చు. వృషణాలు అనేవి మగవారి అండకోశం లోపల ఉండే రెండు చిన్న గ్రంథులు. ఇవి శుక్రకణాల్ని, 'టెస్టోస్టెరాన్' అనే పురుష హార్మోన్‌ను ఉత్పత్తి చేస్తాయి.మిగిలిన క్యాన్సర్ల లాగే ఇది కూడా తీవ్రమైనదే అయినప్పటికీ, దీనికి చికిత్స అందుబాటులో ఉంది. దీనిని పూర్తిగా నయం చేయొచ్చు. ఈ క్యాన్సర్ చాలా అరుదుగా వస్తుంది (సుమారు 250 మందిలో ఒకరికి). అయితే, 15 నుంచి 35 సంవత్సరాల వయసు గల యువకులలో వచ్చే క్యాన్సర్లలో ఇది అత్యంత సాధారణమైంది. టెస్టిక్యులర్ క్యాన్సర్ గురించి డాక్టర్ బింధు రెడ్డి (కన్సల్టెంట్ - మెడికల్ ఆంకాలజీ, గ్లెనెగల్స్ అవేర్ హాస్పిటల్, ఎల్బీ నగర్, హైదరాబాద్) పూర్తి వివరాలు అందించారు.

ఇది చాలా నెమ్మదిగా వ్యాపిస్తుంది. సాధారణంగా 40 లేదా 50 ఏళ్ల వయసు ఉన్నవారిలో ఇది కనిపిస్తుంది.నాన్-సెమినోమా ఇది చాలా వేగంగా వ్యాపిస్తుంది. ఇది ఎక్కువగా టీనేజర్లు (15ం), 20 నుంచి 30ల వయసులో ఉన్న యువకుల్లో వస్తుంది. ఇందులో నాలుగు రకాలు ఉన్నాయి: ఎంబ్రియోనల్ కార్సినోమా, యోక్ సాక్ కార్సినోమా, కోరియోకార్సినోమా, టెరాటోమా.గమనిక:కొందరిలో ఈ రెండు రకాల కణాలు కలిసి కూడా కణితి ఏర్పడొచ్చు.కింది సమస్యలు ఉన్నవారికి ఈ క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.?వృషణాలు కడుపులోనే ఉండిపోవడం: పుట్టినప్పుడు వృషణాలు కిందకి (సంచిలోకి) దిగకుండా పొట్టలోనే ఉండిపోవడం అతిపెద్ద రిస్క్ ఫ్యాక్టర్.వంశపారంపర్యం: తండ్రికి లేదా అన్నదమ్ములకు ఈ క్యాన్సర్ ఉంటే వచ్చే అవకాశం పెరుగుతుంది.

గత చరిత్ర: ఒకసారి ఒక వృషణానికి క్యాన్సర్ వస్తే, రెండో దానికి కూడా వచ్చే అవకాశం 3-4% ఉంటుంది.హైపోస్పాడియాస్ : మూత్ర విసర్జన ఉండటం.

# 2026జూన్ 30న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద రైతు సింహ గర్జన

- సింహ గర్జన పోస్టర్ల విడుదల....
- దహెగాం మండలం పుల్గం నారాయణ అధ్యక్షులు ఆధ్వర్యంలో



**కొమరంబీమ్ఆసిఫాబాద్ :జూన్ 24 :**తెలంగాణ రాష్ట్ర ము హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద రైతు సింహ గర్జనకార్యక్రమం, టి ఆర్ ఎస్ రక్షణ సమితి(డి )పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారా యణ ఆధ్వర్యంలో నిర్వహిస్తునట్లు,ఆదేశాల మేరకు దహెగాం మండలం రైతు అధ్యక్షులు పుల్గం నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సింహ గర్జన ముఖ్య ఉద్దేశం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. రైతులకు రెండు లక్షల వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలి. రైతు మోటార్ల పై అదనపు భారం వేయకూడదు. మక్కాను, వడ్లను కొనుగోలు చేయాలి. పసుపు రైతులకు న్యాయం చేయాలి. కౌలుదారులకు కౌలు భద్రతా చట్టాన్ని ఏర్పాటు చేయాలి. రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వాలి. రైతుబంధు ప్రతి ఎకరాకు 15000 ఇవ్వాలి. రైతులకు గ్రామీణ బ్యాంకుల ద్వారా, సహకార పరపతి సంఘాల ద్వారా వడ్డే లేని రుణాలు ఇవ్వాలి. ప్రభుత్వమే నాణ్యమైన వ్యవసాయ విత్తనాలు ఇవ్వాలి. ప్రభుత్వమే నాణ్యమైన రసాయనిక క్రిమిసంహారక మందులను ఇవ్వాలి. ప్రభుత్వము రైతులకు సరిపడా ప్రతి మండలంలో గిడ్డంగి సౌకర్యాలను కల్పించాలి. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేవరకు గిడ్డంగి సౌకర్యాలలో నిల్వ చేసుకునే ఉచిత సౌకర్యాన్ని కల్పించాలి. రైతులు అప్పుల బారిన పడకుండా ఉండాలంటే గ్రామీణ ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారస్తులకు తప్పనిసరిగా లైసెన్సింగ్ ఉండే విధానాన్ని అతి తక్కువ వడ్డీకి ఇచ్చే విధానాన్ని ఏర్పాటు చేయాలి. రైతు కుటుంబాలలో పెండ్లిండ్లు శుభకార్యాలు తదితర కార్యక్రమాలు జరిగినప్పుడు ప్రభుత్వమే వడ్డీ లేని రుణ సౌకర్యం కల్పించాలి, కౌలు రైతులను ఆదుకోవాలి, పోడుదారులకు పట్టా భూములు ఇవ్వాలని, తడిసిపోయిన రైతు పంటను గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తూ దహెగాం మండలం అధ్యక్షులు డిమాండ్ చేస్తూ 2026జూన్ 30న సింహ గర్జనను కార్యక్రమం నిర్వహి స్తున్నామని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోపుల్గం నారాయణ, దుర్గం దేవిధాస్,సంతోష్, గణపతి, నానాజీ, చీరణ్, పోషన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వీబీ ఎంటర్‌టైన్మెంట్స్ మీడియా అవార్డ్స్ వేడుకలో

**– 'రెడీ టూ సర్వ్' నిర్వాహకులు పెద్ది శంకర్‌కు సత్కారం**




**హైదరాబాద్ జూన్ 24, :**హైదరాబాద్: వీబీ ఎంటర్‌టైన్మెంట్స్ బొప్పన విష్ణు ఆధ్వర్యంలో ఫిల్మ్, టీవీ డైరెక్టరీ 2026 డిజిటల్ మీడియా అవార్డ్స్ వేడుకల్లో స్వచ్ఛంద సంస్థ 'రెడీ టూ సర్వ్' నిర్వాహకులు పెద్ది శంకర్‌ను సత్కారించారు. సమాజంలో అనాథలైన వృద్ధులను చేరదీసి వారికి అండగా నిలుస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు అందిస్తున్న 'రెడీ టూ సర్వ్' స్వచ్ఛంద సంస్థ సేవలను ఈ సందర్భంగా వేదికపై ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంస్థ నిర్వాహకులు పెద్ది శంకర్ చేస్తున్న నిరంతర సామాజిక సేవలను కొనియాడుతూ కార్యక్రమ నిర్వాహకులు బొప్పన విష్ణు ఆయనకు రివార్డు అందించి ఘనంగా విజయ్ భాస్కర్ అంబికా కృష్ణ శివ కంటమనేని రాజశేఖర్ అనిగి మాదాల రవి తదితరులు సత్కరించారు. సంస్థ సేవా కార్యక్రమాలకు మద్దతుగా ఈ వేడుకలో ఆయనకు ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

టాలెంట్‌ను సెలబ్రేట్ చేయడం భవిష్యత్తుకు స్ఫూర్తినివ్వడం అనే నినాదంతో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో డిజిటల్ మీడియా రంగంలోని పలువురు అవార్డులు అందుకున్నారు. గ్లామర్ ప్రపంచానికి సంబంధించిన ఈ వేదికపై పెద్ది శంకర్ లాంటి నిజమైన సమాజ సేవకుడిని గౌరవించడం పట్ల సదస్సులో పాల్గొన్న పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లాలో ఎరువులకు కరువు లేకుండా చూడాలి...!

**–ఈ ఏడాదైనా యూరియా కొరత లేకుండా చూడండి**



**పార్వతీపురం మన్యం జిల్లా,** మన్యం జిల్లాలో ఎరువులకు కరువు లేకుండా చూడాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, ఓబీసీ చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ బంకురు ప్రకాష్, ఏవో గంట మోహన్ రావు తదితరులు జిల్లా వ్యవసాయ అధికారి టి.భవాని శంకర్ ను కలిసి జిల్లాలో ఖరీఫ్ పరిస్థితి, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల పంపిణీ విషయంలో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ లో రైతులకు ఎటువంటి లోటు లేకుండా చూడాలని కోరారు. ఇప్పటికే ఎల్ నినో ప్రభావంతో జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రైతులు ఖరీఫ్ పనులు కూడా ప్రారంభించారన్నారు. గత ఏడాది రైతులు యూరియా కోసం నానాపాట్లు పడ్డారు అన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికే యూరియా కొరత జిల్లాలో ఉన్నట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయన్నారు. జిల్లాలో రైతులకు ఈ ఏడాది యూరియా కొరత లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు రైతులు అడిగిన రకాలను పంపిణీ చేయాలన్నారు. రైతుల కోరిన కేలీలు లేని 10 64, సంపద తదితర వరి విత్తనాలు, నకిలీలు కానీ పత్తి, కూరగాయల విత్తనాలు అందజేయాలన్నారు. యూరియా, డిఏపి, పొటాష్, 28 -28, 20 -20, 14 -35, 0 -35, జింక్ సల్ఫేట్, బాష్వరం తదితరు ఎరువులు సమయానికి అందజేయాలన్నారు. అలాగే చీడపీడలకు అవసరమైన పురుగు మందులు జిల్లాలో రైతులకు అందుబాటులోకి తీసుకురావా లన్నారు. రైతులు ప్రైవేట్ షాపులకు పరిగెత్తి అధిక ధరలకు ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువులు బ్లాక్ మార్కెట్ లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో ఏమాత్రం వర్షం పడినా రైతులందరూ ఒకేసారి ఉబాలకు దిగే పరిస్థితి ఉందన్నారు. కాబట్టి దమ్ము యంత్రాలను జిల్లాలో రైతులందరికీ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారికి వినతిపత్రాన్ని అందజేశారు.

# బేబీ నాయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుమ్మా. నాగార్జున

**–బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేత జి. నాగార్జున,జి.వరప్రసాద్,టిడిపి నేత ఎన్.విజయ్ కుమార్**



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 24,** బొబ్బిలి ఎమ్మెల్యే రావు వెంకట శ్వేత చలపతి ఉమా కృష్ణ రంగారావు (బేబీ నాయన)1981 జూన్ 24న జన్మించారు బొబ్బిలి రాజ వంశానికి చెందినవారు. ఆయన 2024 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరఫున బొబ్బిలి శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. జూన్ 24న బేబీ నాయన జన్మదిన సందర్భంగా స్థానిక బొబ్బిలి కోటలో ఆయన నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలలో అధిక సంఖ్యలో నేతలు అభిమానులు కార్యకర్తలు పలు పార్టీలకు చెందిన సన్నిహితులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాలూరు టౌన్ కి చెందిన జనసేన నాయకులు నాలుగో వార్డు మాజీ కౌన్సిలర్ జి. వరప్రసాద్ 5 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ జనసేన కౌన్సిలర్ ప్రతినిధి గుమ్మా. నాగార్జున తెలుగుదేశం నాయకులు నిమ్మకాయల. విజయ్ కుమార్ వెళ్లి బేబీ నాయన కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు 20 నోట్ బుక్స్,100 పెన్నులు అందించారు. చిన్నపిల్లలకు ఇచ్చేందుకు పెన్నులు,నోట్ బుక్స్ లను తీసుకురావాలని పూల బొకెలను తీసుకురావద్దని బొబ్బిలి ఎమ్మెల్యే తెలియజేశారని గుమ్మా. నాగార్జున తెలిపారు.

# తులసి ఆకులు నమిలితే కిడ్నీ స్టోన్స్ కరిగిపోతాయా?



మూత్రపిండాల్లో రాళ్ల సమస్య ప్రస్తుతం చాలా మందిని వేధిస్తోంది. అయితే తులసి ఆకులు, నిమ్మరసం వంటి కొన్ని సహజ చిట్కాలు మూత్రపిండాల ఆరోగ్యానికి మేలు చేయవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. మరి కిడ్నీ స్టోన్స్ సమస్యను తగ్గించేందుకు ఏయే జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం..ఇంటర్నెట్ డెస్క్: మూత్రపిండాల్లో రాళ్ల సమస్య ప్రస్తుతం చాలా మందిలో కనిపిస్తోంది. తక్కువ నీరు తాగడం, ఆహారపు అలవాట్లు, అధిక యూరిక్ యాసిడ్ స్థాయిలు, జీవనశైలి కారణాల వల్ల ఈ సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడితే తీవ్రమైన నొప్పి, అసౌకర్యం కలుగుతుంది. అయితే కొన్ని ఆహారపు మార్పులు, ఆరోగ్యకరమైన అలవాట్లు ఈ సమస్యను నియంత్రించడంలో సహాయపడవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.తులసి ఆకులు తులసి ఆకులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆయుర్వేదంలో వీటికి ప్రత్యేక స్థానం ఉంది. ఆయుర్వేద నిపుణుల అభిప్రాయం ప్రకారం, రోజూ 3–4 తాజా తులసి ఆకులను నమలడం వల్ల మూత్రపిండాల పనితీరు మెరుగుపడటానికి సహాయపడవచ్చు. అలాగే శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో కూడా తులసి ఉపయోగపడుతుందని చెబుతారు. అయితే తులసి ఆకులు మూత్రపిండాల్లోని రాళ్లను పూర్తిగా కరిగిస్తాయని చెప్పడానికి తగిన శాస్త్రీయ ఆధారాలు లేవు.నిమ్మరసం నిమ్మరసంలో ఉండే సిట్రేట్ కొన్ని రకాల మూత్రపిండ రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. సిట్రేట్ మూత్రంలో కాల్షియం పేరుకుపోవడాన్ని తగ్గించి రాళ్లు ఏర్పడకుండా నిరోధించడంలో తోడ్పడుతుంది. అందువల్ల రోజువారీ ఆహారంలో నిమ్మరసం కలిపిన నీటిని పరిమిత మోతాదులో తీసుకోవడం మూత్రపిండాల ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉండవచ్చు.ఉప్పు తగ్గించండి ఆహారంలో అధికంగా ఉప్పు తీసుకోవడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం పెరుగుతుంది. కాబట్టి ఉప్పు వినియోగాన్ని నియంత్రించడం మంచిది.ఆకుకూరలు కొన్ని రకాల ఆకుకూరలు శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లను సమృద్ధిగా అందిస్తాయి. వీటిని సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీర ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మూత్రపిండాల పనితీరు సక్రమంగా కొనసాగేందుకు కూడా సహాయపడుతుంది. అయితే కిడ్నీ సమస్యలు ఉన్నవారు లేదా కిడ్నీ స్టోన్స్‌తో బాధపడుతున్నవారు తమ ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా ఏ ఆకుకూరలు తీసుకోవాలో వైద్యుల సలహా తీసుకోవడం మంచిది.ఎక్కువ నీరు తాగండి మూత్రపిండాల్లో రాళ్ల నివారణలో నీరు అత్యంత కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే రోజంతా తగినంత నీరు తాగాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో నీటి శాతం సరి పడా ఉండటం వల్ల మూత్రం ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. దీంతో ఖనిజాలు పేరుకుపోయి రాళ్లుగా మారే ప్రమాదం తగ్గడంతో పాటు, చిన్న పరిమాణంలో ఉన్న రాళ్లు మూత్రం ద్వారా సహజంగా బయటకు వెళ్లే అవకాశం కూడా పెరుగుతుంది.

# కొత్త బస్సుల సంఖ్య పెంచాలి...

**-ఆర్టీసీ ప్రైవేటుపరం చేయరాదు**




**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, జూన్ 24, :**ఆర్టీసీలో సరిపడా సిబ్బంది లేక పని ఒత్తిడి పెరిగిపోతుందని తక్షణమే ఖాళీలు భర్తీ చేయాలని సాలూరు డిపో ఏపీ పీటీడీ (ఆర్టీసీ )ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ప్రైవేట్ ఆపరేటర్ల ద్వారా బస్సులను ప్రవేశపెట్టి డిపోలు మూసివేయడం మరికొన్నింటిలో సగం స్థలమును ప్రైవేటు వారికి కేటాయించడం దారుణం అన్నారు. శ్రీ శక్తి పథకం అమలు తర్వాత పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా కొత్త బస్సుల సంఖ్యను పెంచాలి.అలాగే పెండింగ్ లో ఉన్న డి. ఏ బకాయిలు తక్షణమే ఇవ్వాలిని, పిఆర్సి కమిషన్ ను నియమించి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే ఐ ఆర్ ను ప్రకటించాలని అలాగే 2029 నాటికీ విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీ నీ ప్రైవేటు వాళ్లకు అప్పగిస్తూ ఇచ్చిన జీవో.నెంబర్ 88 నీ రద్దు చేయాలని, 1/2019 సర్కులర్ ని అన్ని డిపో యూనిట్ల లో తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాలూరు డిపో జేఏసీ నాయకులు జె. కిరణ్ కుమార్, పి. చంద్రశేఖర్, యూ.కె రావు, పి. సూర్యారావు, పి. జ్యోతి గారు, ఆర్.వి.పి. రావు అధిక సంఖ్యలో జేఏసీ నాయకులు ధర్నా లో పాల్గొన్నారు.

# కన్నెపల్లిలో ముమ్మరంగా పారిశుధ్య పనులు.. ప్రజా ఆరోగ్యమే లక్ష్యం!



**కౌటల, జూన్ 24 :**వర్షాకాలం ముందస్తు చర్యల్లో భాగంగా కౌటల మండలంలోని కన్నెపల్లి గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దోమల వ్యాప్తిని అరికట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే దృఢ సంకల్పంతో (లక్ష్యంతో) వీధుల్లో నిలిచిపోయిన చెత్తాచెదారాన్ని పారిశుధ్య కార్మికులు పూర్తిగా తొలగించారు.

గ్రామంలో జరుగుతున్న ఈ పారిశుధ్య పనులను గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో రోగాల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామంలో ఎక్కడికక్కడ మురుగు నీరు నిల్వ ఉండకుండా ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఆయన కోరారు.

# మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుని పరామర్శించి ప్రసాద్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ప్రజా సేవకుడు గంద్రోతు దుర్గాసురేష్



**రావులపాలెం : జూన్ 24, :**మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుని పరామర్శించి ప్రసాద్ చిత్రపటానికి నివాళులు అర్పించిన గంద్రోతు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు చిన్న కుమారుడు గొల్లపల్లి ప్రసాద్ ఇటీవల ఆకస్మిక మృతి చెందడంతో మండలం పరిధిలోని ఈతకోట గ్రామానికి చెందిన ప్రజా సేవకుడు గంద్రోతు దుర్గాసురేష్ బుధవారం నాడు రావులపాలెంలోని గొల్లపల్లి వారి నివాసానికి వెళ్ళి మాజీ మంత్రి సూర్యారావుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేసి ప్రసాద్ చిత్రపటానికి దుర్గాసురేష్ నివాళులు అర్పించారు

# ఓదెల మోడల్ స్కూల్, నూతన ఎఫ్.ఏ.సి. ప్రిన్సిపాల్‌గా ఎం.శిరీష నియామకం



**ఓదెల : జూన్ 24 :** పెద్దపల్లి జిల్లా ఓదెల తెలంగాణ మోడల్ స్కూల్ టీజీ ఎంఎస్ , నూతన ఎఫ్.ఏ.సి. ప్రిన్సిపాల్‌గా ఎం. శిరీష బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఆమె నాయకత్వంలో పాఠశాల విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల శ్రేయస్సు, విద్యా లక్ష్యాల సాధన కోసం తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని ఉపాధ్యాయులు, సిబ్బంది తెలిపారు.

నూతన ఎఫ్.ఏ.సి. ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. శిరీష కి మోడల్ స్కూల్, ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇన్‌స్టాలో పంత్ ఆసక్తికర పోస్ట్..!



ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి అధికారికంగా స్వాప్ అయిన తర్వాత రిషభ్ పంత్ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. లక్నో సూపర్ జెయింట్స్ తనకు వీడ్కోలు పలుకుతూ పెట్టిన పోస్ట్‌ను షేర్ చేస్తూ.. 'థాంక్యూ టీమ్' అని రాసుకొచ్చాడు. రూ. 27 కోట్ల రికార్డు ధరతో లక్నోలో చేరిన పంత్.. కెప్టెన్‌గా, ఆటగాడిగా విఫలం కావడంతో జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగుకు పడిపోయింది. ఈ క్రమంలోనే కుల్‌దీప్ యాదవ్‌తో ట్రేడ్ ద్వారా పంత్ రూ. 12 కోట్ల జీతాన్ని తగ్గించుకుని మళ్లీ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డు క్రియేట్ చేసిన రిషభ్ పంత్.. రెండేళ్ల తర్వాత లక్నో సూపర్ జెయింట్స్‌ను వీడాడు. ఐపీఎల్ 2025 వేలంలో లక్నో.. రిషభ్ పంత్‌ను రూ. 27 కోట్లకు దక్కించుకుంది. కెప్టెన్‌ను చేసింది. అయితే ఆటగాడిగా, కెప్టెన్‌గా దారుణంగా విఫలమయ్యాడు. దీంతో లక్నో సూపర్ జెయింట్స్.. పంత్‌ను వదిలేసింది. స్వాప్ డీల్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి కుల్‌దీప్ యాదవ్‌ను తెచ్చుకుని.. రిషభ్‌ను ఇచ్చేసింది. అయితే ఇది జరిగిన తర్వాత ఈ వికెట్ కీపర్ ఆసక్తికర పోస్టు పెట్టాడు. స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌తో ట్రేడ్ తర్వాత.. అతడు సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టాడు. లక్నో సూపర్ జెయింట్స్ వీడ్కోలు పోస్ట్‌ను షేర్ చేస్తూ.. 'థాంక్యూ టీమ్' అని రాసుకొచ్చాడు. దీంతో పంత్‌కు, లక్నో సూపర్ జెయింట్స్‌కు మధ్య బంధం తెరపడినట్లయింది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు లక్నోలో చేరిన అతడు.. ఐపీఎల్ 2026 పూర్తయిన కొన్ని రోజులకే ఆ ఫ్రాంఛైజీని వీడాడు. ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున పంత్.. ఆశించిన మేర రాణించలేకపోయాడు. ఎన్నో అంచనాలతో కొత్త ఫ్రాంఛైజీలో చేరిన అతడు.. అంచనాలను అందుకోలేదు. ఐపీఎల్ 2025లో లక్నో.. ఆరు విజయాలు, ఎనిమిది ఓటములతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచింది. తర్వాతి సీజన్ మరింత కష్టంగా మారింది. పంత్ నాయకత్వంలోని జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం నాలుగు విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానానికి పరిమితమైంది. ఐపీఎల్ 2025లో పంత్ 14 మ్యాచ్‌లలో 269 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2026లో 312 పరుగులు చేశాడు. ఇందులో ఒకే అర్ధశతకం ఉంది. ఇక తాజా ట్రేడ్ ద్వారా పంత్ జీతంలో భారీ కోత పడింది. అతడు తన ఐపీఎల్ జీతంలో ఏకంగా రూ. 12 కోట్లు తగ్గించుకున్నాడు. రూ. 15 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరిపోయాడు. 2016 నుంచి 2024 మధ్య ఎనిమిది సీజన్ల పాటు తాను ఆడిన ఫ్రాంఛైజీతో అతడు మళ్లీ జతకట్టాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి వెళ్లే ముందు పంత్ ఢిల్లీ తరఫున 111 మ్యాచ్‌లు ఆడాడు. అలాగే 2021 నుంచి 2024 వరకు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి, 43 మ్యాచ్‌లలో జట్టును నడిపించాడు.

# కోహ్లీని వెనక్కినెట్టిన శుభ్‌మన్ గిల్..




ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టాప్ లేపాడు. అఫ్గానిస్థాన్‌తో ఇటీవల ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన గిల్ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా మూడు స్థానాలు ఎగబాకి రెండో ర్యాంకును అందుకున్నాడు. ఈ సిరీస్‌లోని తొలి రెండు వన్డేల్లో శుభ్‌మన్ గిల్ 84, 154 పరుగులతో రాణించిన సంగతి తెలిసిందే. న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. శుభ్‌మన్ గిల్ కంటే అతనికి కేవలం 24 రేటింగ్ పాయింట్స్ ఎక్కువగా ఉన్నాయి. ఈ క్రమంలో శుభ్‌మన్ గిల్.. విరాట్ కోహ్లీని వెనక్కినెట్టాడు. తొడకండరాల గాయంతో అఫ్గానిస్థాన్‌తో వన్డే సిరీస్‌కు దూరమైన విరాట్ కోహ్లీ ఒక స్థానం దిగజారి మూడో స్థానానికి పడిపోగా.. రోహిత్ శర్మ నాలుగో స్థానంలోనే కొనసాగుతున్నాడు. టీమిండియా పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ ఏకంగా 21 స్థానాలు దూసుకొచ్చి 43వ ర్యాంకు సాధించగా, శ్రేయస్ అయ్యర్ 14వ స్థానంలో నిలిచాడు. కేఎల్ రాహుల్ రెండు స్థానాలు దిగజారి 11వ స్థానానికి పరిమితమయ్యాడు. బౌలింగ్ విభాగంలోనూ టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ 16 స్థానాలు మెరుగుపరుచుకుని 22వ స్థానాన్ని అందుకోగా.. ప్రసిద్ధ్ కృష్ణ ఏకంగా 34 స్థానాలు ఎగబాకి 58వ ర్యాంకును దక్కించుకున్నాడు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ 71వ స్థానంలో నిలిచాడు. మరోవైపు టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ నెంబర్ 1 బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ అగ్రస్థానం కోల్పోయి రెండో స్థానంలో నిలిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టెస్ట్‌లో జో రూట్ 14వేల పరుగుల మైలురాయి అందుకున్న సంగతి తెలిసిందే. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఫీట్ సాధించిన ఏకైక బ్యాటర్‌గా జోరూట్ నిలిచాడు. మరోవైపు టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాట్ హెన్రీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో 11 వికెట్లతో చెలరేగి కివీస్ 253 పరుగుల భారీ విజయం సాధించడంలో మ్యాట్ హెన్రీ కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో హెన్రీ టెస్టుల్లో నంబర్ 1 బౌలర్‌గా అవతరించాడు. టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు. కివీస్ క్రికెట్ చరిత్రలో జాక్ కౌవీ, రిచర్డ్ హాడ్లీల తర్వాత 36 ఏళ్లకు టెస్టుల్లో నంబర్ వన్ ర్యాంకు సాధించిన మూడో ఫాస్ట్ బౌలర్‌గా 34 ఏళ్ల మ్యాట్ హెన్రీ రికార్డు సాధించాడు.

# ఇంగ్లండ్‌తో సిరీస్‌కు సూర్యవంశీకి నో ఛాన్స్!



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 విజయానంతరం తొలి మ్యాచ్ ఆడేందుకు టీమిండియా సిద్ధమైంది. రెండు టీ20ల సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా శుక్రవారం తొలి మ్యాచ్ ఆడనుంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో టీమిండియా మంగళవారమే ఐర్లాండ్ ఫ్లైట్ ఎక్కింది. ఈ సిరీస్‌తో టీమిండియా ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2027 రోడ్ మ్యాప్ మొదలవ్వనుంది. టీ20 ప్రపంచకప్ 2026 గెలిపించిన సూర్యకుమార్ యాదవ్‌తో పాటు పలువురు ఆటగాళ్లు ఈ సిరీస్‌కు దూరం కాగా.. ఐపీఎల్ స్టార్లకు అవకాశం దక్కింది. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యాలకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి కల్పించారు. టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీతో పాటు సూర్యన్ష్ షెడ్గేలు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. శుక్రవారం జరిగే తొలి మ్యాచ్‌తోనే అతను అరంగేట్రం చేస్తాడని అంతా అనుకుంటున్నారు. కానీ టీమిండియా వికెట్ కీపర్ సబా కరీమ్ మాత్రం వైభవ్ సూర్యవంశీ అవసరం ఇప్పుడే టీమిండియాకు లేదని అభిప్రాయపడ్డాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ..ఇంగ్లండ్‌తో సిరీస్ ఆడే తుది జట్టును ప్రకటించిన సబా కరీమ్.. వైభవ్ సూర్యవంశీని విస్మరించాడు. ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యులుగా ఉన్న అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌లనే ఓపెనర్లుగా కొనసాగించాడు. ఇషాన్ కిషన్‌ను నెంబర్ 3లోకి తీసుకున్న సబా కరీమ్.. నాలుగో స్థానంలో నయా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేశాడు. వైస్ కెప్టెన్ తిలక్ వర్మ ఐదో స్థానంలో తీసుకోగా.. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్ పటేల్‌ను ఎంచుకున్నాడు. ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌లను పేసర్లుగా ఎంచుకున్న సబా కరీమ్.. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తిని తీసుకున్నాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా శివమ్ దూబేకు అవకాశం కల్పించాడు. వైభవ్

# హార్దిక్ పాండ్యాపై కన్నేసిన ఫ్రాంచైజీలు!




ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఆ జట్టును వీడటం దాదాపు ఖాయమైంది. హార్దిక్‌ను వదులుకునేందుకు ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ కూడా సిద్దంగా ఉంది. ఐపీఎల్ 2026 సీజన్ మధ్యలోనే హార్దిక్ పాండ్యా తన నిర్ణయాన్ని ఫ్రాంచైజీకి తెలియజేసినట్లు వార్తలు వచ్చాయి. సీనియర్ ఆటగాళ్ల నుంచి సహకారం లేకపోవడం, వరుస పరాజయాలతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన హార్దిక్ పాండ్యా.. జట్టులో కొనసాగడం తన వల్ల కాదని చెప్పాడని పీటీఐ పేర్కొంది. అయితే ట్రేడింగ్ విండో ద్వారా హార్దిక్ పాండ్యాను తీసుకునేందుకు కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో పాటు రాజస్థాన్ రాయల్స్(ఆర్ఆర్) ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజస్థాన్ రాయల్స్.. ముంబై ఇండియన్స్‌తో సంప్రదింపులు ప్రారంభించినట్లు వార్తలు కూడా వచ్చాయి.వీలైతే క్యాష్ డీల్ లేదా స్వాప్ డీల్ ద్వారా హార్దిక్ పాండ్యాను తీసుకునేందుకు రాజస్థాన్ రాయల్స్ సిద్దంగా ఉన్నట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యా కోసం యశస్వి జైస్వాల్‌ను ఇచ్చేందుకు కూడా రాజస్థాన్ రాయల్స్ రెడీ అయినట్లు సమాచారం. ముంబై ఇండియన్స్ కూడా యశస్వి జైస్వాల్‌ను తీసుకునేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. హార్దిక్ పాండ్యా జట్టులోకి వస్తే రాజస్థాన్ రాయల్స్ అతనికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించనుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ కూడా హార్దిక్ పాండ్యా కోసం పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. క్యాష్ డీల్‌తో పాటు ప్లేయర్ స్వాప్ డీల్‌కు కూడా ఓకే చెప్పినట్లు సమాచారం. ఇప్పటికే ముంబై ఇండియన్స్‌తో కేకేఆర్ సంప్రదింపులు ప్రారంభించినట్లు వార్తలు వస్తున్నాయి. అజింక్యా రహానేతో పాటు రింకూ సింగ్‌ను వదులుకునేందుకు కూడా కోల్‌కతా నైట్‌రైడర్స్ సిద్దమైనట్లు పీటీఐ పేర్కొంది. కోల్‌కతా జట్టులోకి వెళ్లినా హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ దక్కనుంది. ఒకవేళ మినీ వేలంలోకి వచ్చిన హార్దిక్ పాండ్యా భారీ ధర పలికే ఛాన్స్ ఉంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో హార్దిక్ పాండ్యా సారథ్యంలోనే ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమైంది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో నిలిచింది. గతంలో గుజరాత్ టైటాన్స్ నుంచి హార్దిక్ పాండ్యాను ముంబై ఇండియన్స్ క్యాష్ డీల్ ద్వారా కొనుగోలు చేసింది. కానీ అతని సారథ్యంలో ముంబై ఘోర పరాజయాలను చవిచూసింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ప్లే ఆఫ్స్ చేరినా.. ఐపీఎల్ 2024, 2026 సీజన్‌లో దారుణంగా విఫలమైంది.

# సరికొత్త చరిత్ర సృష్టించిన రొనాల్డో



ఫుట్‌బాల్ క్రీడలో రికార్డుల రారాజు, పోర్చుగల్ స్టార్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో మరో అరుదైన మైలురాయిని అందుకుని చరిత్ర సృష్టించాడు. 'ఫీఫా వరల్డ్ కప్ 2026' టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం ఉజ్బెకిస్థాన్‌తో జరిగిన గ్రూప్-కె లీగ్ మ్యాచ్‌లో రొనాల్డో అదరగొట్టాడు. ఈ మ్యాచ్‌లో రెండు గోల్స్ సాధించడం ద్వారా ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక వయసులో ఒకే మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ఆటగాడిగా రొనాల్డో సరికొత్త ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. వయసు కేవలం అంకె మాత్రమేనని, తనలోని సత్తా ఇంకా తగ్గలేదని ఈ ప్రదర్శనతో ఆయన మరోసారి నిరూపించాడు. అంతేకాకుండా, 40 ఏళ్ల మైలురాయిని దాటిన తర్వాత ఒక ఫీఫా ప్రపంచకప్ మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ప్రపంచంలోనే మొట్టమొదటి ఆటగాడిగా కూడా రొనాల్డో నిలిచాడు. జూన్ 23, 2026 నాటికి రొనాల్డో వయసు 41 సంవత్సరాల 138 రోజులు. హ్యూస్టన్‌లోని ఎన్ఆర్‌జీ స్టేడియంలో కిక్కిరిసిన అభిమానుల మధ్య జరిగిన ఈ పోరులో పోర్చుగల్ తరఫున బరిలోకి దిగిన రొనాల్డో ఆట ప్రారంభమైన 6వ నిమిషంలోనే మొదటి గోల్ చేసి జట్టు ఖాతా తెరిచాడు. ఆ తర్వాత మ్యాచ్‌పై పట్టు బిగిస్తూ 39వ నిమిషంలో వ్యక్తిగత రెండో గోల్ సాధించి జట్టుకు స్పష్టమైన ఆధిక్యాన్ని అందించాడు. ఈ క్రమంలోనే ఆరు వేర్వేరు ఫీఫా ప్రపంచకప్ ఎడిషన్లలో (2006, 2010, 2014, 2018, 2022, 2026) గోల్స్ చేసిన ప్రపంచంలోని ఏకైక ఆటగాడిగా తన పాత రికార్డును తానే తిరిగి రాసుకున్నాడు. రొనాల్డో కంటే కేవలం ఒక్క రోజు ముందు, అంటే జూన్ 22న అర్జెంటీనా స్టార్ ఆటగాడు లయనల్ మెస్సీ ఈ రికార్డును నెలకొల్పడం విశేషం. ఆస్ట్రియాతో జరిగిన గ్రూప్-జె మ్యాచ్‌లో మెస్సీ అద్భుతమైన ఆటతీరుతో రెండు గోల్స్ చేశాడు. ఆ సమయంలో మెస్సీ వయసు 38 సంవత్సరాల 363 రోజులు. అయితే, మెస్సీ సృష్టించిన ఈ సరికొత్త రికార్డు ఆనందం కనీసం 24 గంటలు కూడా గడవక ముందే, రొనాల్డో 41 ఏళ్ల వయసులో ఉజ్బెకిస్థాన్‌పై రెండు గోల్స్ బాది మెస్సీ రికార్డును తిరగరాశాడు. అలాగే, ఉజ్బెకిస్థాన్‌పై చేసిన ఈ రెండు గోల్స్ ద్వారా రొనాల్డో తన దేశం తరఫున మరో ఆల్‌టైమ్ రికార్డును సొంతం చేసుకున్నాడు. ప్రపంచకప్ చరిత్రలో పోర్చుగల్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా ఆయన అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. రొనాల్డో ఇప్పటివరకు ఆడిన 24 ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో మొత్తం 10 గోల్స్ సాధించాడు. అంతకుముందు పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం యుసేబియో 1966 ప్రపంచకప్ ఒకే ఎడిషన్‌లో 9 గోల్స్ చేసి దశాబ్దాలుగా అగ్రస్థానంలో కొనసాగాడు. తాజా మ్యాచ్‌తో రొనాల్డో ఆ రికార్డును అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో రొనాల్డోకు మరో గోల్ చేసే అవకాశాలు వచ్చినప్పటికీ దురదృష్టవశాత్తు అది సాధ్యపడలేదు.

# టీజీ20 లీగ్‌లో తొలి సెంచరీ బాదిన అమన్ రావు



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'టీజీ20 లీగ్ 2026' టోర్నీలో సరికొత్త రికార్డు నమోదైంది. టోర్నమెంట్‌లో మొట్టమొదటి సెంచరీ నమోదై ప్రేక్షకులను అలరించింది. మెదక్ ఫాల్కన్స్‌తో జరుగుతున్న లీగ్ మ్యాచ్‌లో వరంగల్ వారియర్స్ ఓపెనర్, కెప్టెన్ అమన్ రావు పేరాల సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపిస్తూ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. కేవలం 32 బంతుల్లోనే అమన్ శతకాన్ని బాదాడు. తద్వారా ఈ సరికొత్త లీగ్ టోర్నీలో సెంచరీ సాధించిన మొట్టమొదటి బ్యాటర్‌గా చరిత్ర పుటల్లోకెక్కాడు.మ్యాచ్ ఆరంభం నుంచే అమన్ రావు భారీ షాట్లతో విరుచుకుపడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లలోనే రెండు సిక్సర్లు బాదిన అమన్, ఆ తర్వాత కూడా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. ముఖ్యంగా సయ్యద్ ఖాజీ అబ్బాస్ వేసిన ఇన్నింగ్స్ ఆరో ఓవర్లో అమన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఆ ఓవర్లో వరుసగా 4, 6, 6, 4, 6, 6 బాది స్టేడియాన్ని హోరెత్తించాడు. ఈ క్రమంలోనే కేవలం 17 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు.అర్ధ సెంచరీ తర్వాత కూడా మెదక్ ఫాల్కన్స్ బౌలర్లను అమన్ రావు ఓ ఆట ఆడుకున్నాడు. టీమిండియా స్టార్ ప్లేయర్ తిలక్ వర్మ వేసిన ఏడో ఓవర్లో చివరి మూడు బంతులకు వరుసగా 6, 4, 4 బాదాడు. అనంతరం రవితేజ వేసిన ఎనిమిదో ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో విరుచుకుపడ్డాడు. చివరకు సాయి వరుణ్ బౌలింగ్‌లో (9.4 ఓవర్ వద్ద) ఫోర్ బాదడం ద్వారా అమన్ రావు తన అద్భుతమైన సెంచరీ మార్కును అందుకున్నాడు. అమన్



# భారత బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు

ఉమెన్స్ టి20 వరల్డ్ కప్ 2026 లో సౌతాఫ్రికా చేతిలో ఇండియా 6 వికెట్ల తేడాతో ఓడిపోవడంపై అటు అభిమానులు, ఇటు మాజీ క్రికెటర్లు కూడా నిరాశకు లోనయ్యారు. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో జరిగిన ఈ మ్యాచ్ లో ఇండియా ఓటమి పాలవ్వడం తీవ్ర నిరాశ కలిగించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవేళ ఈ మ్యాచ్ లో గెలిచి ఉంటే ఇండియా పాయింట్స్ టేబుల్ లో టాప్ పొజిషన్ కు వెళ్లేదని, కానీ ఇప్పుడు సెమీఫైనల్స్ చేరాలంటే బలమైన ఆస్ట్రేలియాను కచ్చితంగా ఓడించాల్సిన సిట్యుయేషన్ వచ్చింది. ఈ క్రమంలోనే టీమ్ బ్యాటింగ్ ఆర్డర్ లో మార్పులు చేయాలని, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌ను నంబర్ ఫోర్ పొజిషన్ కు ప్రమోట్ చేస్తే బాగుంటుందని డిమాండ్లు వినిపిస్తున్నాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ లాంటి సీనియర్ బ్యాటర్ నంబర్ ఫైవ్ లాంటి లేట్ పొజిషన్ లో రావడం కరెక్ట్ కాదని నిపుణులు పేర్కొంటున్నారు. "హర్మన్‌ప్రీత్ నంబర్ ఫోర్ లో వస్తే, జెమిమా రోడ్రిగ్స్ నంబర్ ఫైవ్ లో బ్యాటింగ్ చేయాలి. జెమిమా గతంలో నంబర్ ఫైవ్ పొజిషన్ లో చాలా రన్స్ స్కోర్ చేసింది. ఆమె ఐదో స్థానంలో క్రీజులోకి వచ్చేసరికి పిచ్ పై స్పిన్నర్లు బౌలింగ్ చేసే ఛాన్స్ ఎక్కువగా ఉంటుంది. స్పిన్ ను ఎదుర్కోవడం జెమిమా మెయిన్ స్ట్రెంత్. స్పిన్నర్లపై తను క్రీజును వాడుకుంటూ అద్భుతమైన స్కూప్స్, స్వీప్ షాట్స్ ఆడగలదు.

# ఒక యూట్యూబర్ తీసిన సినిమాకు భారత్‌లో వసూళ్ల వర్షం!

హాలీవుడ్‌లో ఓ చిన్న హారర్ సినిమా బాక్సాఫీస్ వద్ద పెను సంచలనం సృష్టిస్తోంది. 26 ఏళ్ల కర్రీ బార్కర్ దర్శకత్వం వహించిన 'అబ్సెషన్' చిత్రం భారత్‌లో ఊహించని విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ఇప్పటివరకు మన దేశంలో రూ.79 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, 2026లో అతిపెద్ద హాలీవుడ్ హిట్‌గా నిలిచింది.

కేవలం రూ.7.5 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, భారీ అంచనాలతో విడుదలైన 'ప్రాజెక్ట్ హెయిల్ మేరీ' (రూ.75 కోట్లు) వసూళ్లను అధిగమించడం విశేషం. భారత్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన హాలీవుడ్ చిత్రాల జాబితాలో 'అబ్సెషన్' ప్రస్తుతం 28వ స్థానంలో ఉంది. మరో కోటి రూపాయలు వసూలు చేస్తే 'అవెంజర్స్: ఏజ్ ఆఫ్ అల్ట్రాన్' (రూ.80 కోట్లు) రికార్డును కూడా దాటేస్తుంది.

ఒకప్పుడు యూట్యూబర్‌గా ఉండి, దర్శకుడిగా మారిన 26 ఏళ్ల కర్రీ బార్కర్ ఈ విజయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ముఖ్యంగా భారత్‌లో తన సినిమాకు ఈ స్థాయిలో ఆదరణ లభిస్తుందని తాను ఊహించలేదని అన్నారు. ప్రేక్షకులు సినిమాలోని సన్నివేశాలను రీక్రియేట్ చేస్తూ కామెడీ వీడియోలు చేయడం, ఫ్యాన్ ఆర్ట్ గీయడం వంటివి చూసి షాక్‌కు గురయ్యానని తెలిపారు.




ఈ విజయం అల్గారిథమ్‌ల కంటే ఫిలిం మేకర్స్‌పై నమ్మకం పెంచడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నట్లు బార్కర్ పేర్కొన్నారు. యువ దర్శకులు మంచి కాంట్రాక్టులు, క్రియేటివ్ కంట్రోల్ సాధించుకోవాలని సూచించారు. కాగా, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 334 మిలియన్ డాలర్లకు పైగా వసూలు చేసి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది.



## చరణ్‌పై మోడీ ప్రశంసలతో పులకించా

### ఎక్స్ వేదికగా చిరంజీవి ఆనందోత్సాహం

మెగాస్టార్ చిరంజీవి తన కుమారుడు రామ్ చరణ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఇటీవల 'పెద్ది' సినిమాతో సూపర్ హిట్‌ను అందుకుని టాప్ ట్రెండింగ్‌లో ఉన్న రామ్ చరణ్ రిపబ్లిక్ టీవీ నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో గెస్ట్‌గా పాల్గొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ రామ్ చరణ్‌ను న్యూ ఏజ్ మెగాస్టార్ అని సంబోధించారు. దీనిపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ సుమతీ శతక పద్యంతో తన పోస్ట్‌ను ప్రారంభించారు. 'పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడే పుట్టదు, జనులా పుత్రుని గనుగొని పొగడగా, పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ'. అని రాస్తూ కొడుకు పుట్టగానే తండ్రికి నిజమైన సంతోషం కలగదని, సమాజంలో ఆ కొడుకు గొప్పతనాన్ని చూసి జనాలు మెచ్చుకున్నప్పుడే ఆ తండ్రికి నిజమైన ఆనందం కలుగుతుందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమంలో రామ్ చరణ్‌ను న్యూ ఏజ్ మెగాస్టార్ అని సంబోధించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని చిరంజీవి తెలిపారు. ఇలాంటి ప్రతిష్టాత్మక వేదికలపై చరణ్‌కు లభిస్తున్న గుర్తింపు, గౌరవం చూస్తుంటే ఒక తండ్రిగా గర్వంగా ఉందన్నారు.

## వారణాసి షూటింగ్‌కు మహేశ్‌బాబు బ్రేక్

### మళ్లీ జూలై1 నుంచి పాల్గొంటారని సమాచారం

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో బి జీ గా ఉ న్న



మహేష్ బాబు తాజాగా చిన్న విరామం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వెకేషన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. రీసెంట్‌గా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మహేష్ బాబు తన భార్య నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితారలతో కలిసి కనిపించారు. ఎయిర్‌పోర్ట్‌లో కుటుంబంతో కలిసి కనిపించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వారణాసి' షూటింగ్‌కు మహేష్ బాబు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు స్పష్టమైంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, మహేష్ బాబు జూలై 1నుంచి మళ్లీ 'వారణాసి' షూటింగ్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. వరుసగా నెలల తరబడి షూటింగ్‌లో పాల్గొన్న అనంతరం కుటుంబంతో కొంత సమయం గడపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు పాత్రల గురించి వస్తున్న వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సినిమాలో ఆయన 'రుద్ర' పాత్రలో కనిపించడమే కాకుండా, శ్రీరాముడి పాత్రలో కూడా ద్విపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్లు, అడ్వెంచర్ సన్నివేశాలు సినిమా ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక ఈ చిత్రంలో 'మందాకిని' పాత్రలో కనిపించనుంది. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. ముఖ్యంగా ఈ చిత్రాన్ని పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. అంతర్జాతీయ స్థాయి విజువల్స్, సాంకేతిక విలువలతో రూపొందుతున్న ఈ సినిమాను పలు భారతీయ భాషలతో పాటు విదేశీ భాషల్లో కూడా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

--------------

## మీనాక్షి చౌదరి న్యూ ట్రావెల్ వైబ్!

:
టాలీవుడ్ లక్కీ బ్యూటీ మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలో నిత్యం ట్రెండింగ్‌లో ఉంటారు. తన గ్లామరస్, స్టైలిష్ లుక్స్‌తో యూత్‌ను కట్టిపడేసే ఈ ముద్దుగుమ్మ, తాజాగా తన బిజీ లైఫ్ నుంచి కాస్త బ్రేక్ తీసుకుని నేపాల్ వెళ్లారు. అక్కడ దిగిన బ్యూటిఫుల్ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంటూ.. "నేపాల్ ఎడిషన్ బోలెడన్ని మోమోస్, గుళ్లు, మరియు సరళత్వంలోనే అందం" అంటూ క్యాప్షన్ పెట్టారు. స్టైల్‌తో పాటు ట్రెడిషన్‌ను మిక్స్ చేసిన ఆమె లేటెస్ట్ ట్రావెల్ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. ఆ విశేషాలు చూద్దాం.. నేపాల్ పురాతన కట్టడాల్లో మీనాక్షి సందడి: నేపాల్‌లోనే అత్యంత పురాతనమైన, పవిత్రమైన బౌద్ధ పుణ్యక్షేత్రం బ్యాక్‌డ్రాప్‌లో మీనాక్షి ఈ ఫోటోలు దిగారు. చుట్టూ దట్టమైన చెట్లు, పొడవైన రాతి మెట్లు, సాంప్రదాయ చిన్న రాతి స్తూపాలు, కలర్‌ఫుల్ బౌద్ధ ప్రార్థన జెండాల మధ్య ఆమె నడుచుకుంటూ వెళ్తున్న విజువల్స్ చాలా పీస్‌ఫుల్‌గా ఉన్నాయి. అక్కడ స్థానిక సంస్కృతిని ప్రతిబింబించే కళాఖండాల మధ్య మోడ్రన్ ట్రావెల్ వైబ్స్‌తో మీనాక్షి ఎంతో హుందాగా కనిపించారు. ఈ టూర్‌లో మీనాక్షి వేసుకున్న డ్రెస్సింగ్ స్టైల్ ఫ్యాషన్ లవర్స్‌ను బాగా ఆకట్టుకుంటోంది. ఆమె బ్లాక్ క్రాప్ టాప్‌పై, వైట్ షార్ట్-స్లీవ్ షర్టును ష్రగ్‌లా లూజ్‌గా వేసుకున్నారు. దీనికి మ్యాచ్ చేస్తూ కింద రెడ్ అండ్ ఆరెంజ్ కాంబినేషన్‌లో ఉన్న జైపురి స్టైల్ మ్యాక్సీ స్కర్ట్ ధరించారు. ఇక ఈ ట్రెడిషనల్ స్కర్ట్‌తో పాటు తలపై ఒక క్లాసీ హెడ్‌స్కార్ఫ్, స్టైలిష్ రౌండ్ సన్‌గ్లాసెస్ పెట్టుకుని మోడ్రన్ లుక్‌కి కాస్త ట్రెడిషనల్ టచ్ ఇచ్చి అదరగొట్టేశారు.







## 'గాసిప్' సినిమా చూడాల్సిందే

మనం సరదాగా మాట్లాడే మాటలు ఇతరుల జీవితాల్ని ఎలా ప్రభావితం చేస్తాయో తెలియాలంటే మా 'గాసిప్' సినిమా చూడాల్సిందే' అంటున్నారు దర్శకుడు వైభవ్ కౌండిన్య. ఆయన తెరకెక్కించిన ఈ చిత్రంలో రాశీ సింగ్ ప్రధాన పాత్ర పోషించగా.. యతి రేమెళ్ల నిర్మించారు. రవివర్మ, మహేశ్ యడ్లపల్లి, పృథ్వీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 26న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సాయికిరణ్ అడివి ఇటీవల హైదరాబాద్‌లో ట్రైలర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు వైభవ్ కౌండిన్య మాట్లాడుతూ.. 'మాటకు చాలా శక్తి ఉంది. ఒక మాట మనిషిని నిలబెట్టగలదు. అదే మాట అతడిని కూల్చగలదు. అందుకే ఇతరుల గురించి మాట్లాడేటప్పుడు బాధ్యత ఉండాలని సందేశాన్నిచ్చే చిత్రమిది. నా జీవితంలో.. నా మిత్రుల జీవితాల్లో జరిగిన కొన్ని నిజ సంఘటనలు దీంట్లో ఉన్నాయి. ఇదొక మంచి భావోద్వేగభరిత ప్రయాణం. కచ్చితంగా అందర్నీ ఆలోచింపజేస్తుంది' అన్నారు. 'ఇది నాకెంతో ప్రత్యేకమైన సినిమా. ఒక చిన్న గాసిప్ ఓ వ్యక్తి జీవితాన్ని ఎలా తలకిందులు చేస్తుందో చూపించే కథ. దీన్ని థియేటర్లలో చూసి ఆదరించాలని కోరుకుంటున్నా' అన్నారు నటి రాశీ సింగ్.

--------------



## శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో ఈత

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఈత' అధికారిక టీజర్ విడుదలైంది. 'ఛావా' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ బయోపిక్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద, లావణి నృత్య కళాకారిణి విఠాబాయి నారాయణగాంకర్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణదీప్ హుడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో శ్రద్ధా కపూర్ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. గర్భవతిగా ఉండి కూడా స్టేజ్ పై నృత్యం చేయడం, ప్రసవ వేదన అనుభవిస్తూనే కళ కోసం రంగస్థలంపైకి రావడం వంటి భావోద్వేగ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. 'మంచంపై పడి చనిపోతే నన్ను ఒక నిస్సహాయురాలిగా గుర్తుంచు కుంటారు. అదే నృత్యం చేస్తూ చనిపోతే ఒక చరిత్రగా నిలిచిపోతాను' అంటూ శ్రద్ధా కపూర్ చెప్పే డైలాగ్ రోమాలు నిక్కబొడుస్తున్నాయి. ఇక ఈ చిత్రం 2026 ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.

## మాట్లాడినా..మాట్లాడకున్నా తప్పే..

### ధర్మన్ సినిమా లాంచ్‌లో రజనీకాంత్ ఆవేదన

తనపై జరుగుతున్న ట్రోలింగ్ గురించి అసహనం వ్యక్తం చేశాడు నటుడు సూపర్ స్టార్ రజనీకాంత్. తాజాగా చెన్నైలో జరిగిన 'ధర్మన్' సినిమా లాంచ్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, బహిరంగంగా మాట్లాడాలంటే ఇప్పుడు భయంగా ఉందని చెప్పారు. తాను మాట్లాడినా సమస్యే, మౌనంగా ఉన్నా సమస్యే అవుతోందని రజినీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. వేదికపైకి మాట్లాడమని పిలిస్తే భయంగా ఉందని, ఎందుకంటే తాను మాట్లాడితే అది తనకు కాకపోయినా మీకు సమస్య అవుతుందని ఆయన అన్నారు. ఒకవేళ మౌనంగా ఉంటే మౌనంగా ఎందుకు ఉన్నాడు అని ఎగతాళి చేస్తారని చెప్పారు. అదే మాట్లాడితే ఇప్పుడు ఎందుకు మాట్లాడాడు, అసలు మాట్లాడకుండా ఉండాల్సింది అని విమర్శిస్తారని తెలిపారు.



ఇక చాలా ఏళ్ల తర్వాత తనకు ఒక విషయం అర్థమైందని, మనల్ని ఇష్టపడని వాళ్లకు మనం ఏం చేసినా నచ్చదని, ఇష్టపడేవాళ్లు మనం ఏం చేసినా నచ్చుతుందని అనుకోవడం మూర్ఖత్వమని రజినీ అన్నారు. ప్రతి ఒక్కరూ మనల్ని మెచ్చుకుంటారని ఆశించడం సరికాదని, జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఇక సినిమాల విషయానికి వస్తే, రజినీకాంత్ 'ధర్మన్' చిత్ర షూటింగ్ గురువారం నుంచి ప్రారంభించబోతున్నారు. ఈ సినిమాను కమల్ హాసన్ నిర్మిస్తుండగా అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించబోతున్నాడు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు సూపర్‌స్టార్ రజినీకాంత్ బహిరంగంగా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పలేదంటూ సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై రజినీకాంత్ స్పందించారు. 'ధర్మన్' లాంచ్ కార్యక్రమంలో ఆయన ఈ వివాదానికి తెరదించారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మీడియా అడిగిన ప్రశ్నకు రజినీకాంత్ బదులిస్తూ, తామిద్దరం ఇప్పటికే వ్యక్తిగతంగా మాట్లాడుకున్నామని దీనిపై చర్చలు అవసరం లేదని తెలిపాడు. జూన్ 22న ముఖ్యమంత్రి విజయ్ 52వ పుట్టినరోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, కమల్ హాసన్, కీర్తి సురేష్, ఖుష్బూ సుందర్, మోహన్‌లాల్, త్రిష సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు బహిరంగంగా శుభాకాంక్షలు తెలిపారు. అయితే విజయ్‌కి రజినీకాంత్ విష్ చేయకపోవడంపై కొందరు ట్రోల్స్ చేయడం మొదలుపెట్టారు. గతంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కూడా రజినీకాంత్ బహిరంగంగా స్పందించకపోవడంతో ట్రోల్‌కి గురికాగా.. మరోసారి ఆయనను టా÷-గ్గ÷ట్ చేశారు నెటిజన్లు. అయితే తాజాగా ఈ వివాదానికి ముగింపు పలికాడు రజనీకాంత్.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com